# వ్యవసాయ విస్తరణ మరియు గ్రామీణాభివృద్ధి

**DA-291** **Credit Hours 2+1**


సంకలనము

**1. డా. యమ్.సి. ఓబయ్య,**

అసోసియేట్ ప్రొఫెసర్ (ఎక్స్‌టెన్షన్)

**2. డా. (శ్రీమతి) జి. లలితా శివజ్యోతి,**

అసోసియేట్ ప్రొఫెసర్ (అగ్రానమి)

**3. డా. డి. కోదండ రామిరెడ్డి,**

ప్రిన్సిపాల్,

వ్యవసాయ పాలిటెక్నిక్, పొదలకూరు,

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

. . .

సహాయకులు

1. శ్రీ పి. శ్రీధర్ రెడ్డి, బి.ఎస్సి (ఎజి.)

పార్ట్ టైం టీచర్

**2. డా. ఒ. వెంకటేశ్వర్లు (ప్లాంట్ బ్రీడింగ్)**

సీనియర్ శాస్త్రవేత్త

వ్యవసాయ పరిశోధనా స్థానము,

**పొదలకూరు** - 524 345

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

# ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము,

## వ్యవసాయ పాలిటెక్నిక్ కొరకు ఉద్దేశించబడిన పాఠ్యక్రమము.

## వ్యవసాయ విస్తరణ మరియు గ్రామీణాభివృద్ధి DA-291 (2 + 1)

| క్రమ. సంఖ్య | పాఠ్యాంశములు |
|---|---|
| 1. | విద్య - తరగతిలో విద్యాబోధన, గ్రామంలో విస్తరణ బోధన మరియు ఇష్టా గోష్టి విద్యాబోధన అర్థము మరియు తరగతిలో విద్యాబోధనకు విస్తరణ విద్యాబోధనకు గల వ్యత్యాసాలు. |
| 2. | విస్తరణ విద్య - అర్థము, నిర్వచనము, భావాలు , ఆశయాలు, విస్తరణ సూత్రాలు మరియు ప్రాముఖ్యత. |
| 3. | వ్యవసాయ విస్తరణ - అర్థము మరియు అవకాశము. |
| 4. | విస్తరణ బోధన పద్దతులు - అర్థము, వర్గీకరణ, వివిధ విస్తరణ బోధనా పద్ధతుల యొక్క ఉపయోగాలు మరియు హద్దులు. |
| 5. | వ్యవసాయ సమాచార ప్రచురణలు - ఉపయోగాలు, ఉత్పత్తి, వివిధరకాలు - లీఫ్‌లెట్, ఫోల్డర్, పాంప్లెట్, సర్క్యులర్ లెటర్, న్యూస్ లెటర్, బుల్లెటిన్, న్యూస్ స్టోరీ, వాల్ న్యూస్ పేపర్. |
| 6. | బోధనోపకరణాలు - అర్థము, లక్ష్యము, విభజన. |
| 7. | విస్తరణ కార్యక్రమ ప్రణాళిక - ప్రణాళికా రచన, విస్తరణ కార్యక్రమము ప్రాజెక్టు, కేలండర్ ఆఫ్ వర్క్, కార్యాచరణ ప్రణాళికల అర్థము, కార్యక్రమ ప్రణాళికా సూత్రాలు మరియు అభివృద్ధి విధానం. |
| 8. | విస్తరణ ముల్యాంకనము - అర్థము - ముఖ్యమైన మూలకాలు - మూల్యాంకన స్థాయిలు మరియు వ్యవసాయ విస్తరణలో మూల్యాంకనము యొక్క ప్రాముఖ్యత. |
| 9. | సమాజ అధ్యయన శాస్త్రము మరియు గ్రామీణ సమాజ అధ్యయన శాస్త్రము - విస్తరణ విద్యలో గ్రామీణ సమాజ అధ్యయన శాస్త్రి ప్రాముఖ్యత, భారత దేశ గ్రామీణ సమాజ విశిష్ఠలక్షణములు, గ్రామీణ మరియు పట్టణ సమాజాల మధ్య వ్యత్యాసాలు. |
| 10. | గ్రామీణాభివృద్ధి - అర్థము, లక్ష్యము మరియు సమస్యలు. |
| 11. | గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం - అర్థము, ముఖ్యలక్షణాలు, మూల సూత్రములు, పద్ధతులు. |
| 12. | నాయకత్వము - అర్థము నాయుకుల వర్గీకరణ, నాయుకులగుణ శీలములు - నాయకుల ఎన్నిక మరియు శిక్షణ. |
| 13. | అభివృద్ధి పథకములు - స్వాతంత్ర్యము రాకముందు - (శ్రీనికేతన్, సేవాగ్రామ్, మార్తాండమ్, గుర్గావ్ ప్రయోగము). స్వాతంత్ర్యము వచ్చిన తరువాత (ఫిర్కా, ఎటావా, నిలోఖెరి). |
| 14. | సమాజాభివృద్ధి - భావము, ముఖ్య సూత్రాలు, లక్ష్యాలు. |
| 15. | పంచాయితీ రాజ్ వ్యవస్థ - ప్రజాస్వామ్య వికేంద్రీకరణ, అధికారాలు, విధులు మరియు ప్రస్తుతం వ్యవస్థీకృతమై ఉన్న మూడు అంచెల పంచాయితీ రాజ్ పద్ధతి. |
| 16. | ఆంధ్రప్రదేశ్ లో మండల వ్యవస్థ పరిణామ క్రమము. |
| 17. | విస్తరణ సంస్కరణలు - ఆత్మ, ఎస్.ఆర్.ఇ.పి., మార్కెట్‌లెడ్ ఎక్స్‌టెన్షన్. |

## ప్రయోగ కార్యక్రమాలుః

1. గ్రామ సందర్శన - గ్రామీణాభివృద్ధి సమస్యలు తెలుసుకొనుట, గుర్తించిన సమస్యల ననుసరించి ప్రణాళిక తయారుచేయుట. (Using nine steps)
2. గ్రామ పంచాయితీ కార్యాలయ సందర్శన - గ్రామ పంచాయితీ పనితీరు తెలుసుకొనుట.
3. మండల కార్యాలయ సందర్శన - మండల ప్రజా పరిషత్ పనితీరు తెలుసుకొనుట.
4. జిల్లాపరిషత్ కార్యాలయ సందర్శన - జిల్లా ప్రజాపరిషత్ పనితీరు తెలుసుకొనుట.
6. లీఫ్‌లెట్, ఫోల్డర్, పాంఫ్లెట్, న్యూస్ స్టోరీల ప్రణాళికా రచన మరియు తయారి.
7. గ్రామ సందర్శన - గ్రామీణ వ్యవస్థ లక్షణాలు తెలుసుకొనుట.
8. గ్రామ సందర్శన - ఏదేని వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానమును రైతులకు వివిధ విస్తరణ బోధనా పద్ధతుల ద్వారా బోధించుట.
9. గ్రామ సందర్శన - స్థానిక నాయకులను గుర్తించుట.
10. విద్యార్థులు పైన చేపట్టిన అంశాలకు సంబంధించిన పనుల (Record) సమర్పణ.

**ఈ కోర్సును డి.ఏ 292 గా మార్పు చెయ్యడం జరిగింది... ఈ మెటీరియల్ తో పాటు గా ఈ క్రింది లెక్చర్స్ అదనం గా చేర్చడం జరిగింది .. అదనం గా చేర్చిన లెక్చర్స్ ఇవే...**

**-కృషి విజ్ఞాన కేంద్రాలు మరియు ఏరువాక కేంద్రాలు ఆవశ్యకత**

**డ్వాక్రా ఆవశ్యకత, లక్ష్యాలు**

**విస్తరణ వ్యవస్థ, వ్యవసాయ శాఖ, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం**

**టోల్ ఫ్రీ కాల్ సెంటర్లు, కిసాన్ కాల్ సెంటర్లు, ఫార్మర్ కాల్ సెంటర్లు, అన్నపూర్ణ కృషి ప్రసార సేవ**

**మొబైల్ యాప్స్, ప్లాంటిక్స్, కృషి విజ్ఞాన్, గ్రీష్మ , ఆంగ్రూ పశు పోషణ, అగ్రిస్ నెట్ వెబ్ సైట్, ఫాం రేడియో**

**ఈ లెక్చర్స్ ఈ పి.డి.ఎఫ్ లో లేవు గమనించండి ...**

**VK, SLR**

# అధ్యాయము - 1

## విద్య (EDUCATION)

**(Education – Meaning of formal, Informal and Non-formal Education and differences between Formal and Non-formal Education).**

### ‘విద్య’ (Education) ః

‘విద్య’ అనగా ప్రవర్తనలో అభిలషణీయమైన మార్పు తెచ్చుట. వ్యక్తుల ప్రవర్తన, వారి విజ్ఞానము, దృక్పథము, నైపుణ్యము, వైఖరులు మరియు నమ్మకాలలో అభిలషణీయమైన మార్పు తీసుకొని రావడమే ‘విద్య’.

### నియత విద్య (Formal Education) ః

ప్రాథమిక పాఠశాల నుండి విశ్వవిద్యాలయంలో పొందు డిగ్రీలు మరియు డిప్లమోలు సంపాదించు సంస్థగా రూపొందించబడిన, ఏకరూపకతగల, సంపూర్ణమైన, సంఘటనా క్రమమును బట్టి వర్గీకరించబడిన మరియు అధికార శ్రేణులకు సంబంధించిన నిర్మాణము గల విద్యావ్యవస్థ.

### అనియత విద్య (In Formal Education) ః

ఒక వ్యక్తి సేకరించు లేదా ప్రోగుచేయు జ్ఞానము, నైపుణ్యాలు, ప్రవృత్తులు మరియు ప్రతిదిన అనుభవాల నుంచి సంపాదించిన పరిశీలనలు మరియు ఇల్లు, ఆటస్థలాల వంటి పరిసరాల అనుభవంతో కూడిన ఆజన్మాంత విద్యాప్రక్రియ.

### గ్రామంలో (లేదా) వ్యవసాయ భూములలో విస్తరణ విద్య (Non Formal Education) ః

జనాభాలోని ప్రత్యేక ఉప వర్గాలకు, పెద్దలకు మరియు చిన్న పిల్లలకు వారి అవసరాలను బట్టి అధికారిక పద్ధతి యొక్క ఆధార చట్రం నుంచి బయటకు తీసుకువెళ్లిన, ఎన్నుకోబడిన అభ్యసనా పద్ధతులు క్రమబద్ధీకరించబడిన వ్యవస్థీకృత విద్యా కార్యాచరణ.

## తరగతిలో విద్యాబోధన గ్రామంలో విద్యాబోధనకు గల భేదాలుః
## (Differences between Formal and Non-Formal Education)

| నియత విద్య (Formal Education) | | గ్రామంలో విస్తరణ విద్య (Non-Formal Education) |
|---|---|---|
| 1. తరగతిలో బోధించేటప్పుడు ఉపాధ్యాయుని ముఖ్యఉద్దేశ్యము - యువకులకు అభివృద్ధి మార్గాలను తెలియపరచడం. | | వాస్తవ జీవితంలో ఉపయోగపడే అభివృద్ధి విధానాన్ని పెద్దవారికి, యువకులకు తెలియపరచడం. |
| 2. తరగతిలో హాజరు తప్పనిసరి. | | విస్తరణ కార్యక్రమంలో ప్రజలు ఇష్టాపూర్వకంగా పాల్గొంటారు. నిర్భంధం లేదు. |
| 3. సర్వసాధారణంగా వయస్సు ఇంచుమించు ఒకే విధంగా ఉండటం వలన మరియు గ్రహించే శక్తి అధికంగా ఉండడం వలన బోధన సులభము. | | విస్తారక విద్యలో పాల్గొనే వారు వయస్సులో, విద్యాభ్యాస స్థాయిలో, అనుభవాలలో, ఉత్సుకతలో, నివసించే పరిస్థితులలో విభిన్నంగా ఉన్నందువల్ల అభ్యసనంలో వత్యాసాలు ఉంటాయి. గ్రామస్తులలో ఎక్కువ శాతం నిరక్షరాస్యులే కనుక బోధించే పద్దతులు వారికి తగినట్లుగా ఉండవలెను. |
| 4. తరగతిలో విద్యార్థులు చిన్న వయస్సు గల వారు కావటం వల్ల వారికి మూఢనమ్మకాలు ఉండవు కనుక వారికి బోధించడం సులభం. | | పూర్వానుభవాల వల్ల గ్రామస్తులలో మూఢనమ్మకాలు వుంటాయి. కనుక బోధించుట కష్టతరం. |
| 5. తరగతిలో కాలనిర్ణయ పట్టికను అనుసరించవలెను. | | విస్తరణ విద్యా ప్రణాళిక సమయాను కూలంగా మార్పులు చేసుకోవడానికి వీలుగా ఉంటుంది. |
| 6. విద్యార్థులు పుస్తకాలతో నియమిత కాలానుగుణంగా తరగతులకు హాజరై పరీక్షలకు తయారు కావలెను. | | నిర్దిష్ఠ పాఠ్యాంశాలు ఉండవు. పుస్తకాలతో గానీ, పరీక్షలతో గాని సంబంధము లేదు. వాస్తవ పరిస్థితులలో విస్తరణ కార్యకర్త గ్రామస్తులకు సహాయపడుతూ ఉండవలెను. |
| 7. విద్యార్థులు వారికి కేటాయించిన పుస్తకాలను మాత్రమే చదివి వాటి ద్వారా జ్ఞానాన్ని పొందుతారు. | | విస్తరణ బోధన వల్ల ప్రత్యక్షంగా ఎదుర్కొన్న సమస్యలు, చిక్కులను విడదీసే పద్ధతులను వాస్తవ జీవితంలో నేర్చుకుంటారు. |
| 8. తరగతిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తారు. ఎందుకంటే పిల్లల అనుభవాలు ఉపాధ్యాయుల అనుభవాల కన్న తక్కువ. | | గ్రామంలో విస్తరణ కార్యకర్తలు తమకు తెలియని కొన్ని అనుభవ పూర్వకమైన విషయాలను గ్రామస్తుల నుండి కూడా నేర్చుకుంటారు. |
| 9. తరగతిలో ఉపాధ్యాయులు విద్యార్థులందరికీ బోధిస్తారు. | | గ్రామంలో విస్తరణ కార్యకర్తలు విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలియ బరుస్తారు. కాబట్టి గ్రామాలలో మొత్తం ప్రజానీకానికి ప్రత్యక్షంగా బోధించడం వీలు కాదు. |
| 10. తరగతిలో విద్యార్థులు చిన్నవారు కాబట్టి తమకంటే వయస్సులో పెద్ద వారైన ఉపాధ్యాయులు బోధించిన విధంగా నడుచుకుంటారు. | | గ్రామంలో విస్తరణ కార్యకర్తల కంటే చాలా మంది గ్రామస్తులే వయస్సులో, అనుభవం లో పెద్దవారై ఉంటారు. కావున బోధన కష్టతరము. |

# అధ్యాయము - 2

## విస్తరణ విద్య (Extension Education)

## (Meaning, Definition, Concepts, Objectives, Principles & Importance)

### ఉపోద్ఘాతము (Introduction)ః

అభివృద్ధి చెందిన దేశాలు గాని, చెందుతున్న దేశాలు గాని, ఏ దేశమైన తాము అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి సుసంపన్నులు కావాలని ప్రయత్నిస్తాయి. ఈ అభివృద్ధి సాధించటానికి అభిలషణీయమైన మార్పు చాలా అవసరము, ప్రకృతిలో మార్పు సహజమైనది. కానీ ఈ మార్పు సరైనదిగా మరియు సరైన దిశ వైపు ఉండాలి.

ఈ మార్పు ఒకవైపు శాస్త్రీయ జ్ఞానాన్ని, సాంకేతిక విజ్ఞానాన్నీ ఉత్పన్నము చేసేది గాను మరోవైపు అనుభవ పూర్వకంగా (Practical) ఉపయోగపడేటట్లుగాను వుండవలెను. అంటే ఈ మార్పు పరిశోధన మరియు విస్తరణల మీద ఆధారపడి వున్నది. ఈ విధంగా పైన సూచించిన మూడు ప్రక్రియలు ఒకదానికొకటి అనుబంధంగా పనిచేసి గ్రామీణాభివృద్ధికి తోడ్పడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు రూపుదిద్దుకొనవలెను.

ఈ పద్ధతిని మొదట U.S.A. లోని "లాండ్ గ్రాంట్ కాలేజ్" వారు ప్రవేశ పెట్టారు. ఆ తర్వాత మనదేశములో కూడా దాదాపు అన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అనుసరించినవి.

ఈ మూడు ప్రక్రియలలో విస్తరణ విజ్ఞానము చాలా కీలక పాత్ర వహిస్తున్నది. విస్తరణ విద్య మనము మామూలుగా పాఠశాలలో పిల్లలకు పాఠాలు చెప్పే విధంగా కాకుండా, తరగతి గది వెలుపల యువకులకు, పిల్లలకు, మహిళలకు, వృద్ధులకు నవీనవిజ్ఞానాన్ని వారికి సరిపడు రీతిలో సరైన వాతావరణములో బోధించుటకు వీలుగా ఉండవలెను.

ఈ విస్తరణ విద్యలో మనము మొదట "How Aspect" అంటే ఏ విధంగా గ్రామస్తులకు సాంకేతిక విజ్ఞానాన్ని అందచేయాలి మరియు ఏ విషయాన్ని విస్తరణ చేయాలి అనే అంశాలపైన గ్రామీణాభివద్ధి ఆధారపడి వుంది. కావున ఈ రెండు అంశాలను విస్తరణ విద్య ద్వారా అవగాహన చేసుకొనుట చాలా ముఖ్యము.

### విస్తరణ విద్య (Extension Education)

### విస్తరణ విద్య - అర్థము (Extension Education - Meaning) ః

"Extension" అనే పదము "Ex"-అనగా "Out" మరియు "tensio" అనగా "stretched" అను రెండు లాటిన్ పదాల నుంచి ఉద్భవించి. "Extension" అనగా విస్తరణ ("stretched out") అని భావన. విస్తరణ విద్య అంటే విద్యాలయాలలో భోధన కాకుండా గ్రామలు మరియు రైతుల పోలాకు విస్తరించిన విద్య అని అర్థము

### విస్తరణ విద్య - నిర్వచనము (Extension Education - Definition) ః

పెద్దలు మరియు యువకుల కొరకు ఉద్దేశింపబడిన తరగతి గది బయట విద్య యొక్క సమస్యల మీద దృష్టి కేంద్రీకరించుటకు పరిశోధనల నుండి వెలువడిన విషయము, క్రోఢీకరించిన క్షేత్ర అనుభవాలు మరియు ప్రవర్తనా శాస్త్రము నుండి ఎన్నుకోబడిన ముఖ్య సూత్రాలను ఉపయుక్తమైన సాంకేతిక పరిజ్ఞానముతో తత్వశాస్త్రము, ముఖ్య సూత్రాలు, విషయము మరియు పద్ధతులు గల భాగంగా ఏకీకృతం చేసిన అనువర్తిత శాస్త్రమును 'విస్తరణ విద్య' అంటారు.

విస్తరణ విద్య - భావము (Extension Education c Concepts) :

1.విస్తరణ విద్య యొక్క ప్రాథమిక భావన (The Basic Concept) :

విస్తరణ యొక్క అత్యంత ప్రాముఖ్యత గల /ప్రాధమిక భావన "విద్య" . 'విద్య' అనగా మానవుని ప్రవర్తనలో అభిలషణీయమైన మార్పులు తెచ్చుట. అనగా జ్ఞానము (తెలిసినది Things known), వైఖరులు (అభిప్రాయాలు Things felt) మరియు నైపుణ్యము (చేయునది Things Done)లలో మొత్తంగా గానీ లేదా పైవాటిలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వాటిలో గానీ అభిలషణీయమైన మార్పు తీసుకొని రావడమే 'విద్య'.

2.విస్తరణ విద్య విధానక్రమము యొక్క భావము
**(A Concept of Extension Educational Process - Dr. J.Paul Leagans)**

FIG:1




మొదటి దశ : పరిస్థితుల విశ్లేషణ (Analysis of the Situation)

పరిస్థితిని విశ్లేషించుటకు, పరిస్థితికి సంబంధించిన వాస్తవమైన సమాచారముకావలెను. వాస్తవమైన సమాచారము ఏమనగా ప్రజల యొక్క ఆసక్తి, విద్య, వారికి ఏమికావలెనో, వారి సాంఘికఆచారాలు మరియు ధోరణులు, వీటితో పాటు భౌతిక పరిస్థితులు, గృహపరిస్థితులు, సమాజసేవలు మరియు సమాచారములకు సంబంధించిన వాస్తవమైన సమాచారము అవసరము.

రెండవ దశ : ఉద్దేశ్యములను నిర్ణయించుకొనుట (Deciding upon Objectives):

సాదారణ ఉద్దేశ్యాలకు మరియు ప్రత్యేక ఉద్దేశ్యాలకు మధ్యగల వ్యత్యాసాన్ని గుర్తించాలి. సభ్యులు ముఖ్యమైన కొన్ని సమస్యలను మాత్రమే తీసుకొని వాటి లక్ష్యాలను నిర్ణయించుకొనే విధంగా ప్రణాళికా రచన ఉండాలి. సూచించబోయే పరిష్కారములు వారికి సంతృప్తి నివ్వాలి.

మూడవ దశ : బోధన (Teaching): బోధనలో అ) ఏమి చెప్పాలి ? ఆ) ఎలా చెప్పాలి ? నిర్ణయించుకొంటారు. మొదటి రెండుదశలు బోధన అవకాశాలు, కానీ అభ్యసనా పరిస్థితులు సృష్టించాలి. అభ్యసనను ఉత్తేజపరచడానికి 6-9 వివిధ భావ వ్యక్తికరణ పద్ధతులను అవలంభించాలి. వీటిని మాస్ మీడియా, గ్రూపు మరియు వైయుక్తిక పద్ధతుల నుండి ఎన్నుకోవాలి.

నాల్గవ దశ : మూల్యాంకనము **(Evaluation):**

ఇది విస్తరణబోధన యొక్క మూల్యాంకనము. ఇది ఎంత వరకు ఆశయాలనుసాధించండములో సఫలీకృతం అయిందో నిర్ణయిస్తుంది మరియు ఆశయాలుఎంత ఖచ్చితంగా, నిశితంగా పొందుపరచబడినవో నిర్ణయించే పరీక్ష.

ఐదవ దశ : పునరావలోకనము (Reconsideration):

మూల్యాంకనము చేసిన తరువాత పునరావలోకనము. ఈ పద్ధతిలో అంతకు ముందు సాధించిన ఫలితాల పునశ్చరణ వలన క్రొత్త పరిస్థితులు బహిర్గతమవుతాయి. ఈక్రొత్త పరిస్థితులలో ఇంకా పనిచేయవలసిన అవసరము ఉంటే ఈ మొత్తము పద్ధతిని క్రొత్త లేదా మార్చిన లక్ష్యాలతో మరల మొదలుపెట్టాలి. కాబట్టి ఈ పద్ధతి నిరంతరంగాకొనసాగుతుంది. ఈ క్రొత్త పద్ధతి పాత దానికంటే విభిన్నం. ఎందుకంటే ఇందులో.

1. ప్రజలు మార్పుచెంది ఉంటారు.
2. భౌతిక, ఆర్థిక, సాంఘిక మార్పులు జరిగి ఉంటాయి.
3. విస్తరణాధికారి ఈ క్రొత్త అవసరాలను మరియు అభిరుచులను గుర్తించేందుకు సన్నద్ధంగా ఉంటారు.

3. సాంకేతిక అంశాలను గూర్చిన వర్తక నైపుణ్యము - భావము: (The Concept of Salesmanship

విస్తరణ విద్యను కొన్ని సార్లు వ్యాపారాత్మక Salesmanshipతో పోల్చవచ్చు. విస్తరణాధికారి ప్రాథమికంగా ఆలోచలను "అమ్మడం"లో నిమగ్నమై ఉంటాడు. వ్యాపారములో Salesmanవాడే పద్ధతులు కూడా విస్త రణ. విద్యలో ప్రత్యక్షమైన ప్రత్యేక ఉపయోగాన్నిస్తాయి. వ్యాపారములో వ్యక్తిగత లాభాలు సంపాదించినట్లుగానే విస్త రణ విద్యా ప్రయత్నం ద్వారా ఒక వ్యక్తి యొక్క వెఖరి మరియు నైపుణ్యములలో మార్పులు తీసుకొనివస్తాం.

ఉద్దేశ్యములు (Objectives):

విస్తరణ యొక్క ప్రాథమిక ఆశయము "ప్రజల అభివృద్ధి" (Destination man)

1. ప్రజలు వారి సమస్యలను వారే కనుగొని విశ్లేషించుటలో సహాయపడుట.
2. ప్రజలలో నాయకత్వాభివృద్ధి చేసి వారి సమస్యలను వారే పరిష్కరించుకొను సముదాయముగా ఏర్పడునట్లు చేయుట.
3. పరిశోధన / అనుభవముతో వచ్చిన సమాచారమును ప్రజలు అంగీకరించి అమలుచేయునట్లుగా వ్యాప్తి చేయుట.
4. పరిశోధనాలయాలకు ప్రజల సమస్యలను కాలానుగుణంగా తెలియజేసి వారి సమస్యలకు పరిశోధన ద్వారా పరిష్కారము కనుగొనుట.
5. విస్తరణ యొక్క ప్రధాన ఆశయాలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.
   (1) పదార్థం - ఉత్పత్తి, ఆదాయములలో పెరుగుదల.
   (2) విద్యా సంబంధమైన - ప్రజల దృక్పథములో మార్పు లేదా వ్యక్తిగత అభివృద్ధి
   (3) సాంఘిక మరియు సాంస్కృతిక సంబంధమైన - సమాజాభివృద్ధి.

విస్తరణ సూత్రములు (Principles of Extension)

1. ప్రజాస్వామ్యములో ప్రతి వ్యక్తికి అత్యంత ప్రాధాన్యత గలదు.
2. నాగరికత యొక్క ప్రాథమిక ప్రమాణము గృహము.
3. మానవ జాతిలో మొదటగా శిక్షణ పొందవలసినది కుటుంబము.
4. ఏ నాగరికత యొక్క పునాదులైనను మానవునకు దేశమునకు గల అవినాభావ సంబంధముపై ఆధారపడి ఉండును.

మానవులు జీవితములో ఉన్నత స్థాయినందుకొనునట్లు తోడ్పడుటయే విస్తరణ కృషిలో మన ధ్యేయము. ఈ ఉన్నత జీవనస్థాయిని అందుకొనుటకు ప్రజలను విద్యావంతులుగాను, బాధ్యతాయుతులుగాను చేయవలెను. అందుచే మనము వ్యక్తి, గృహము, కుటుంబము, పరిసరములను దృష్టిలో ఉంచుకొని విస్తరణ కృషి సాగించెదము.

విస్తరణ ఎందుకు [Why Extension ? (Importance)]

వ్యాపారములో తగు ఫలితాలను సాధించటానికి పాతపద్ధతులు ఎలా ప్రవేశపెట్టలేమో అలాగే ఏ దేశ ఆర్థిక పరిస్థితినైనా మెరుగు పరచవలెనంటే ఆ దేశంలోని వ్యక్తులు, సముదాయము, సంఘములలో సంభవించు మార్పులను దృష్టిలో పెట్టుకొని కొన్ని నూతన పద్ధతులను అనుసరించుట చాలా అవసరము. ప్రత్యేకించి గ్రామాలలో, ఎక్కడైతే 80 శాతము ప్రజల ఆర్థిక పరిస్థితి వ్యవసాయము మీద ఆధారపడి వున్నదో అక్కడ ఈ మార్పు చాలా అవసరము. కావున గ్రామ ప్రజలు పరిశోధనల ద్వారా వెలువడు నూతన విషయాలను, పద్ధతులను సమయానుసారంగా పాటించి, తమ సమస్యలను పరిష్కార మార్గాలకొరకు పరిశోధనా స్థానములకు చేరవేయవలసి వుంది. పరిశోధకులకు, నూతన పద్ధతుల గురించి గ్రామస్తులకు అర్థమవురీతిలో అవగాహన పరిచేంత సమయము ఉండక, మరియు వేలాది గ్రామస్తుల తమ సమస్యలను పరిశోధనా స్థానాలకు ప్రత్యక్షంగా తీసుకొనిపోలేక ఎన్నో సమస్యలు పరిష్కారాలు లేక కుంటుపడుతున్నవి. ఈ సమస్యలను తీర్చటానికి అనగా గ్రామస్తులకు, పరిశోధనా స్థానంలోని శాస్త్రవేత్తలకు మధ్య వారధిగా నిలిచేటందుకు వీలుగా విస్తరణను ప్రవేశపెట్టారు.

## అధ్యాయము - 3

## వ్యవసాయ విస్తరణ (Agricultural Extension)

**Agricultural Extension - Meaning and scope**

ఉపోద్ఘాతము (Introduction):

అమెరికాలో విస్తరణ సేవ ప్రథమమున వ్యవసాయ, గృహవిజ్ఞాన శాస్త్ర విషయములలో జరుగుచుండెను. తరువాత నార్వే, స్వీడన్ దేశములలో ముఖ్యముగా వ్యవసాయము, మత్స్య పరిశ్రమ రంగములలో విస్తరణ సేవా కార్యక్రమములు ప్రారంభింపబడెను. ఈ విధముగా ఆయాదేశ పరిస్థితులు, ప్రజల అవసరములు, పనిచేయుచున్న సంస్థలు, మొదలగు అంశములపై విస్తరణ అవకాశములు ఆధారపడి వుండును.

మన దేశములో అనేక రంగములలో ప్రజలు వెనుకబడి యుండుటచే విస్తరణ సేవా కార్యక్రమములకు విస్తృత అవకాశములు కలవు. వ్యవసాయము, పశుపోషణ, సహకారము, పంచాయితీలు, విద్య, సాంఘిక విద్య, పరిశ్రమలు, ఆరోగ్యము, స్త్రీ సంక్షేమము, మత్స్య పరిశ్రమ మొదలగు రంగములలో గ్రామీణ ప్రజలను విద్యావంతులుగా చేయుటకు మంచి అవకాశములు కలవు.

వ్యవసాయ విస్తరణ - అర్థము (Agricultural Extension – Meaning):

వ్యవసాయ విస్తరణ అంటే వ్యవసాయదారులతో మేలురకపు విత్తనములు, ఆధునిక పరికరములు మరియు నూతన వ్యవసాయ పద్ధతులను ఉపయోగింపచేసి, అధిక దిగుబడులను సాధించి, వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచి వారి దైనిక, వాస్తవిక జీవితాలలో మార్పు తెచ్చుటకు ఉపయోగపడు శాస్త్రము.

విస్తరణ విద్య - అవకాశాలు (Extension Education Scope):

ఈ క్రింద కనపరచబడిన 9 కార్యక్రమముల ప్రాధాన్యత వ్యవసాయ విస్తరణ యొక్క అవకాశాలను తెలియపరచును.

1. వ్యవసాయ ఉత్పత్తిలో సమర్థత.
2. అమ్మకము, పంపకము, వాడకములో సమర్థత.
3. సహజ సంపదల వినియోగము, పరిరక్షణ, అభివృద్ధి.
4. క్షేత్ర మరియు, గృహ నిర్వహణ.
5. కుటుంబ జీవనము.
6. యువజనాభివృద్ధి.
7. నాయకత్వాభివృద్ధి.
8. సమాజాభివృద్ధి
9. పౌర వ్యవహారములు.

## అధ్యాయము - 4

## విస్తరణ బోధనా పద్ధతులు (Extension Teaching methods)

### (Meaning, Classification, Merits & Limitations of each Teaching Method)

అర్థము (Meaning):

స్వయం కృషితో ఎవరి అవసరాలను వారు తీర్చుకోవడానికి దోహదపడే పద్ధతులను విస్తరణ బోధనా పద్ధతులు అంటారు. విద్యాభ్యసనానికి మంచి బోధనా పద్ధతి అవసరం. చక్కటి బోధనవల్ల ప్రతివ్యక్తి బాగా అభ్యసించగలుగుతాడు. మంచి అభ్యసనకు మూలం ఉపాధ్యాయుడు. అంటే ఉపాధ్యాయుడు తను ఎన్నుకొన్న బోధనా పద్ధతులను సమర్థవంతంగా ఉపయోగించడం వలన బోధన శక్తివంతంగా ఉండి అభ్యసన అభివృద్ధి చెందుతుంది. ప్రజలలో వాంఛనీయమైన మార్పు తీసుకొనిరావడానికి విస్తరణ బోధనా పద్ధతులు బాగా ఉపయోగపడుతాయి. కనుక విస్తరణ కార్యకర్త నేర్పుతో ప్రతి వ్యక్తి నడవడిలో మంచి మార్పులను కలుగచేయడానికి అనువైన బోధనా పద్ధతులను ఎన్నుకోవలెను. వీటి ద్వారా ః

1. మానవునికి నేర్చుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది.
2. మానవుని శారీరక, మానసిక పరిస్థితులు ఉత్తేజితమై అభ్యసించడానికి అనూకులమైన వాతావరణం ఏర్పడుతుంది.

నిర్వచనము (Definition):

బోధించే వారికి, అభ్యసించే వారికి మధ్య మంచి అభ్యాసనా పరిస్థితులను ఏర్పరచి, భావ వ్యక్తీకరణకు తోడ్పడే పద్ధతులను 'విస్తరణ బోధనా పద్ధతులు' అంటారు.

అనేక విధాలైన బోధనా పద్ధతులు ప్రాముఖ్యమేమిటో మనం తెలుసుకుందాము.

ప్రాముఖ్యత (Importance of Extension Teaching Methods):

ఎ. అభ్యసించే వారికి చూసి, విని, చేసి నేర్చుకోవడానికి తగిన విధంగా సందేశాన్ని అందించడం.
బి. అభ్యసించే వారిలో అభిలషణీయ మానసిక, శారీరక మార్పులను ఉద్దీపింపచేయడం.
సి. బోధన, అభ్యసన పద్ధతులలో శ్రద్ధ, ఆసక్తి, కోరిక, నమ్మకం, కార్యసాధన మరియు సంతృప్తిని కలిగించడం (AIDCOS).

## విస్తరణ బోధనాపద్ధతుల విభజన
(Classification of Extension Teaching Methods)

I. ఉపయోగాన్నిబట్టి విస్తరణ బోధనాపద్ధతుల విభజన (According to Use):

### (అ). వైయుక్తిక పద్ధతులు (Individual methods):

ఉదా :

1. గృహాలలోను, క్షేత్రాలలోను వ్యక్తిగతంగా గ్రామస్తులను కలుసుకొని, మాట్లాడి వారి అవసరాలను గుర్తించడం.
2. గృహాలలో ప్రత్యక్ష నిదర్శనా ప్రయోగాలు జరపడం.
3. వ్యవసాయదారులు బ్లాక్ ఆఫీసుకు వచ్చినపుడు విస్తరణ కార్యకర్త సహాయపడటం.
4. ఉత్తర ప్రత్యుత్తరాలను జరపడం.
5. నాయకుల ద్వారా, గ్రామంలోని ఉపాధ్యాయుల ద్వారా విషయాన్ని గ్రామ ప్రజలకు తెలియపరచడం మొదలైనవి.

### (ఆ). సాముదాయిక పద్ధతులు (Group Methods):

**ఉదా :**
1. ప్రత్యక్ష నిదర్శన ప్రయోగాలు.
2. సమావేశాలు.
3. సాముదాయిక కలయికలు.
4. సాముదాయిక చర్చలు.
5. అభ్యసించే సముదాయాలు.
6. గ్రామంలో అతి సామాన్యంగా కలసి చర్చించే పద్ధతులు.
7. క్రమరహితంగా ఏర్పడిన సముదాయాలు
8. క్రమానుసారంగా ఏర్పరచిన సముదాయాలు - అంటే యువక మండలి, బాలభవనాలు, మహిళా మండలలు మొదలైనవి.

### (ఇ). సామూహిక పద్ధతులు (Mass Methods):

**ఉదా :**
1. టేప్ రికార్డర్లు, రేడియోలు.
2. వార్తా పత్రికలు.
3. ప్రకటన కాగితాలు.
4. చిత్రపటాలు.
5. ఉత్తరాలు.
6. వస్తు ప్రదర్శనలు.
7. నృత్యాలు, సమూహగానాలు.
8. పండుగలు.
9. గ్రంథాలయాలు మొదలైనవి.

తక్కువ తీవ్రత నుంచి ఎక్కువ తీవ్రతకు దారి

| సామూహిక పద్ధతులు | సాముదాయక పద్ధతులు | వైయుక్తిక పద్ధతులు |
|---|---|---|
| వార్తా పత్రికలు | సమావేశాలు | క్షేత్రాలకు పోయి చూడటం |
| రేడియోలు | ప్రత్యక్ష ప్రయోగాలు | గృహంలో చూడటం |
| కర పత్రాలు | నిరూపణ ప్రయోగాలు | ప్రభుత్వ కార్యాలయంలో చూడటం |
| ఉత్తరాలు | నాయక శిక్షణ సమావేశాలు | వ్యక్తిగత ఉత్తరాలు |
| ప్రకటనకాగితాలు | విజ్ఞాన యాత్రలు | నిరూపణ ప్రయోగాలు |
| ప్రదర్శనవస్తువులు | ఇతర సమావేశాలు | |

| లక్ష్యాలు |
|---|
| 1) కుటుంబాలను అభివృద్ధి పరచడం |
| 2) గృహ నివాస పద్ధతిలో మార్పులు |
| 3)వ్యవసాయంలో అధిక దిగుబడులను సాధించడం |
| 4)సమాజాభివృద్ధికి తోడ్పడటం |

లక్ష్యాలను సాధించడానికి అన్నీ మార్గదర్శకాలు

II. <u>సాధనాల రూపకల్పనను అనుసరించి</u> (According to Form)

విస్తరణ భోధన పద్ధతులను ఈ క్రింది విధంగా విభజించవచ్చును.

**(అ). వ్రాత వల్ల తెలిపేవి (Written) :**

**ఉదా :**
1. వార్తా పత్రికలు
2. ప్రచురణ పత్రాలు
3. ఉత్తరాలు
4. కరపత్రాలు
5. బుక్ లెట్స్

**(ఆ) మాటల వల్ల తెలిపేవి (Spoken) :**

**ఉదా :**
1. టేప్ రికార్డర్, రేడియో
2. ప్రత్యక్ష నిదర్శన ప్రయోగాల సమావేశాలు
3. సాదారణ సమావేశాలు
4. అభ్యసించే సముదాయాలు
5. క్షేత్రాల, గృహాల సందర్శన
6. టెలిఫోన్ కాల్స్

(ఇ) దృష్టి వల్ల తెలిసేవి (Visual or Objective):

ఉదా : 1. ప్రత్యక్ష నిదనర్శన ప్రయోగాలు
2. వస్తు ప్రదర్శన
3. పోస్టర్స్, చార్ట్స్, ఫానెల్ గ్రాఫ్స్
4. మూకీ చిత్రాలు
5. స్లైడ్స్ ట్రాన్స్‌పరెన్సీస్
6. తోలు బొమ్మలాట

(ఈ) మాట మరియు దృష్టి వల్ల తెలిసేవి (Spoken and Visual):

ఉదా : 1. క్షేత్ర సందర్శనము
2. నిరూపణ ప్రయోగాల దగ్గర సమావేశాలు
3. టెలివిజన్స్
4. టాకీ చిత్రాలు

III) కారకాలు, సమాచారాలను అనుసరించి
విస్తరణ పద్ధతులను ఈ క్రింది విధంగా విభజించవచ్చు.

(అ). ప్రతీక వల్ల ఏర్పడే అనుభవాలు.
ఎ) శబ్ద ప్రతీక ఉదాః- టేప్ రికార్డర్, రేడియో
బి) దృశ్య ప్రతీకలు ఉదాః- చార్ట్స్, రేఖా పటాలు, మ్యాపులు

(ఆ). పరిశీలన వల్ల ఏర్పడే అనుభవాలు
ఉదాః మూకీ చిత్రాలు, టాకీ చిత్రాలు, వస్తుప్రదర్శనలు, విహారయాత్రలు.

(ఇ). చేయడం వల్ల ఏర్పడే అనుభవాలు.
ఉదాః- నాటకాలు, పాత్రపోషణ, నమూనాలు మొదలైనవి.

బోధనా పద్ధతులను ఏర్పరచుకొనేటప్పుడు గుర్తించవలసిన అంశాలలో ముఖ్యమైనవి ప్రజల స్వభావము, ప్రజలు అక్షరాస్యులా, నిరక్షరాస్యులా కనుక్కోవలెను. వారి కుటుంబ పరిస్థితులను గురించిన పరిజ్ఞానము కూడా అత్యవసరము. ప్రభుత్వ సంస్థలపైన వారి అభిప్రాయాలు, వారికి అంతకు ముందే కలిగిన అనుభవాలు కూడా తెలుసుకోవలెను. అంతేగాక క్రింద పేర్కొన్న వివిధ కారకాలను కూడా గుర్తించవలెను.

1. ఆర్థిక పరిస్థితులుః ప్రజల ప్రస్తుత జీవన విధానము, కష్టాలను ఎదుర్కొనే ధైర్యము, గ్రామంలో ఉన్నటువంటి సాంఘిక వ్యవస్థాపనలు, నాయకత్వరీతి మొదలైనవి.

2. భౌతిక కారకాలుః- గ్రామమున్న స్థలము, రవాణా సౌకర్యాలు, గ్రామ జనాభా మొదలైనవి.



13

3. సాంఘిక కారకాలుః- మార్పులకు నిరోధాన్ని చూపుతున్నారా, లేదా తెలుసుకోవలెను.

4. పూర్వానుభవాలుః- గ్రామాభివృద్ధి కార్యక్రమంలో పూర్వం జరిపిన పని ప్రభావము. అంటే కొన్ని పద్ధతులపైన గ్రామస్తులకు ఏర్పడిన నమ్మకము, వారి ధోరణి, విస్తరణ కార్యకర్తపైన గ్రామస్తులకు ఉండే విశ్వాసము, గ్రామస్తులు ప్రభుత్వ సహాయంపైన ఆధారపడటం మొదలైనవి.

5. విస్తరణ కార్యకర్తలుః- గ్రామానికి కావలసిన విస్తరణ పద్ధతులను ఎప్పుడు, ఏ విధంగా ఉపయోగపరచవలసినది తెలుసుకొని ఉండటం, విస్తరణ పద్ధతులను సరిగా ఉపయోగపరచడానికి తగిన శిక్షణ పొంది ఉండటం, కార్యసాధనకు, గ్రామంలో అందుబాటులో వున్న వనరుల గురించి తెలుసుకోవడం వీరి కర్తవ్యాలు.

6. పద్ధతులు ః- గ్రామస్తులకు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని కలిగించడానికి తగిన పద్ధతుల ఎన్నిక అత్యవసరము. ఆ పద్ధతులు గ్రామస్తులకు అనుకూలంగా ఉండవలెను. విస్తరణ విద్యా కార్యక్రమంలో వేరు వేరు దశలలో వివిధ పద్ధతులను చాకచక్యంగా ఎన్నుకోవడం చాలా అవసరము.

## వివిధ బోధనా పద్ధతుల ఉపయోగాలు మరియు హద్దులు

**I).** వైయుక్తిక పద్ధతులు (Individual methods):

1. క్షేత్రాలలో, గృహాలలో గ్రామస్తులను కలుసుకొని చర్చించడం : (Farm and Home visit):

ఉపయోగాలు (Advantages):

1. గ్రామంలోని అతి ముఖ్య సమస్యలను తెలుసుకొనే అవకాశం కలుగుతుంది.
2. పరస్పర వ్యక్తిగత సంబంధం వల్ల మంచి అభిప్రాయాలు ఏర్పడుతాయి.
3. విస్తరణ కార్యక్రమాలలో పనిచేసే వారికి, గ్రామస్తులకు ఒకరి పట్ల ఒకరికి నమ్మకం ఏర్పడి కార్యకర్తలు సూచించిన ప్రతి విషయం అమలు పరచడానికి ముందంజ వేస్తారు.
4. ఆసక్తి ఉన్న నాయకులను ఎన్నుకోవడం వల్ల ఉద్దేశించిన ప్రణాళిక సులభంగా కొనసాగుతుంది.
5. సాధనాలను, కాలాన్ని, అవసరాలను అనుసరించి కావలసిన సాధనాలను అందజేయడం వల్ల ప్రణాళిక సరైన రీతిగా కొనసాగుతుంది.
6. "అంగీకారములు మరియు ప్రయత్నములు మధ్య నిష్పత్తి ఎక్కువ"

హద్దులు (Limitations):

1. విస్తరణ కార్యక్రమాలలో పనిచేసే వ్యక్తి దీర్ఘకాలం గ్రామంలో గడపవలసిన అవసరము ఉంటుంది.
2. ప్రణాళికను గురించి చర్చించడానికి, అమలు జరపడానికి ఎక్కువ సమయం అవసరం కాబట్టి ప్రతి రోజు గ్రామస్తులు, కార్యకర్తలు ఒకరి నొకరు కలుసుకొనే అవకాశం తక్కువ.
3. ధనవ్యయము అధికము.
4. గ్రామానికి వచ్చిన ప్రతిసారి కొంతమంది గ్రామస్తులను మాత్రం కలుసుకొని మిగిలిన వారిని అలక్ష్యం చేసే అవకాశం ఉంది. ఆ విధంగా చేయడంవల్ల కావలసిన వారికి సహాయం లభ్యం కాదు.

2. గ్రామస్తులు - విస్తరణ కార్యకర్తలను ప్రభుత్వ కార్యాలయంలో కలుసుకోవడం (Office calls)

ఉపయోగాలు (Advantages):

1. కార్యాలయానికి వచ్చేవారికి అనేక విషయాలను నేర్చుకోవలెననే కోరిక ఏర్పడుతుంది.
2. గ్రామస్తులే కార్యాలయానికి రావడం వల్ల విస్తరణ కార్యకర్త సమయం వృధా కాదు.
3. విస్తరణ కార్యక్రమంలో గ్రామస్తుల శ్రద్ధ తెలుసుకోచ్చు.

హద్దులు (Limitations):

1. విస్తరణ కార్యకర్త అన్ని సమయాలలో కార్యాలయంలో అందుబాటులో లేకపోవచ్చు.
2. గ్రామస్తులు ఇతరుల నుంచి సేకరించే సమాచారం వల్ల తృప్తి పడకపోవచ్చు.
3. కార్యాలయంలోని వివిధ పద్ధతులను నిత్యజీవన విధానంలో అమలుపరచలేకపోవచ్చు.

3) వ్యక్తి గతమైన ఉత్తరాలు (Personal letters):

ఉపయోగాలు (Advantages):

1. వ్యవసాయంలో ఎదుర్కొనే కష్టాలను పారదోలడానికి వ్యవసాయ దారులు విస్తరణ కార్యకర్తలవద్ద నుంచి ఉత్తరాల ద్వారా సలహాలను పొందడం.
2. విస్తరణ కార్యక్రమంలో వ్యవసాయ దారుని సహాయం పొందడం.

వ్యక్తి గతమైన ఉత్తరాలు వ్రాసేటప్పుడు అనుసరించవలసిన అంశాలు:

1. ఉత్తరానికి ప్రత్యుత్తరం అడిగినప్పుడు వెంటనే వ్రాయవలెను. వ్యవసాయ దారునికి ఏర్పడిన కష్టాన్ని తీర్చవలసి వచ్చినప్పుడు తగిన సలహాలు సమయానికి అందకపోతే వ్యవసాయదారునిలో ఉత్సాహం నశిస్తుంది.
2. ఉత్తరాలలో క్రింద విషయాలు వివరంగా ఉండవలెను.
   ఎ) అడిగిన విషయాలన్నింటికీ తగిన విధంగా జవాబు వ్రాయవలెను.
   బి) బాగా అర్థమయ్యేటట్లు, సాధ్యమైనంత క్లుప్తంగా జవాబు వ్రాయవలెను.
   సి) తప్పులు లేకుండా అడిగిన విషయాలన్నింటికీ వాస్తవమైన జవాబులు వ్రాయవలెను.
   డి) గౌరవప్రదంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవలెను.
   ఇ) చదవడానికి కష్టం లేకుండా ఉండేటట్లు బాగా వ్రాసి పంపవలెను.

4) నిరూపణ ప్రయోగాలు (Result Demonstrations):

ఉపయోగాలు (Advantages):

1. క్రొత్త అలవాట్లు / పద్ధతులు ప్రవేశ పెట్టుటకు ఉపయోగ పడుతుంది.
2. గ్రామస్తులు ప్రతి విషయాన్ని ప్రత్యక్షంగా చూసి నేర్చుకోగలిగే అవకాశం ఏర్పడుతుంది.
3. వాస్తవ విషయాలను తెలియ పరచడానికి ఉపయోగ- పడుతుంది.
4. విస్తరణ కార్యకర్తకు అనుభవాన్ని కలిగించడానికి ఇతర గ్రామాలలో కూడా ఈ పద్ధతి శక్తివంతంగా ప్రవేశ పెట్టవచ్చు.
5. స్థానిక నాయకత్వంను గుర్తించుటకు అవకాశం ఏర్పడుతుంది.

హద్దులు (Limitations):

1. ఈపద్ధతిని అమలు పరచడానికి ఎక్కువ కాలం పడుతుంది. అంతేగాక అనేక విషయాలలో సన్నద్ధంగా ఉండవలెను అనేకము.
2. ఎక్కువ వ్యయంతో కూడుకున్న పద్ధతి.
3. రికార్డులు క్రమానుసారంగా ఏర్పాటుచేసి ఉపయోగించు కోవడానికి అనుభవజ్ఞులైన విస్తరణ కార్యకర్త అవసరము.
4. కొన్ని సమయాలలో ద్వేషం కలుగచేసే అవకాశముంది.
5. నిరూపణ ప్రయోగాలు విఫలమైనచో, అది విస్తరణ పట్ల గౌరవాన్ని తగ్గించవచ్చు మరియు నమ్మకాన్ని కూడా కోల్పోవచ్చు.

II) సాముదాయిక పద్ధతులు (Group methods):

ఉపయోగాలు (Advantages):

1. గ్రామస్తులలోని భావాలలో విషయు నిష్టత (Objectivity) అభివృద్ధి పరచవచ్చు.
2. సాముదాయిక పద్ధతిలో సమావేశమైన ప్రతి వ్యక్తి కార్యసాధనకు తనకు తోచిన సలహాలను ఇవ్వడంవల్ల సంతోషం పొందుతారు.
3. చర్చనీయమైన అంశాలను నిర్ణయించడానికి ఈ పద్ధతులు సహాయపడతాయి.
4. ఈ సాముదాయిక పద్ధతుల వల్ల నాయకత్వం వహించగల వారిని, సమూహ అభిరుచులను, సమస్యలను గుర్తించవచ్చు.
5. సాముదాయిక నియోజనకు, సాముదాయికచర్యకు అవకాశాన్నిస్తాయి.
6. ఈ పద్ధతి వల్ల గ్రామములోని చాలా మందిలో మార్పులను కలుగ చేయువచ్చు.

హద్దులు (Limitations):

1. గ్రామంలోని పార్టీలు మొదలైన వాటి వల్ల ప్రవేశ పెట్టబోయే పద్ధతులు సజావుగా కొనసాగడానికి అవకాశము ఉండకపోవచ్చు.
2. కొంతమంది నాయకులు వారి పాతకాలపు పద్ధతులనే నమ్మి వాటినే అనుసరించునప్పుడు వారికి కార్యకర్తల నుంచి ఎటువంటి సహాయము లభించకపోతే కార్యనిర్వహణలో వారికి నిరుత్సాహం కలగవచ్చు.
3. ప్రజల మధ్య విరోధాలను కల్పించే అవకాశాలు ఉన్నాయి.

1) సాధారణ సమావేశాలు (General Meetings):

ఉపయోగాలు (Advantages):

1. స్వల్ప కాలంలో అనేక మందిలో మార్పులను కలిగించడానికి ఉపయోగపడతాయి.
2. అన్ని విధాలైన విషయాలను చర్చించవచ్చు.
3. సాంఘిక సంబంధాలకు కావలసిన ముఖ్య అవసరాలను గుర్తించవచ్చు.
4. సాముదాయిక కార్యక్రమాలు కనుక, కలసి పని చేయుడానికి ఉత్సాహాన్ని కలిగిస్తాయి.
5. విస్తరణ కార్యకర్తలకు, గ్రామస్తులకు మధ్య స్నేహాన్ని అభివృద్ధి పరుస్తాయి.

6. అనేక విధాలైన విస్తరణ పద్ధతులను ఉపయోగపరచడానికి సహాయపడుతాయి.
7. బహిరంగ విషయాలను గుర్తించి, అందరికి అందజేయడానికి సహాయపడుతాయి.
8. అలవాట్లలో ఆశించిన మార్పులు తక్కువ ఖర్చుతోనే తీసుకురావచ్చు.

హద్దులు (Limitations):

1. సమావేశానికి తగిన ప్రదేశము, సదుపాయాలు అన్ని సమయాలలో దొరకడం కష్టము.
2. గ్రామస్తులలో ఉండే అభిప్రాయ భేదాలు, ఆశక్తత కొన్ని సమయాలలో బోధనకు ఆటంకాన్ని కలిగిస్తాయి.
3. వాతావరణ పరిస్థితులు, ఇతర ఆకర్షణలు కొన్ని సమయాలలో సమావేశానికి ఆటంకాలుగా ఏర్పడే అవకాశముంది.
4. విస్తరణ కార్యకర్త రాత్రి సమయాలలో కూడా పనిచేయ వలసి వుంటుంది.
5. అజాగ్రత్తగా ఏర్పరచిన సమావేశాలు గ్రామస్తులకు విసుగును కలిగించవచ్చు.

2. ప్రత్యక్ష ప్రదర్శన (Method Demonstration):

ఉపయోగాలు (Advantages):

1. ఇది ప్రజలకు బోధించడానికి బాగా ఉపయోగపడే ఒక మంచి విస్తరణ బోధన పద్ధతి.
2. చూడటం, వినడం, చేయుడం వల్ల శ్రోతలలో ఉత్సాహం కలిగి కార్యోన్ముఖులవుతారు.
3. అతి త్వరగా నైపుణ్యాన్ని సంపాదించవచ్చు.
4. ప్రయోగాన్ని కౌశల్యంతో చేయడం వల్ల విస్తరణ కార్యకర్తలకు తమ పద్ధతులపై నమ్మకం ఏర్పడి, గ్రామస్తులు కూడా అవి అమలు జరిపేటట్లు చేయగలమనే ధైర్యం కలుగుతుంది.
5. సాధారణమైన, సులభమైన ఈ ప్రయోగాలు స్థానిక నాయకులలో ఉత్సాహాన్ని కలుగ చేస్తాయి. అందువల్ల వారు కార్యనిర్వహణకు పూనుకుంటారు.
6. చాలా తక్కువ ఖర్చుతో అలవాట్లలో మార్పులను కలిగే విధంగా చేయువచ్చు.
7. బాహాటంగా అందరికీ సహాయపడే విధంగా కావలసిన విషయాలను సేకరించడానికి ఉపయోగపడుతుంది.

హద్దులు (Limitations):

1. కౌశల్యాన్ని ప్రదర్శింపచేయడానికి, ఉపయోగించడానికి మాత్రమే తోడ్పడుతాయి.
2. విస్తరణ కార్యకర్తలకు కావలసిన విషయాలను, సామగ్రిని తయారు చేసుకోవడానికి చాలా సమయం పడుతుంది.
3. ప్రయోగం నిర్వహించే స్థలానికి అనేక వస్తువులను, సాధనాలను చేరవేయువలసి వుంటుంది.

3. ఉపన్యాసాలు (Lectures):

ఉపయోగాలు (Advantages):

1. విద్యార్థులకు లేదా గ్రామస్తులకు ఉండే ఉత్సాహము, అనుభవము రెండు ఒకే పాఠ్యాంశము పైన కేంద్రీకృతమై ఉన్నప్పుడు పెద్ద పెద్ద సమూహాలకు ఈ పద్ధతిని ఒక భోధన పద్ధతిగా ఉపయోగించుకోవచ్చు.

2. నిర్ణీత కాలవ్యవధిలో నేర్పవలసిన పాఠ్యాంశాన్ని తగిన విధంగా రూపొందించుకొని దాని ననుసరించి పాఠాన్ని ముగించవచ్చు.
3. క్రొత్త ప్రణాళికను ప్రవేశ పరిచేటప్పుడు గాని, పాత ప్రణాళికలో గ్రామస్తుల (లేదా) విద్యార్థుల ఉత్సాహాన్ని అధికం చేసి ఆరంభించేటట్లు చేయడానికి కాని ఉపయోగించవచ్చు.
4. నిర్దిష్టమైన విషయాలు, క్రమమైన సమాచారాన్ని తెలియపరచవచ్చు.
5. రాబోయే అభ్యసనకు అనుకూలమైన మనోవృత్తి విద్యార్థులకు లేదా గ్రామస్తులకు కలుగచేయవచ్చు
6. ఇతర బోధనా పద్ధతులను కూడా ఈ పద్ధతిలో చేర్చి ఉపయోగించవచ్చు.

హద్దులు (Limitations):

1. విద్యార్థుల లేదా గ్రామస్తుల కౌశల్యం అభివృద్ధి పరచడానికి ఈ పద్ధతి అంత ఫలవంతమైనది కాదు.
2. పరీక్షలు నిర్వహించకపోతే బోధన ఫలితం తెలియదు.
3. సమూహంగా ఒక కార్యంలో పాల్గొనే అవకాశం ఉండదు.
4. సమస్యలను పరిష్కరించడానికి వీలుపడదు.
5. వ్యక్తిగతంగా ప్రత్యక్షంగా చేసి చూసుకునే అవకాశం వుండదు.

## 4. సాముదాయిక చర్చలు (Group Discussions):

ఉపయోగాలు (Advantages):

1. ప్రతి ఒక్క సభ్యునికి తాను అనుకొన్న భావాలను, తాను నడుచుకొనే విధానాన్ని తెలియపరిచే అధికారం ఉంది.
2. ఇటువంటి సాముదాయిక చర్చలు సమకూర్చిన సమాచారాలను ప్రయోగాత్మకంగా ఉపయోగపరచుకోవడానికి పనికి వస్తాయి.
3. సభ్యులలో ఉత్సాహం ఎక్కువ అవుతుంది.
4. బలవంతంగా చేయించేది గాక సహకారంతో చేసే ప్రయత్నం లాభదాయకంగా ఉంటుంది.
5. సభ్యులందరి అభిప్రాయాలను, సహకారంలో ఏర్పడే ఆలోచనలను తెలుసుకొని నిర్ణయించిన విషయాలు విలువైనవి.
6. చిన్న సమూహం అయినప్పటికీ సమస్యలు గురించి ఆలోచించి, వాటి పరిష్కార మార్గాలను నిర్ణయించుకోవచ్చు.
7. సాముదాయిక చర్చల సభ్యులతో కార్యాచరణ చర్యను అభివృద్ధి పరచవచ్చు. ఈ విధంగా సభ్యులను మంచి నీతిపరులుగా చేయవచ్చు.
8. ఇది ఒక శాస్త్రీయమైన పద్ధతి.
9. ఇందులో పాల్గొనే సభ్యులు మంచి ఉపన్యాసకులుగానే ఉండవలెననే నిబంధన లేదు.
10. ఈ విధంగా క్రమంగా చర్చలు కొనసాగించడం వల్ల సభ్యులలో సూక్ష్మీకరణ భావాలను, విశ్లేషణా విధానాలను అభివృద్ధి పరచవచ్చు.

హద్దులు (Limitations):

1. గ్రామంలోని కలతల వల్ల ఈ పద్ధతిని ప్రవేశపరచడానికి అవకాశాలు ఉండక పోవచ్చు.
2. క్రమశిక్షణ ఉండి, మంచి భావాలతో చర్చించేవారు చాలా తక్కువ మంది ఉంటారు. సాముదాయిక చర్చకు సభాధ్యక్షుడు, నాయకుడు దొరకటం కష్టము.
3. సభ్యులకు తెలియని కొత్తరకమైన చర్చనీయాంశం నిర్ణయించు కుంటే చర్చించడం కష్టము.
4. చిన్న సాముదాయమైనా, పెద్ద సాముదాయమైనా ఐకమత్యం కలుగ చేయడం కష్టము.
5. సమూహ పరిమాణాన్ని తగ్గించవలసి వుంటుంది. ఇటువంటి పద్ధతి ఫలవంతం కావలెనంటే సమూహంలోని సభ్యులు తక్కువగా ఉండవలెను.
6. సమస్యలలోని కారకాలను తెలుసుకోవడానికి ఇది మంచి పద్ధతి కాదు.
7. ఇదిచాలా నిదానమైన పద్ధతి. అందువల్ల అత్యవసర సమయాలలో నిర్ణయాలను తీసుకోవడానికి అనుకూలం కాదు.
8. ఈ పద్ధతిలో ఇష్టాగోష్టియైన (informal) సంభాషణ వల్ల సక్రమమైన చర్చా విధానానికి, భావ ప్రకటనకు అవకాశాలు చాలా తక్కువ.

5. విజ్ఞాన యాత్రలు (Field Trips):

ఉపయోగాలు (Advantages):

1. ప్రజలలో ప్రేరణ కలిగించి ఉత్సాహవంతులుగా చేస్తాయి.
2. విజ్ఞాన యాత్రలో పాల్గొనేవారు, సహకారంతో చురుకుగా తమ పనిచేస్తారు.
3. విస్తరణ కార్యకర్తలకు, సభ్యులకు మధ్య మంచి సంబంధ బాంధవ్యాలు ఏర్పడతాయి.
4. సభ్యుల పరిశీలనా శక్తి అధికమవుతుంది.
5. సభ్యులలో నాయకత్వ లక్షణాలను, ఉత్సాహాన్ని కలిగిస్తాయి.
6. అనేక ప్రదేశాలుచూసి అనేక విషయాలు తెలుసుకొనే అవకాశాలను కలిగిస్తాయి.

హద్దులు (Limitations):

1. చాలా వ్యయంతో కూడినది.
2. అందరికీ అనువైన కాలాన్ని, ఋతువును నిర్ణయించడం కష్టము.
3. యాత్రాస్థలంలో ఉండటానికి సరి అయిన వసతులు దొరకకపోవచ్చు.
4. యాత్ర సరిగా ఏర్పాటు చేయక పోతే నిరుత్సాహం అధికమవుతుంది.
5. చూసి నేర్చుకోవలసిన విషయాలపైన కాక ఇతర విషయాలలో ఆసక్తి ఏర్పడితే, ఆ విజ్ఞాన యాత్ర విలువ ఏమి ఉండదు.

III) సామూహిక పద్ధతులు (Mass Methods):

ఉపయోగాలు (Advantages):

1. పెద్ద పెద్ద సమూహాలకు ఒకేసారి సమాచారాలను అందజేయవచ్చు.
2. సావకాశంగా చదువుకొని, అవసరమైనప్పుడు మళ్ళీ మళ్ళీ చూసుకోవడానికి వీలవుతుంది.
3. సాధారణంగా అచ్చువేసిన వాటిమీద ప్రజలకు నమ్మకం కుదురుతుంది.
4. ఇతర బోధనా పద్ధతులతో వీటిని జతపరచవచ్చు.

5. అందచేసే సమాచారము బాగా సమకూర్చబడి కావలసిన అంశానికి తగినట్లుగా ఉండి కావలసినప్పుడు అందుబాటులో ఉంటుంది.
6. ఇవి తక్కువ ఖర్చుతో వాస్తవ జీవితంలో ఉపయోగపడే సూచనను ఇస్తాయి.
7. వ్యక్తుల, సమూహాల శక్తి సామర్థ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలు కలుగ చేస్తాయి.
8. నిరక్షరాస్యులలో కుతూహలాన్ని, విద్య అభివృద్ధి అయ్యే అవకాశాలను కూడా కొంత వరకు కలిగిస్తాయి.

హద్దులు (Limitations):

1. నిరక్షరాస్యులకు ఇది చదవి అర్థం చేసుకొనే అవకాశం లేదు.
2. నవీన పరిశోధన పద్ధ తులను తెలియపరచడానికి, వీటిలో సూచించే సమాచారాలలో త్వరగా మార్పులను కలిగించవలెను. అందువల్ల ధనవ్యయము అధికము.
3. సాదారణంగా అందరికి అందచేయడానికి తయారు చేసిన విషయాలు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఉండకపోవచ్చు.
4. వ్యక్తిగతంగా ప్రజలను కలుసుకొని చర్చించే అవకాశాన్ని ఇవ్వవు. ఆ విధంగా వీటి విలువ చాలా తక్కువ.

**FOR previous Agricet papers and grand tests plz visit our website**
**www.greencrossfoundation.in**
**for video classes plz visit our youtube channel 'greencross agri tutorials'**
**Vijay kumar Agri Academy, Salur, Vizianagaram Dt 81254 43163**

## అధ్యాయము - 5

## వ్యవసాయ సమాచార ప్రచురణలు

**(Agricultural Information Materials)**

**(Advantages, Production, Types – Leaflet, Folder, Pamphlet, Circular letter, News letter, Bulletin, News Story, Wall News Paper)**

వ్యవసాయ సమాచార ప్రచురణల యొక్క ముఖ్య ఉద్దేశ్యము ప్రజలకు సమాచారమును అందజేయడం. అందువలన ఇవి ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉండటం అతి ముఖ్యమైన విషయం.

ఉదా:- బుల్లెటిన్, జర్నల్‌లు మొదలైనవి.

శాస్త్రీయమైన విషయాలను తెలిపేటట్లయితే ఇందులో వాడే భాష సాంకేతికపదాలతో కూడుకొని ఉంటుంది. ఆ విధంగా కాక సామాన్యప్రజలకు సైతం అర్థమయ్యే విధంగా వ్రాయవలెనంటే, సర్వసాదారణంగా వాడుకలో ఉన్న భాషను వాడటం వల్ల, వీటిని చదివిన వారు సులభంగా అర్థం చేసుకోగలుగుతారు. ఈ విధంగా ఏ సాదారణ సమాచారాన్ని అయినా ప్రచురించవలెనంటే కొన్ని నియమాలు పాటించవలెను.

<u>ప్రచురించుటలో పాటించవలసిన నియమాలు</u> (Guidelines to be Followed):

సామాన్య మానవునికి సమాచారాలను సులభంగా అందజేయడానికి అవసరమైన సమాచారాలను సేకరించి, ప్రాముఖ్యాన్ని అనుసరించి ఒక్కొక్కటిగా చేర్చాలి. ఎంచుకోవలసిన కొన్ని ముఖ్య విషయాలు క్రింద రెండు అంశాలపైన ఆధారపడి ఉంటాయి.

**ఎ) బోధనాంశము :** అంటే అందజేయబోయే విషయం లోనే అవసరాలను కావలసిన విధంగా గుర్తింపచేసి వాటిని సంతృప్తిపరిచే విధంగా సమాచారాల సేకరణ జరిగినది లేనిది గుర్తించవలెను. సమయానుసారంగా ఉండి ఆసక్తిని కల్గస్తున్నదా లేదా, అందజేసిన ప్రదేశానికి అనుకూలంగా ఉన్నదా లేదా, అందజేసిన సమాచారము వాస్తవ జీవితంలో ఉపయోగపడే విధంగా ఉన్నదా లేదా ముందుగా నిర్ణయించుకోవలెను.

**బి) చదివే వారి స్వభావము :-** అభ్యసించేవారు అక్షరాస్యులా, నిరక్షరాస్యులా అనే విషయము, వారి సమస్యలు, ఆసక్తి మొదలగు విషయాలు గుర్తించవలెను. అందచేసిన సమాచారాన్ని సమయానుసారంగా ఉపయోగించుకోవడానికి శక్తి ఉన్నదో లేదో తెలుసుకోవలెను.

<u>వ్యవసాయ సమాచార ప్రచురణల ఉత్పత్తిలో గమనించవలసిన అంశములు</u>:(Production - Features to be Considered):

వ్యవసాయ దారులందరు ఏకరూపకత కలిగి ఉండక వివిధ విద్యా స్థాయిలలో ఉంటారు. వారిలో కొంత మంది అక్షరాస్యులుగాను మరి కొంత మంది నిరక్షరాస్యులుగాను ఉండవచ్చు. వారిలో వివిధ వయస్సులు వారు, ఎక్కువగా వృద్ధులు ఉంటారు. వ్యవసాయదారులు తమ స్వంత జీవనపరిస్థితులు మెరుగుపరచుకోవడానికి అవసరమయ్యే సమాచారం కొరకు ఎదురుచూస్తూ ఉంటారు. వ్యవసాయదారులు కష్ట జీవులు. వారు కష్టించి పనిచేసిన తర్వాత వారు ఎక్కువగా ముద్రించబడిన సమాచారాన్ని చూచుటకు ఇష్టపడరు. సమాచారము ఆసక్తిని కల్గించేదై మరియు సోదాహరణంగా ఉంటే తప్ప వారు ఆ సమాచారాన్ని అందుకొన్న వెంటనే చదవరు. పొరుగు వారు, స్థానిక నాయకులు, స్థానిక విస్తరణ కార్యకర్తలు, ఉపాధ్యాయులు ద్వారా వారికి కావలసిన సమాచారాన్ని పొందుతూ ఉంటారు. కాబట్టి వారికి చేరిన ఏ ముద్రించబడిన / వ్రాయబడిన సమాచారమైన స్థానిక వ్యక్తుల ద్వారా పొందిన సమాచారం కంటే ఎక్కువగా ఉండి, ఆసక్తిని కల్గించేదిగా ఉండాలి.

1. శ్రోతలు (Audience):

సమాచారాన్ని తయారు చేసేటప్పుడు మనం గమనించవలసినది దాన్ని చదివే, వినే, చూచే శ్రోతలు (Audience). భారత దేశములో మనము తయారు చేసే ప్రచురణలు ఈ క్రింది రకాల ప్రజలకు చేరవేయబడతాయి.

1. గ్రామీణులు
2. సంప్రదాయవాదులు
3. ఎక్కువగా నిరక్షరాస్యులు
4. ప్రధానంగా వ్యవసాయ దారులు మరియు వారి కుటుంబ సభ్యులు.

కాబట్టి మనం వ్రాసే సమాచారము స్పష్టంగా మరియు సరళమైన భాషలో క్లుప్తంగా ఉండాలి. చిత్రాలు మరియు సోదాహరణలు సమాచారం పట్ల ఆసక్తిని కల్గిస్తాయి.

2. ధర (Cost):

ఎక్కువ సంఖ్యలో ముద్రించడం వలన ఉత్పత్తి ధర తగ్గుతుంది. సరళమైన రూపు, తక్కువ సంఖ్యలో రంగులు, సరియైన కాగితం ఎన్నిక, రకము మరియు కాగితం పరిమాణములు ప్రచురణల ధరను నిర్ణయించడంలో ముఖ్యపాత్రను పోషిస్తాయి.

3. సమాచార అర్థ వివరణ (Interpretation of Information):

మనం పంపే వ్యవసాయ సాంకేతిక సమాచారము గ్రామీణ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకునే విధంగా వుండాలి.

ఉదాః ఎక్కువ సమాచారం కల్గిన హైబ్రిడ్ మొక్కజొన్నలో ఆచరణయోగ్యమైన పద్ధతులు ఒక లీఫ్‌లెట్ (లేదా) ఫోల్డర్ మీద ముద్రించవచ్చు. అతి ఎక్కువ సమాచారము ఐతే పోస్టర్ (లేదా) బ్యానర్ మీద వ్రాయవచ్చు. కానీ ముఖ్య సూచనలను మాత్రము వివరిస్తూ ఉపయోగింప బడేలా చూడాలి.

4. వస్తువులు మరియు పద్ధతులతో సన్నిహితత్వము (Familiarity with methods and materials):

విస్తరణ సమాచారము చాలా రకాలుగా చాలా వస్తువుల మీద ముద్రించవచ్చు. విస్తరణాధికారి వివిధ ముద్రణా పద్ధతుల మీద అవగాహన కలిగి, ఏ రకమైన పనికి ఏ పద్ధతిని సరిపోతుందో నిర్ణయించుకో గలిగి ఉండాలి. ప్రస్తుత ధరల గురించి అవగాహన కల్గి ఉండుట ముఖ్యము. కాగితము యొక్క "Sheet size" ప్రచురణ యొక్క పరిమాణాన్ని నిర్దేశిస్తుంది.కాబట్టి ధరను దృష్టిలో పెట్టుకుంటే కాగితం యొక్క "Sheet size" కత్తిరింపులు ఎక్కువగా వృధా కాకుండా చూడాలి.

5. వస్తువుల అందుబాటు (Availability of Material):

ఒక పేజీ ప్రచురణ లో ముద్రణ ఖర్చు 12-20% వరకు ఉంటుంది. వస్తువు యొక్క సంక్లిష్టత, పరిమాణము మరియు వాడిన రకములు ప్రచురణ నాణ్యతను ప్రభావతం చేసే అంశాలు. "కాగితం ధర సాధారణంగా ఒక ప్రచురణ ధరలో 60-70% మాత్రమే ఉండాలి." అనేది ఒక ముఖ్యమైన అంశము.

ఉపయోగాలు (Advantages):

1. పెద్ద పెద్ద సమూహాలకు ఒకేసారి సమాచారాన్ని అందజేయవచ్చు.
2. సావకాశంగా చదువుకొని, అవసరమైనప్పుడు మళ్ళీ మళ్ళీ చూసుకోవడానికి వీలవుతుంది.
3. సాదారంగా అచ్చువేసిన వాటి మీద ప్రజలకు నమ్మకం కుదురుతుంది.
4. ఇతర బోధనా పద్ధతులతో వీటిని జతపరచవచ్చు.
5. అందజేసే సమాచారము బాగా సమకూర్చి కావలసిన అంశానికి తగినట్లుగా ఉండి ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటుంది.

6. ఇవి తక్కువ ఖర్చుతో వాస్తవ జీవితంలో ఉపయోగపడే సూచనలను ఇస్తాయి.
7. వ్యక్తుల, సమూహాల శక్తి సామర్థ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను కలుగచేస్తాయి.
8. నిరక్షరాస్యులలో కుతూహలాన్ని, విద్య అభివృద్ధి అయ్యే అవకాశాలను కూడా కొంత వరకు కలిగిస్తాయి.

హద్దులు (Limitations):

1. నిరక్షరాస్యులకు ఇది చదవి అర్థం చేసుకొనే అవకాశం లేదు.
2. నవీన పరిశోధన పద్ధతులను తెలియపరచడానికి, వీటిలో సూచించే సమాచారాలలో త్వరగా మార్పులను కలిగించవలెను. అందువల్ల ధనవ్యయము అధికము.
3. సాదారణంగా అందరికి అందచేయడానికి తయారు చేసిన విషయాలు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఉండకపోవచ్చు.
4. వ్యక్తిగతంగా ప్రజలను కలుసుకొని చర్చించే అవకాశాన్ని ఇవ్వవు. ఆ విధంగా వీటి విలువ చాలా తక్కువ.

వ్యవసాయ సమాచార ప్రచురణలు - రకములు (Agricultural Information Materials – Types):

1) లీఫ్‌లెట్ (Leaflet):

లీఫ్‌లెట్ సాదారణంగా కాగితం యొక్క ఒక వైపు మాత్రమే ముద్రించబడి ఉంటుంది. కొన్ని సందర్భాలలో మాత్రమే మడచబడి ఉంటుంది. ఒక విషయానికి సంబంధించిన ప్రత్యేక సమాచారాన్నిస్తుంది. వ్యవసాయదారుల తక్షణావసరాలను పూరించడంలో తోడ్పడుతుంది.

2) మడత పత్రాలు (Folder):

మడత పత్రము అనునది ఒక కాగితంపై సమాచారాన్ని (క్రమ పద్ధతిలో) కలిగి ఉంటుంది. ఇది 1 లేదా 2 లేదా 3 సార్లు కూడా మడచబడి ఉంటుంది. దీనిని సాదారణంగా లావుపాటి కాగితం పై రంగులు మరియు సోదాహరణలలో ఆకర్షణీయంగా తయారు చేస్తారు. ఇది ఏదైనా వస్తువులు / ప్రక్రియలను ప్రచారం చేసేందుకు ఉపయోగిస్తారు.

3) పాంప్లెట్ (Pamphlet):

ఇది ఎక్కువ సమాచారాన్ని పూర్తిస్థాయిలో కలిగి ఉంటుంది. "ఆచరణ" (Adoption) విధానంలోని వివిధ దశలలో వ్యవసాయ దారులకు అవసరమైన సమాచారాన్ని Pamphlet అందిస్తుంది.

4) సర్క్యులర్ లెటర్లు (Circular Letters):

విస్తరణ కార్యక్రమమును ప్రచారం చేయుటకు (సమావేశం, ప్రదర్శన మొదలగునవి) లేదా క్షేత్ర మరియు గృహ సమస్యలకు సంబంధించిన సరియైన సమాచారాన్ని అందించుటకు విస్తరణ కార్యకర్తచే ఎక్కువ సంఖ్యలో ప్రజలకు పంపబడ్డ లేఖ ప్రతులను సర్క్యులర్ లెటర్లు అంటారు.

లక్ష్యాలు (Purposes):

1. సమావేశములకు హాజరగుటకు.
2. ఒక విషయములో ఆసక్తిని ప్రేరేపించుటకు.
3. ఒక కొత్త పద్ధతిని ఆచరింపచేయుడానికి.
4. సమాజ సేవకు తోడ్పడే విధంగా.
5. ప్రశ్నావళి ని పూరించుటకు.

6. యూత్ క్లబ్ సభ్యులలో, స్థానిక నాయకులలో, సహకరించే వారిలో ఆసక్తి మరియు సహకారము పెంపొందించుటకు.
7. పురుగులు మరియు తెగుళ్ల వ్యాప్తిని అరికట్టుటకు.

ప్రయోజనాలు (Advantages):

1. ముఖ్యమైన సంఘాలకు సరియైన సమయంలో సమాచారం ప్రభావవంతంగా చేరవేస్తుంది.
2. బహిరంగ ప్రకటనలకు కావలసిన ప్రజల హాజరు శాతాన్ని పెంచడంలో తోడ్పడుతుంది.
3. న్యూస్ ఆర్టికల్స్ వలే కాకుండా సర్క్యులర్ లెటర్లు పాఠకునికి ప్రత్యక్ష విజ్ఞప్తి చేయుటకు అవకాశాన్నిస్తాయి.
4. స్థానిక నాయకులు, ప్రదర్శకులు లేక సహకరించేవారిలో ఆసక్తి మరియు సహకారం పెంపొందించుటలో తోడ్పడుతుంది.
5. రచయిత ఉత్సాహము మరియు మూర్తిమత్వము జోడించబడినట్లయితే, ఆ లేఖలు సమాచారాన్ని మరింత ప్రభావంతంగా పాఠకునికి చేరవేస్తాయి.

హద్దులు (Limitations):

1. ప్రత్యేక పరికరాలు మరియు పనివారి అవసరం ఎక్కువ.
2. ఎక్కువ సార్లు ఉపయోగించడం వలన ప్రభావశీలత తగ్గుతుంది.
3. నిరక్షరాస్యులైన సమూహాలకు ఇది పనికిరాదు.
4. Personal letters వలె ఒక ప్రత్యేక వ్యక్తి అవసరాలను తీర్చడంలో Circular letters ఉపయోగపడవు.

5. న్యూస్ లెటర్స్ (News letters):

ప్రస్తుత అవసరాలకు సంబంధించిన సమాచారాన్ని కలిగి ఉంటుంది.ఇది నిర్ణీత కాలవ్యవధులలో ముద్రించబడుతుంటుంది. ఇది వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని కల్గి ఉంటుంది. ఇవి ఎక్కువ సంఖ్యలో ముద్రించి, సంబంధిత సంస్థల ద్వారా పంపిణీ చేయబడతాయి.

6. బుల్లెటిన్ (Bulletin):

ఇది అతి ఎక్కువ సమాచారాన్ని కలిగి ఉంటుంది. ఇందులో 20 పేజీల వరకు ఉంటుంది. పాఠకుని స్థానిక పరిస్థితులకు అవసరమైన సమాచారాన్ని అందించడమే వీటి ముఖ్యోద్దేశ్యము.

7. వార్తా కథనాలు (News Stories):

ప్రజా బాహుళ్యానికి సరియైన సమయంలో చేరవేయ బడ్డ, ఆసక్తిని కల్గించే సమాచారమును వార్తలు అంటారు. అతి ఎక్కువ మంది లో అత్యంత ఆసక్తిని కల్గించే సమాచారాన్ని అత్యుత్తమ వార్తలంటారు. ప్రస్తుత సంఘటన యొక్క ముఖ్యమైన వాస్తవాలను పక్షపాతం లేకుండా, ఖచ్చితంగా, పాఠకులలో ఆసక్తిని కల్గించే సమాచారాన్నిచ్చేది - వార్తా పత్రిక.

లక్ష్యాలు (Objectives):

1. ఆసక్తిని పెంపొందించుటకు
2. సామాన్య ప్రజానీకానికి సమాచారాన్ని ఇచ్చుటకు
3. Subject matter సమాచారంను వ్యాప్తి చేయుటకు
4. అనుకూల వైఖరులను ఏర్పరచుటకు
5. సమావేశములు వరియు ప్రదర్శన వంటి విస్తరణ పద్ధతులను బలోపేతం చేయుటకు ఉపయోగపడుతుంది.

ప్రయోజనాలు (Advantages):

1. తక్కువ ఖర్చు
2. తక్కువ సమయంలో ఎక్కువ మందికి సమాచారము అందించవచ్చు.
3. సరియైన సమయంలో సమాచారాన్ని చేరవేయుటలో తోడ్పడే ఒక ముఖ్య సాధనము.
4. ఇతర విస్తరణ పద్ధతులను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది
5. ప్రజా సంబంధాలను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది.

హద్దులు (Limitations):

1. ప్రజల నిరక్షరాస్యులైనపుడు (లేదా) చదవ లేనపుడు లేదా వినలేనపుడు వార్తా కథనం నిరుపయోగము.
2. ఫలితాలను బేరీజు వేసుకోవడం కష్టము.
3. మంచి ఆర్టికల్స్‌ను వ్రాయడానికి ప్రత్యేక శిక్షణ అవసరము.

8. వాల్ న్యూస్ పేపర్ (Wall News Paper):

వాల్ న్యూస్ పేపర్ ఒక వైపు మాత్రమే ముద్రించబడి గోడల మీద ప్రదర్శించబడుతుంది. ఇవి గ్రామీణ ప్రజలకు అవసరమైన ఒకటి కంటే ఎక్కువ వాస్తవాలు (లేదా) పరిష్కారాలు మీద సమాచారాన్ని సరియైన సమయంలో అందించటానికి తోడ్పడుతాయి.

## అధ్యాయము - 6

## బోధనోపకరణాలు (Instructional Aids)

### (Meaning, Objective, Classification)

అర్థము (Meaning):

విద్యార్థికి వాస్తవాలు, నైపుణ్యములు, వైఖరులు, జ్ఞానము, అవగాహన మరియు స్వభాములను అందజేయుటకు బోధకునికి సహాయపడు ఏ పరికరాలనైనా బోధనోపకరణాలు అంటారు.

బోధనోపకరణాలు – లక్ష్యాలు (Instructional Aids – Objectives):

1. బోధనను మెరుగుపరుచుటకు మరియు ప్రభావవంతంగా ఉండేలా చేయుటకు.
2. శ్రోతలు చూచి, విని మరియు నేర్చుకొనేలా చేయుటకు.
3. అభ్యసనమును ఆసక్తికరంగా మరియు లాభదాయకంగా మార్చుటకు.
4. అభ్యసనమును త్వరితం చేయుట.
5. ఉపాధ్యాయుల కృషిని పొదుపుగా వాడుకోవడం కొరకు
6. జ్ఞానాన్ని పెంపొదిస్తుంది.
7. పాఠ్యాంశాలకు ఓ విధమైన కొత్తదనాన్ని కల్గించడం ద్వారా రక రకాల అనుభూతులను కల్గించడం.
8. ఆసక్తిని ప్రేరేపించడం.
9. ఎక్కువ ప్రభావంతమైన జ్ఞానేంద్రియాలు మరియు మనస్సు కలగలసిన అభ్యసనమునకు ఆధారాన్ని ఏర్పరచడం.
10. విద్యార్థులు అభ్యసనా విధానంలో స్పష్టమైన, ఖచ్చితమైన మరియు సవివరమైన అభిప్రాయం ఏర్పరచుకొంటారు.
11. అభ్యసనములో విద్యార్థులు వ్యక్తిగతంగా భాగస్వామ్యులు కావడం మరియు ప్రతి విద్యార్థి స్వంత అవసరాలు తీర్చబడడం.
12. సందర్భానుసారమైన అభ్యసనకు అవకాశాన్ని కల్పించడం.
13. తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి విద్యను అందించడం.
14. అభ్యసన మరియు శిక్షణల ఆమోదయోగ్యమైన బదిలీ (Positive transfer) మరియు సృజనాత్మకమైన క్రమశిక్షణా వాతావరణాన్ని కల్గించడం.
15. చిన్న పిల్లలకు జీవన గమనానికి అవసరమైన విద్యనిస్తుంది. అంతర్జాతీయ అవగాహన పెంపొందించేందుకు ఉపకరిస్తుంది.
16. ఆలోచనలను ప్రేరేపిస్తుంది మరియు పనిచేయుటకు ఒక లక్ష్యాన్ని కల్పిస్తుంది.
17. కాలం మరియు ద్రవ్యము ఆదా చేస్తుంది.
18. విద్యార్థుల ఆలోచనా విధానములు మరియు ధోరణులలో మార్పును తెస్తుంది.

వర్గీకరణ (Classification):

బోధనోపకరణాలను 3 రకాలుగా విభజించవచ్చు.

1. శ్రవణ పరికరాలు
2. దృశ్య పరికరాలు
3. శ్రవణ దృశ్య పరికరాలు

1. శ్రవణ పరికరాలు (Audio Aids):

విని నేర్చుకోవడానికి మాత్రమే తోడ్పడతాయి. చూడటానికి వీలుపడవు.
ఉదా॥ రేడియో, రికార్డ్ ప్లేయర్, టేప్ రికార్డర్ మొదలైనవి.

2. దృశ్య పరికరాలు (Visual Aids):

చూసి నేర్చుకోవడానికి మాత్రమే తోడ్పడతాయి వీటి వలన వినడానికి వీలు లేదు. ఇవి రకరకాలు.

(అ) తెరపైన చూడలేనివి (Non-Projected):

మోడల్, స్పెసిమెన్, ఫానెల్ గ్రాఫ్, ఫ్లాష్ కార్డ్, ఫొటో గ్రాఫ్‌లు, చార్ట్‌లు, పోస్టర్ లు, బుల్లెటిన్ బోర్డ్.

(ఆ) తెరపైన చూపగలిగేవి (Projected):

స్లైడ్ లు (Slides), సైలెంట్ ఫిల్మ్‌లు (Silent films), ఫిల్మ్ స్ట్రిప్‌లు (Film strips), ఎపిడియోస్కోప్, ఒపెక్ ప్రొజెక్టర్ (లేదా) ఓవర్ హెడ్ ప్రొజెక్టర్ ద్వారా తెరపై చూడవచ్చు.

(ఇ) ఇతరములు (Others)

ప్రదర్శనలు (Exhibits), నిరూపణ ప్రయోగాలు (Demonstrations), రచనలు (Literature)

3. శ్రవణ - దృశ్య పరికరాలు (Audio – Visual Aids):

ఇవి చూసి, విని నేర్చుకోవడానికి మంచి అవకాశాన్ని ఇస్తాయి. ఈ విధంగా నేర్చుకోవడం అన్నింటికన్నా ఉత్తమమైనది.

ఉదా॥ Sound films, T.V., Dramas and Puppet shows

(అ) బహిరంగ ప్రదర్శనకు ఉపయోగపడునవి (Display Type):
ఉదా॥ పోస్టర్ లు, బుల్లెటిన్ బోర్డ్‌లు, మోడల్స్

(ఆ) సమర్పణ విధానమునకు ఉపయోగపడునవి (Presentation Type):
ఉదా॥ ఫ్లాష్ కార్డులు, ఫుల్ చార్ట్‌లు, స్లైడ్ లు, రన్నింగ్ కామెంట్రీ తో కూడిన ఫిల్మ్ స్ట్రిప్‌లు మొదలైనవి.

డా. ఎడ్గర్ డేల్ శ్రవణ దృశ్య పరికరాలను క్రింది పటంలో చూపిన విధంగా ఒక శంకువు ఆకారంలో అమర్చి దానిని **"అనుభవాల శంఖువు"** (The Cone of Experience) అని అన్నారు.

Fig 2:




అనుభవాల శంఖువు

**అనుభవాల శంఖువు** (The Cone of Experience):

1. ప్రత్యక్ష ఉద్దేశ్యాలనుభవాన్ని కలిగించేవి.
2. సాధన వల్ల అనుభవాన్ని కలిగించేవి.
3. నాటకాలు, బొమ్మలాటల అనుభవాలు.
4. నిరూపణ ప్రయోగాలు.
5. విజ్ఞాన యాత్రలు.
6. మూకీ చిత్రాలు, టాకీ చిత్రాలు.
7. చార్ట్‌లు, మ్యాప్‌లు, గ్రాఫ్‌లు.

శ్రవణ దృశ్య పరికరాల పరస్పర సంబంధాన్ని, అభ్యసించే పద్ధతిలో వాటికి గల ప్రత్యేక స్థానాన్ని క్రమ పద్ధతిలో తెలియపరచడానికి ఈ శంకువును ఏర్పరచినారు. ఈ శంకువు లో క్రింది నుంచి పై వరకు మూర్తమైన (Concrete) అనుభవాలు, అమూర్తమైన (Abstract) అనుభవాలు ఉన్నాయి. కాబట్టి వీటి సహాయంతో నేర్పిన విద్య విజయవంతమవుతుంది.

ఈ శ్రవణ దృశ్య పరికరాలు రెండు రకాలు.

1. తెరపైన చూపేవి (Projected)
2. తెరపైన చూపనివి (Non-Projected)

తెరపైన చూపే వాటికి ఉదాహరణలు (Projected): టాకీ సినిమాలు, మూకీ సినిమాలు, స్లైడ్ లు మొదలైనవి. ప్రొజెక్టర్ వల్ల పెద్ద సమూహాలకు చూపవచ్చు.

తెరపైన చూపని వాటికి ఉదాహరణలు (Non-Projected): పోస్టర్ లు, ఫ్లాష్ కార్డులు, చార్ట్ లు మొదలైనవి. ఇవి చిన్న చిన్న సమూహాలకు మాత్రమే చూపవచ్చు.

ఏ విషయాన్నైనా వినడం వల్ల గాని, చూడడం వల్ల గాని మాత్రమే నేర్చుకోలేము. కానీ వినవలసిన విధంగా విని, చేయవలసిన విధంగా చేయడం వల్లనే విజ్ఞానాభివృద్ధి జరుగుతుంది. గ్రామస్తుల అభివృద్ధిని తెలుసుకోవడానికి విస్తరణ కార్యకర్త వారి భావాలను తెలుసుకోవలెను. ఆ విధంగా చేయడంవల్ల తను వ్యక్తపరచిన భావాలు ఎంతవరకు వారి విజ్ఞానాభివృద్ధికి తోడ్పడినాయో తెలుసుకోవచ్చు. శ్రవణ దృశ్య పరికరాలు అమూల్యమైనవి. ఏ విషయాన్నైనా అయినా క్షుణ్ణంగా నేర్చుకొనే వారికి క్రింద పేర్కొన్న నాలుగు విధాలుగా ఇవి తోడ్పడుతాయి.

1. అనేక విషయాలు నేర్చుకోవడానికి
2. అతిత్వరగా నేర్చుకోవడానికి
3. నేర్చుకొన్న విషయాలను చాలా కాలం జ్ఞాపకం ఉంచుకోవడానికి.
4. పరిపూర్ణంగా నేర్చు కోవడానికి.

## అధ్యాయము - 7

### విస్తరణ కార్యక్రమ ప్రణాళిక (Extension Programme Planning)

(Meaning of Planning, Programme, Project, Calendar of work,
Plan of work, Principles of Programme Planning and Steps in Programme Development Process)

విస్తరణ కార్యక్రమము (Extension Programme):

"పరిస్థితులను సంపూర్ణంగా విశ్లేషించుట ద్వారా స్పష్టంగా నిర్వచించబడిన, ప్రస్ఫుటంగా ఏర్పరచుకొన్న విద్యా లక్ష్యాలను విస్తరణ విద్య ద్వారా సాధించుటను విస్తరణ కార్యక్రమము" అని Paul Leagans అన్నారు. ప్రజల అవసరాలు మరియు కోరికలతో కూడిన సాధారణ, వాస్తవ సమాచారము యొక్క సంక్షిప్త ప్రకటనను "పరిస్థితి" (Situation) అంటారు.

కార్యక్రమ ప్రణాళిక (Programme Planning):

అభిలషించిన మార్పులను తీసుకొని వచ్చే విధానమే కార్యక్రమ ప్రణాళిక.
కార్యక్రమంలో నియోజన మరియు అభివృద్ధి అవిచ్ఛిన్న ప్రక్రియలు. వీటిని సాధించడానికి సహకారము, కార్యదీక్ష అవసరము. విస్తరణ కార్యక్రమ నియోజనను ఒక సరయిన పద్ధతిలో చేపట్టాలి. ఇది గ్రామీణులలో అభిలషణీయమైన మార్పులను కలుగచేయుటకు ఆ ప్రాంతానికి సంబంధించిన సరయిన విజ్ఞానాన్ని అందించేదిగా వుండాలి.

ప్రాజెక్టు (Project):

విస్తరణ పనులలో కొన్ని దశలకు సంబంధించిన విధానక్రమము యొక్క ముఖ్య వివరణనే 'ప్రాజెక్టు' అంటారు.

క్యాలండర్ ఆఫ్ వర్క్ (Calender of work):

ఒక పనిని ఎప్పుడు చేయాలో నిర్ణయించేందుకు వీలయ్యే విధంగా కాలక్రమానుసారంగా అమర్చిన పనుల క్రమాన్ని (అమరిక) కేలండర్ ఆఫ్ వర్క్ అంటారు.

నియోజన (A Plan of work):

విస్తరణ కార్యక్రమాన్ని సమర్ధతతో నెరవేర్చడానికి ఉద్దేశించిన కార్యాచరణల వివరణను 'నియోజన' అంటారు. ఏవిధంగా, ఎప్పుడు, ఎక్కడ, ఎవ్వరిచేత కార్యసాధన చేయిస్తారు అనే విషయాన్ని నియోజన విశదపరుస్తుంది.

కార్యక్రమ ప్రణాళిక ముఖ్య సూత్రాలు (Principles of Programme Planning):

Kelsey మరియు Hearne శాస్త్రవేత్తల ప్రకారము బలమైన విస్తరణ కార్యక్రమ నిర్మాణము ఈ క్రింది సూత్రములపై ఆధారపడి ఉంది.

1. గ్రామ వాస్తవ పరిస్థితుల యొక్క విశ్లేషణపై ఆదారపడి ఉంటుంది.
2. సమస్యలు గ్రామ ప్రజల అవసరాలు తీర్చేవిగా వుండాలి.
3. లక్ష్యాలను నిర్ణయించుకొని మరియు సంతృప్తికరమైన పరిష్కారాలను ఇవ్వగలగాలి.
4. పరిస్థితులకు అనుగుణంగా మార్పుచెందుతూ దీర్ఘకాలమన్నికను కలిగివుండాలి.
5. ప్రాధాన్యతలలో సమతుల్యతను కలిగివుండాలి.
6. ఖచ్చితమైన నియోజన (Plan of work) ను కలిగివుంటుంది.

7. విస్తరణ కార్యక్రమ ప్రణాళిక నిరంతరం జరిగే ప్రక్రియ.
8. ఇది ఒక విద్యా ప్రక్రియ.
9. ఇది ఒక సమన్వయ ప్రక్రియ.
10. ఇది ఫలితాల మూల్యాంకనమునకు తోడ్పడుతుంది.

కార్యక్రమ అభివృద్ధి విధానము (Steps in Programme Development Process):

1. సమాచారము -సేకరణ, విశ్లేషణ మరియు మూల్యాంకనము.
2. అవసరానుగుణంగా లక్ష్యాలను నిర్ణయించుట.
3. లక్ష్య సాధనలో సమస్యలను గుర్తించుట.
4. సమస్యలను పరిష్కరించే మార్గాలను కనుగొనుట.
5. సమస్యలు - వాటి ప్రాధాన్యతా క్రమము.
6. సమస్యల పరిష్కారము కొరకు కార్యక్రమ ప్రణాళిక - నిర్వహణ
7. ప్రణాళికను అమలు చేయుట.
8. నిరంతర తనిఖీ మరియు ఫలితాల మూల్యాంకనము.
9. లక్ష్యాన్ని సాధించుటకు జరిగిన అభివృద్ధియొక్క పునరావలోకనం.

Fig.3 : **కార్యక్రమ అభివృద్ధి విధానము**




1. దత్తాంశ సేకరణ మరియు విశ్లేషణ
1. అవసరాలను / లక్ష్యాలను నిర్ణయించుట.
3. సమస్యలను నిర్ణయించుట.
4. సమస్యాపరిష్కార మార్గాలు.
5. కార్యక్రమ ప్రాధాన్యతా క్రమము.
6. కార్యక్రమ ప్రణాళిక తయారీ.
7. ప్రణాళికను అమలు చేయట.
8. నిరంతర తనిఖీ & ఫలితాల మూల్యాంకనము.
9. పునరావలోకనం.

## 1) సమాచారము -సేకరణ,విశ్లేషణ మరియు మూల్యంకనము

(Collection analysis and evaluation of data):

సంపూర్ణమైన మరియు నమ్మదగిన సమాచార సేకరణమరియు దాని శాస్త్రీయ విశ్లేషణ మరియు అర్థ వివరణల మీద ప్రణాళికారచన పూర్తిగా ఆధారపడి ఉంటుంది. కాబట్టి విస్తరణాధికారులుపంటల సరళి,వ్యవసాయ యాజమాన్య పద్ధతులు మరియు ఉత్పత్తి కారకాలమీద సంపూర్ణమైనఅవగాహన కలిగి ఉండడం వ్యవసాయ రంగంలో మంచి ప్రణాళికారచనకు అత్యావశ్యకము. కాబట్టి విస్తరణాధికారులుగృహమరియుక్షేత్రాలకు సంబంధించిన సరియైన (వాస్తవ) సమాచారము కలిగి ఉండుట అత్యావశ్యకము.

## 2) అవసరానుగుణంగా లక్ష్యాలను నిర్ణయించుట .(Determination of Objectives):

ఎటువంటి ప్రణాళికను గ్రామంలో ప్రవేశపరచవలసింది నిర్ణయించడానికి ముందు గ్రామస్తుల అవసరాలను గుర్తించుట చాలా ముఖ్యము. ఇవి వ్యక్తిగత అవసరములుగాని, సామూహిక అవసరాలుగాని కావచ్చు. విస్తరణ కార్యక్రమంలో సాముదాయిక అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వవలెను. సాముదాయిక అవసరాలలో వాటి ప్రాముఖ్యాన్ని బట్టి ముఖ్యమైన అవసరాలను నిర్ధారించవలెను. ఈ అవసరాలకు అనుగుణంగా లక్ష్యాలను రూపొందించ వలెను. ప్రణాళికలో పని చేసే వారందరి ఆమోదంపైన ప్రణాళికను నిర్ణయించవలెను. ఈ విధంగా వారు నిర్ణయించిన లక్ష్యాలు గ్రామ అవసరాలను ఆధారం చేసుకొని ఉంటాయి. ఈ లక్ష్యాలు గ్రామస్తుల నడవడిలో, సాంఘిక స్థితి గతులలో మార్పులను తెచ్చేవిగా ఉండవలెను.

## 3) లక్ష్య సాధనలో సమస్యలను గుర్తించుట. (Definition of Problems):

కార్యక్రమ ప్రణాళికలో ప్రతి కార్యాన్ని క్రమాన్ని అనుసరించి విభజించవలె. మంచి ప్రణాళిక పాల్గొనే వారిలో ఉన్న శక్తి సామర్థ్యాలను నిర్ణయిస్తుంది. దానిని నెరవేర్చడానికి అవకాశాన్ని కల్గిస్తుంది. ఆవిధంగా నెరవేర్చవలసిన సమస్యలను క్రింది విధంగా విభజించవచ్చు.

ఎ) గ్రామంలో అందుబాటులో ఉన్న వసతులను, వనరులను ఉపయోగించుకొని గ్రామస్తులు తామే సమస్యలను పరిష్కరించుకోవచ్చు.

బి) గ్రామాలలో రహదారుల నిర్మాణము, మురికి నీటి కాలువల అభివృద్ధి మొదలైన వాటిని సహకార సంఘాల సహాయంతో కొనసాగించవచ్చు.

సి) పాఠశాల నిర్మాణము మొక్కలను సంరక్షించడానికి, ఉపయోగించే పరికరాలు, ఎరువుల సరఫరా మొదలైన పెద్దకార్యాలను ప్రజల సహకారంతో చేపట్టవచ్చు.

4) సమస్యలను పరిష్కరించే మార్గాలను కనుగొనుట (Finding Solutions to Problems):

విస్తరణాధికారి, గ్రామ సేవకులు గ్రామస్తులకు అడుగడుగున చేయవలసిన కార్యక్రమాన్ని గురించి చెప్పవలెను. గ్రామస్తులు కొత్త విషయాలను వివరంగా తెలుసుకోవడం అవసరము. దీనికిసరిపడు బోధనా పద్ధతులను వాడవలెను.

5) సమస్యలు - వాటి ప్రాధాన్యతాక్రమము (Selecting Problems to tackled):

గ్రామస్తులు సాంఘిక, ఆర్థిక పరిస్థితులను అనుసరించి సమస్యా పరిష్కార మార్గాన్ని గుర్తించవలెను. గ్రామ ప్రజల దృష్టిలో ఎంత వరకు ఫలితాన్ని పొందింది పునర్విమర్శించుకోవలెను. ఏ ప్రణాళిక పూర్తిగా అమలు జరిగింది, ఏది అమలు జరగలేదో తెలుసుకోవడంవల్ల ప్రణాళికను చాలా జాగ్రత్తగా సరయిన పద్ధతిలో అమలు పరచి సమస్యలను సులువుగా పరిష్కరించవచ్చును.

6) సమస్యల పరిష్కారము కొరకు కార్యక్రమ ప్రణాళిక - నిర్వహణ (Annual Plan of Work):

ఏర్పరచుకొన్న లక్ష్యాలను కార్యరూపేణ ఏ విధంగా సాధించడం అనేది నిర్ణయించవలెను. వాటిని నెరవేర్చడానికి ప్రత్యక్ష నిదర్శన ప్రయోగాలు, చర్చలు, సమావేశాలు, విస్తరణ కార్యకర్తలు జరిపే కుటుంబ సమావేశాలు మొదలైన పద్ధతులు & సహకార సంఘాలు, పాఠశాలలు, యువజన సంఘాలు, మొదలైన సంస్థలు సహాయపడుతాయి. వీటి సహకారంతో ప్రణాళికను అతి సులభమైన విధంగా తయారు చేసుకొనవలెను. ప్రతి నెల చేయవలసిన కార్యకమమును ఒక పట్టికలో తయారు చేసుకొని ఉంచుకొనవలెను. సంవత్సరిక ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను త్రైమాసిక లక్ష్యాలుగా విభజించుకోవలెను.

తక్షణం సాధించవలసిన లక్ష్యాలను మొదట నిర్ణయించి వాటిపైన ఆధారపడే ప్రణాళిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవలెను. కొన్ని సందర్భాలలో ప్రతినెల సాధించే కొన్ని లక్ష్యాలను రూపొందించవలెను. ఇందువల్ల లక్ష్యసాధనలో అందరూ నిమగ్నమవుటయే కాక అప్పు డప్పుడు పునర్విమర్శ చేసుకొని అవసరమైతే కొన్ని సర్దుబాట్లు చేసుకోవడానికి వీలవుతుంది.

7) ప్రణాళికను అమలు చేయుట. Carrying out the Plan):

ప్రణాళికను అమలు పరచే విధానంపై ప్రణాళిక విజయం లేదా ఫలితం ఆధారపడి ఉంటుంది. మంచి ఎరువుల సరఫరా, పరికరాలు, విత్తనము, ధన సహాయము, శ్రవణ దృశ్య పరికరాలు, గ్రంథాలు మొదలగునవి సమయానుకూలంగా అందుబాటులో ఉండునట్లు చూడవలెను. శిక్షణా కేంద్రాలను నెలకొల్పడం చాలా అవసరం.

చేయువలసిన కార్యక్రమాన్ని గ్రామస్తులతో చర్చించడం వలన అనుమానాలు తొలగిపోయి కార్యక్రమము నిర్విఘ్నముగా కొనసాగబడుతుంది. గ్రామంలో ముఖ్యులుకు, వ్యవసాయ దారులకు, పంచాయితీ సభ్యులకు మొదలగు వారికి గోష్టి ఏర్పాటు చేసి చేయువలసిన కార్యక్రమాన్ని శిక్షణ ఇవ్వడం అవసరం.

**8)** నిరంతర తనిఖీ మరియు ఫలితాల మూల్యంకనము (Continnuous Checking and Evaluation of Results):

ప్రతి కార్యక్రమ ప్రణాళిక రికార్డు చేయడం అవసరం. రికార్డు వలన మూల్యంకనము సులభంగా చేయువచ్చు. మూల్యంకనము ప్రభుత్వోద్యోగుల, పంచాయితీ సభ్యుల మరియు గ్రామస్తుల సహాయంతో చేయువలెను. ముందు ముందు కార్యక్రమము ఈ నిర్ణయం పైన ఆధారపడి ఉంటుంది. మూల్యంకనము సరైన విధంగా జరిపినపుడే అది కార్యక్రమం చక్కగా పని చేయడానికి సహాయపడుతుంది. మూల లక్ష్యాలతో కార్యక్రమాన్ని పోల్చి చూడడానికి రికార్డు తోడ్పడుతుంది.

**9)** లక్ష్యాన్ని సాధించుటకు జరిగిన అభివృద్ధి యొక్క పునరావలోకనం (Review of Process and Projection of Plans):

అభివృద్ధి చెందినంత మాత్రాన కార్యక్రమం సఫలమైందని అనుకో కూడదు. శక్తి వంతమైన కార్యక్రమాన్ని నెరవేర్చడానికి అభివృద్ధి ఒక పరికరం వంటిది. శక్తిని వెచ్చించి తయారు చేసిన కార్యక్రమ నియోజనను గ్రామంలో ఏ విధంగా నిర్వహించవల్సింది అని పునరావలోకనం చేసి తెలుసుకోవచ్చును.

## అధ్యాయము - 8

### మూల్యాంకనము (Evaluation)

(Meaning, Elements, Degrees and Importance of Evalution in Extension)

అర్థము (Meaning): స్థూలంగా ఏదైనా ఒక పని / వస్తువు యొక్క విలువను నిర్ణయించడమే మూల్యాంకనము.

**అధికారిక మూల్యాంకనము (Formal Evaluation):**

ఏదైనా ఒక పని / వస్తువు యొక్క ఉపయోగము, విలువ మరియు అర్థాన్ని నిర్ణయించే ప్రక్రియ తో కూడిన అభిప్రాయాన్ని ఏర్పరిచే విధానము. త్వరపడి తుది నిర్ణయం తీసుకోకుండా ప్రభావంతమైన నిర్ణయం తీసుకోవడమే దీని ముఖ్య ఉపయోగము.

**విస్తరణ మూల్యాంకనము (Extension Evaluation):**

విస్తరణ విద్యా ప్రయత్నం ద్వారా మనం కోరుకున్న ప్రవర్తనా మార్పులు ఏ మేరకు జరిగాయో లేదా జరుగుచున్నాయో నిర్ణయించే ప్రక్రియను "విస్తరణ మూల్యాంకనము" అందురు.

**మూల్యాంకనము యొక్క ముఖ్యమైన మూలకాలు (Elements of Evaluation):**

1. పరిశీలనలు లేదా విషయ సేకరణ
2. పరిశీలనలకు కొన్ని ప్రామాణికాలు లేదా పద్ధతులను ఆపాదించుట.
3. చివరగా ఒక అంతిమ నిర్ణయానికి రావటం, కొన్ని నిర్ణయాలు తీసుకోవడం (లేదా) నిర్ణయించడం.

**మూల్యాంకన స్థాయిలు (Degrees of Evaluation):**

| ప్రతి దినము సాదారణంగా చేసే మూల్యాంకనము | స్వతహాగా సరిచూసుకొనే మూల్యాంకనము | తమంతటతామే మూల్యాంకనము చేయుడం | విస్తరణ చదువులు | శాస్త్రియ పరిశోధన |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| అనధికారకంగా (In-formal) | | | అధికారికంగా (Formal) | |

**1) ప్రతిదినం సాధారణంగా చేసే మూల్యాంకనము (Casual Every day Evaluation):**

మనం ప్రతి దినము విలువైన నిర్ణయాలు తీసుకుంటాం. సరళమైన పరిశీనలు ప్రతి విషయంలోను అవసరము. నిజంగా ఉన్నదానికి, మనం చూచి ఉన్నది అనుకొనేదానికి మద్య తేడాను గుర్తించడం చాలా అవసరం.

**అవధులు (Limitations):**

1. ప్రామాణిక కొలమానాలకు బదులు వ్యక్తిగత ఆలోచనలు ఉపయోగించడం.
2. తార్కికంగా ఆలోచించలేక పోవడం మరియు వ్యక్తిగత పక్షపాతం నివారించలేక పోవడం.
3. నిర్ణయాలు తీసుకోవడానికి ఒక క్రమబద్ధమైన ప్రణాళిక లేక పోవడం.
4. పూర్తి సమాచారము లేక పోవుట.

**2. స్వతహాగా సరిచూసుకొనే మూల్యాంకనము** (Self Checking Evaluations) M

మూల్యాంకన ముఖ్య సూత్రాలను ఆపాదించడానికి గట్టి ప్రయత్నం చేయడం. ఉదాహరణకు సాధారణ పరిశీలనల తనిఖీ, ఇతరులలో మాట్లాడడం, ఇతరుల నిర్ణయాలను తీసుకోవడం మొదలైనవి.

**3. తమంతట తామే మూల్యాంకనము చేయడం** (Do-it-yourself Evaluations):

ఇందులో జాగ్రత్తగా ప్రణాళికను తయారు చేయడం, మూల్యాంకన మూల సూత్రాలు ఆపాదించడం అనునవి ఒక క్రమ పద్ధతిలో చేపడతారు. వీటికి సర్వేలు (లేదా) స్కోర్ కార్డులు అవసరమవుతాయి.

**4. విస్తరణ చదువులు** (Extenxsion Studies):

చాలా సంక్లిష్టం. శాస్త్రీయ విధానాన్ని ఎక్కువగా అవలంభిస్తారు.

**5. శాస్త్రీయ పరిశోధన** (Scientific Research):

కారణం మరియు ప్రతిస్పందన సంబంధాలను నిర్ణయించడం కొరకు పరిశోధనలను శాస్త్రీయంగా వినియోగించడం. ఈ పరిశోధనలు ఈ క్రింది విధంగా వుండాలి.

- ఎ) వాస్తవికమైనవి లేదా చట్టబద్ధమైనవి: "దేనినైతే కొలవాలను కొంటున్నారో దానినే కొలచు".
- బి) విశ్లేషణా పూర్వమైనవి: వివిధ కారకాల మధ్యసంబంధాలను విశ్లేషించడం.
- సి) నమ్మదిగినవి: సమూహం యొక్క నమూనా ప్రతినిధి; ఫలితాలలో మార్పులు లేకపోవడం.
- డి) లక్ష్యము: పక్షపాతం లేకుండుట - ఇతరులు కూడా అవే ఫలితాలను పొందుట.
- ఇ) నిష్పాక్షికమైనవి: ఇష్టపూర్వకం మరియు విచారణా దృక్పథం.

**వ్యవసాయ విస్తరణలో మూల్యాంకనము యొక్క ప్రాముఖ్యత** (Importance of Evaluation in Agricultural Extension):

1. ముఖ్య ఆశయాలు మరియు నిర్దిష్ఠమైన లక్ష్యాలు ఏ స్థాయి వరకు సాధించబడినాయో నిర్ధారించుటలో విస్తరణ మూల్యాంకనము ఉపయోగడుతుంది.
2. పని నాణ్యతను పెంపొందించుటకు మరియు పనిని కొనసాగించుటకు వీలయ్యే మార్గదర్శకత్వమును ఇవ్వగల నిర్ణీత కాలావధి పరీక్షలను రూపొందించుటలో విస్తరణ మూల్యాంకనము తోడ్పడుతుంది.
3. విస్తరణ భోధనా పద్ధతుల మీద ఒక అదుపు (Check) ఉంచడానికి విస్తరణ మూల్యాంకనము తోడ్పడుతుంది.
4. విస్తరణ కార్యాచరణ ప్రణాళికా రచనకు అవసరమయ్యే సమాచారాన్ని అందుబాటులో ఉంచుకొనుటలో ఉపయోగపడును.
5. ప్రణాళికా విలువకు సంబంధించిన లక్ష్యాన్ని ఏర్పరచడం ద్వారా ప్రణాళికా మార్పులకు ఒక ఆధారాన్ని ఏర్పరుస్తుంది.
6. నాయకులకు మరియు సహకరించిన వారికి సాధించిన పనిని అర్థం చేసుకొనుటలో విస్తరణ మూల్యాంకనం తోడ్పడుతుంది.
7. ఏ ప్రణాళికలో నైనా బలమైన లేదా బలహీనమైన అంశాలను గుర్తించడంలో తోడ్పడుతుంది.
8. ప్రణాళికా పరిపాలనా విధానాలను మరియు వ్యవస్థ యొక్క ఫలితాలను ధృవీకరిస్తుంది.
9. ఒక నిర్దిష్ఠ ప్రమాణాన్ని (Bench Mark) స్థాపించుటలో తోడ్పడుతుంది.
10. మనతో కలసి పని చేసిన ప్రజలకు సంబంధించిన సమాచారాన్నిస్తుంది.

## అధ్యాయము - 9

<u>సమాజ అధ్యయన శాస్త్రము మరియు గ్రామీణ - సమాజ అధ్యయన శాస్త్రము</u> (Sociology and Rural Sociology)

(Importance of Rural Sociology in Extension Education, Characteristics of Indian Rural Society, Differences between Rural and Urban Community)

Sociology అను పదము 'Socius' (అనగా Companion) మరియు Logos (అనగా Speech or Reasoning) అను గ్రీకు పదముల నుండి ఉద్భవించినది. ఈ పదమును సమాజ అధ్యయన శాస్త్ర పితామహునిగా వ్యవహరింపబడే Auguste Comte మొదటిసారిగా ప్రవేశ పెట్టారు.

<u>సమాజ అధ్యయన శాస్త్రము</u> (Sociology):

సమాజమును గురించి అధ్యయనము చేయు శాస్త్రమును సమాజ అధ్యయన శాస్త్రము అంటారు.

<u>గ్రామీణ సమాజ అధ్యయన శాస్త్రము</u> (Rural Sociology):

గ్రామీణ వాతావరణంలో నివసించు ప్రజల జీవన విధానమును గురించి క్రమ పద్ధతిలో అధ్యయనము చేసి, గ్రామీణ ప్రజల స్థితి గతులు, ధోరణులు మరియు వారి అభివృద్ధికి దోహదపడు సూత్రాలను రూపొందించు శాస్త్రమును గ్రామీణ సమాజ అధ్యయన శాస్త్రము అంటారు.

<u>విస్తరణ విద్యలో గ్రామీణ సమాజ అధ్యయన శాస్త్ర ప్రాముఖ్యత</u> (Importance of Rural Sociology in Extension Education):

1. సమాజాభివృద్ధి మరియు గ్రామీణాభివృద్ధి కార్యాచరణలలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో సాంఘిక పరమైన మార్పులు తెచ్చుటకు గట్టి ప్రయత్నాలు జరుగుతుంటాయి. ఈ మార్పులు మనము ప్రజా సంబంధాలతో కూడిన నిర్మాణములలో తీసుకురావాలి. కాబట్టి గ్రామీణ సమాజ అధ్యయన శాస్త్రము చదువ వలసిన అవసరం ఎంతైనా ఉంది.
2. విస్తరణ కార్యకర్త మార్పుకు ప్రతినిధి. ఈ కార్యకర్త గ్రామీణ సంస్కృతిలో మార్పులు తీసుకురావలెను. కావున అతను తను ఏ సంస్కృతిలో మార్పు తీసుకురావాలో ఆ సంస్కృతి గురించిన అవగాహన కలిగి ఉండుటకు గ్రామీణ సమాజ అధ్యయన శాస్త్రము తోడ్పడుతుంది.
3. భిన్న సంస్కృతుల సమ్మేళనం గల సమాజాలలో పనిచేయు విస్తరణ కార్యకర్తలో 'ఎథ్నో సెంట్రిక్' (Ethno-Centric) ధోరణి ఏర్పడితే ఆ విస్తరణ ఫలప్రదమగుట కష్టము. గ్రామీణ సమాజ శాస్త్ర అధ్యయనము ఈ సమస్యను అధిగమించుటకు తోడ్పడుతుంది.
4. గ్రామీణ సమాజములో పని చేసేటప్పుడు విస్తరణ కార్యకర్త "పాతుకు పోయిన అధికార శ్రేణీ క్రమము" ను పాటించక పోయినట్లయితే, ఆ పనులు సక్రమంగా పూర్తి కావు. గ్రామీణ సమాజ అధ్యయన శాస్త్రము పై సమస్యను అధిగమించుటకు తోడ్పడుతుంది.
5. వ్యవసాయ సమాజాలలో ఆశించిన మార్పులు తీసుకొని రావడానికి వ్యక్తి, కుటుంబ, సమూహ మరియు సమాజ "ప్రాధాన్యతా పద్ధతి" ని గుర్తెరిగి వ్యవహరించుటలో గ్రామీణ సమాజ అధ్యయన శాస్త్రము తోడ్పడు తుంది.

భారత దేశ గ్రామీణ సమాజ విశిష్ట లక్షణములు (Characteristics of Indian Rural Society):

1) గ్రామీణ సమాజంలో గ్రామము అనునది ఒక భాగము. గ్రామంలో నివసించు ప్రజలు వారి కులము మరియు సమాజ ఆచారాలకు లోబడి కలసి మెలసి సహజీవనము సాగిస్తారు. గ్రామీణ సమాజంలో కులము అనునది ఒక ప్రాధాన్యత కల్గిన అంశము. అది గ్రామీణుల మధ్య సామాజిక మరియు ఆర్థిక సంబంధాలను నిర్దేశిస్తుంది. సాంప్రదాయిక కులవృత్తులు సర్వసాధారణము మరియు ఆర్థిక కార్యక్రమాలకే కాకుండ సమాజంలో మత విశ్వాసంతో కూడిన కార్యక్రమాలకు గూడా వివిధ కులముల మధ్య సహకారం అవసరం. చిన్న గ్రామాలతో పోల్చినప్పుడు పెద్ద గ్రామాలు అధిక జనాభా కలిగి ఉండి, అన్ని రకముల వృత్తిపరమైన కులవృత్తులు ఉంటూ, అందరూ కలసి ఏకీకృతంగా వుండి ఆర్థిక స్వావలంబన కలిగి మరియు మత పరమైన జీవనం సాగిస్తారు.

2) గ్రామము అనునది ఒక సామాజిక మరియు సాంస్కృతిక విభాగము. భారత దేశమంతా ఒకే విధమైన విలువలతో కూడిన వ్యవస్థ. భారత దేశ గ్రామీణ ప్రాంతంలో సమస్యలన్నీ సర్వ సాధారణంగా ఒకే రకంగా ఉంటాయి.

3) గ్రామము యొక్క లక్షణాలు మరియు నిర్మాణము ఆ గ్రామంలో నివసించు ప్రజల జాతి, భాష, మతము మరియు కులములపై ఆధారపడి వుంటాయి. కొన్ని గ్రామాలు లేదా కుగ్రామాలలో ఒకే కులము వారు నివసించు చుంటారు.

ఉదాః అగ్రహారము (బ్రాహ్మణులు), హరిజన వాడలు

ఒకే గ్రామములో వివిధ కులముల వారు నివసిస్తున్నప్పటికి వారు సహజముగా అదే గ్రామంలోని వివిధ ప్రదేశాలలో నివసిస్తూవుంటారు. వివిధ కులాల మధ్య అంతరాలు గమనించవచ్చు. వివిధ మతాల ప్రజలు వారి వారి మతాలకు సంబంధించిన భాషలను మాట్లాడుతారు.

4) గ్రామీణ ప్రాంతాలలో నివసించు స్త్రీలకు వారి జీవన సరళిలో పురుషునితో సమానమైన హక్కులుండవు. 'పరదా' ధరించడమన్నది కొన్ని మతాలకు సంబంధించిన ఆచారాల వలననే అని గమనించవచ్చును.

5) గ్రామీణ భారత దేశము ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడివుంది. భూమిని కలిగి ఉండడమనేది సమాజంలో గౌరవమును ఇవ్వడమే గాకుండ ఆర్థికంగా కూడా పెద్ద ప్రయోజనము. చాలా గ్రామాలలో భూమిని కొన్ని కులాలు లేదా కొన్ని కుటుంబాలు లేదా భూస్వాములే కలిగి వుంటారు.

6) ప్రతి గ్రామము దాని సొంత వ్యవస్థ, సొంత అధికారాలు మరియు అనుమతులు కలిగి వుంటుంది. పంచాయితీ రాజ్ చట్టము ప్రకారము ప్రతి గ్రామము స్థానిక చట్టాల ప్రకారం పరిపాలనా వ్యవస్థను కలిగి వుంటుంది.

7) సాంఘిక ఏర్పాటు ఒక గ్రామము యొక్క స్వభావాన్ని తెలియపరుస్తుంది. ఆధునిక రవాణా మరియు సమాచార అందుబాటు ఒక గ్రామము యొక్క స్వరూపాన్ని మార్పు చేస్తాయి.

8) గ్రామ పరిష్కారాలను సాదారణంగా ఆ గ్రామ (లేదా) ఆ ప్రాంత ఆచారాలు నియంత్రిస్తాయి. గ్రామ స్వరూపము, అందులో నివసించు వారి భాష, వేషము మరియు పద్ధతులు ఆ ప్రాంతపు సంస్కృతిపై ఆధారపడి వుంటాయి. కొన్ని గ్రామాలు ఉదారత్వము, ఆదరణ మరియు నిజాయితీ కలిగి వుంటే, కొన్ని గ్రామాలు నిరాదరణ మరియు అవినీతిని కలిగి వుంటాయి. కొన్ని గ్రామాలలో సహకారం ఉంటే మరికొన్ని గ్రామాలలో కక్ష్యలు వుంటాయి.

ౖగామీణ మరియు పట్టణ సమాజాల మధ్య వ్యత్యాసాలు (Differences between Rural and Urban Community):

| ౖగామీణ సమాజము | పట్టణ సమాజము |
|---|---|
| 1. ఇక్కడ జీవన విధానము ప్రకృతి తో దగ్గర సంబంధము కలిగి వుంటుంది. | 1. ఇక్కడ జీవన విధానము కృత్రిమంగా, ప్రకృతికి దూరంగా సంక్లిష్ట ంగా వుంటుంది. |
| 2. జన సాంద్రత తక్కువ. | 2. జన సాంద్రత ఎక్కువ. |
| 3. జాతులు మరియు మానసిక లక్షణాలలో ఏకరూపకత వుంటుంది. | 3. గ్రామ సమాజంతో పోల్చినప్పుడు భిన్నత్వం ఎక్కువగా వుంటుంది. |
| 4. దైవ సంబంధమైన సంస్కృతి. | 4. ఇక్కడ లౌకిక సంస్కృతి. |
| 5. సాంఘిక సంబంధాలు తక్కువగా వుంటాయి. ప్రాథమికసంబంధాలు ప్రాముఖ్యతను కలిగి వుంటాయి. బంధుత్వాలు వ్యక్తిగతంగా చాలా కాలం నిలుస్తాయి. సంబంధాలలో నిరాడంబరత మరియు విధేయతలు కనిపిస్తాయి. | 5. సాంఘిక సంబంధాలు ఎక్కువగా ఉంటాయి. మాధ్యమిక సంబంధాలు ప్రాముఖ్యతను కలిగి వుంటాయి. బంధుత్వాలు వ్యక్తిగతం కావు. స్వల్పకాలం నిలుస్తాయి. సంబంధాలలో నిరాడంబరత మరియు విధేయతలు కనిపించవు. |
| 6. గ్రామీణ సాంఘిక జీవన విధానం నుండి సంస్థలు పుట్టుకొస్తాయి. | 6. ఇక్కడ చట్ట బద్ధమైన సంస్థలు ఎక్కువగా వుంటాయి. |
| 7. నేను, మనము అనే ఐక్యత ఎక్కువగా వుంటుంది. | 7. నేను, మనము అనే ఐక్యత తక్కువగా ఉంటుంది. |
| 8. సరళమైన ఒకే 'గ్రూపు' సమాజము. | 8. సంక్లిష్టమైన వివిధ 'గ్రూపుల' సమాజము. |
| 9. గ్రామీణ సాంఘిక జీవితం మార్పు లేకుండా స్థిరంగా వుంటుంది. | 9. పట్టణ జీవన విధానము త్వరిత గతిన మార్పు చెందుతూ ఉంటుంది. |
| 10. గ్రామీణ సమాజం ప్రాథమిక ంగా భూమిపై ఆధారపడి వుంటుంది. వ్యవసాయము ప్రధాన జీవనాధారము. | 10. పారిశ్రామీకరణ మరియు సాంకేతికత ప్రస్ఫుటంగా కన్పిస్తాయి. ప్రజలు దినకూలీపై (Daily wages) ఆధారపడి జీవిస్తారు. |
| 11. వ్యవసాయము చేయువారికి మరియు గ్రామంలో నివసించు ప్రజల పరిమాణం మధ్య పరస్పర సంబంధంఋణాత్మకంగా(Negative Correlation) వుంటుంది. | 11. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలు అధిక జనాభా కలిగి వుండును . |
| 12. గ్రామీణ ప్రాంతాలకు ప్రాణాధార మైన వృత్తులలో ఎక్కువ తరగతులుండవు. వారు వారికి కావలసిన ఆహారం, వసతి మరియు బట్టలు కొంత వరకు వారే తయారు చేసుకొనగలరు. | 12. పట్టణ ప్రాంతాల ప్రజలకు స్వయం సమృద్ధి వుండదు. సంక్లిష్ట మైన వృత్తి విభజన కనిపిస్తుంది. ప్రజలు వారి కనీస అవసరాల కొరకు ఎగుమతులు, దిగుమతులుపై ఆధారపడుతారు. |
| 13. సాంఘిక విభజన తక్కువ గానీ కులతత్వము ఎక్కువ. | 13. సాంఘిక విభజన ఎక్కువగా వుంటుంది. కులతత్వము తక్కువగా వుంటుంది. |
| 14. వృత్తి పరంగా, భూమి పరంగా సాంఘిక కదలికలు తక్కువ. గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణ ప్రాంతాలకు ఎక్కువ సంఖ్యలో ప్రజలు వలస పోతారు. | 14. సాంఘిక కదలికలు ఎక్కువ. పట్టణీకరణ మరియు కదలికలు పర స్పరము అనులోమాను పాతంలో వుంటాయి. ప్రమాదకర సంఘటనలు జరిగినపుడు మాత్రమే ప్రజలు పట్టణాల నుండి గ్రామాలకు వలస వస్తారు. |

## అధ్యాయము - 10

## గ్రామీణాభివృద్ధి (Rural Development)

(Meaning, Objective and Problems)

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అనేది ఎడతెరిపి లేకుండా నిరంతరం చేపట్టవలసిన ప్రక్రియ. స్వాతంత్ర్యము రాకమునుపు చాలా మంది సేవానిరతి గల గొప్ప వ్యక్తులు గ్రామ ప్రాంతాల అభివద్ధికి ప్రయోగములు జరపడము జరిగింది. అభివృద్ధి సాధించుటలో వారు కొంత మేరకు సఫలీకృతులు కాగలిగినా ఆ ఫలితాలు చెదురుమొదురుగా వున్న కొన్ని ప్రాంతాల వారికే పరిమితం కావడం జరిగింది. కావున గ్రామీణాభివృద్ధి 1970 తర్వాత ప్రాముఖ్యతను సంతరించుకున్నది. తదనుగుణంగా ఈ కార్యక్రమాలు పంచవర్ష ప్రణాళికల్లో చోటు చేసుకున్నాయి. అందులో వ్యవసాయానికి మరియు వ్యవసాయానుబంధ కార్యక్రమాలకు, గ్రామీణ పరిశ్రమలకు ప్రాముఖ్యత ఇవ్వబడింది.

**అర్థము** (Meaning): ప్రాథమికంగా 'అభివృద్ధి' అనగా నిగూఢమైన దానిని బయట పెట్టడం లెదా తెలియజేయడం. మానవ సంభందంగా మాట్లాడితే వారిలోని శక్తులను వెలికి తీయడం లెదా తెలియజేయడం.

గ్రామీణ ప్రజల యొక్క జీవన పరిస్థితుల అభివృద్ధి కార్యక్రమాన్ని గ్రామీణాభివృద్ధి అంటారు. వ్యవసాయం దాని అనుబంధ శాఖలు, గ్రామీణ మరియు కుటీర పరిశ్రమలు, మరియు చేనేత, సాంఘిక, ఆర్థిక వసతులు, సమాజసేవల మరియుమానవవనరుల అభివృద్ధే గ్రామీణాభివృద్ధి అంటారు. "గ్రామీణ ప్రజలలో ముఖ్యంగా పేద ప్రజల జీవన పరిస్థితులలో నిరంతరాయమైనఅభివృద్ధి సాధించే విధానమే గ్రామీణాభివృద్ధి"

**గ్రామీణాభివృద్ధి - నిర్వచనం** (Rural Development – Definition):

1. గ్రామ ప్రాంతాలలో పేద ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులను మెరుగు పరచే విధానాన్ని గ్రామీణాభివృద్ధి అంటారు.
2. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా లభ్యమయ్యే ప్రయోజనాలను గ్రామ ప్రాంతాల్లోని 'పేదలలో అతి పేదవారికి' అందచేయడమే గ్రామీణాభివృద్ధి అనబడుతుంది.

**గ్రామీణాభివృద్ధి - ఉద్దేశ్యాలు** (Rural Development – Objectives):

1. గ్రామాల్లోని శ్రామిక శక్తిని ఆర్థికాభివృద్ధి కొరకు ఒక్క త్రాటిపైకి తేవడం.
2. గ్రామీణ ప్రజలలోని సృజనాత్మక శక్తిని ప్రోగుచేయడం.
3. పట్టణ జనాభాను పల్లెల్లోకి తరలిస్తూ తద్వారా పల్లెలలోని వారిని పట్టణాల్లోకి వలస పోకుండా చేయడం.
4. అభివృద్ధి కార్యక్రమాలలో స్త్రీలను, యువకులను ఎక్కువగా పాల్గొనేటట్లు చేయడం.
5. అభివృద్ధిని పర్యావరణంతో మిళితం చేస్తూ గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం.
6. దేశంలో లభ్యమయ్యే మానవ వనరులను అన్ని రకాలుగా వృద్ధిచేయడం.

గ్రామీణాభివృద్ధిలో సమస్యలు (Problems in Rural Development):

1. గ్రామీణులలో ఎక్కువ మంది నిరక్షరాస్యులు. నిరూపణ ప్రయోగాలు, వైయుక్తిక మరియు సాముదాయక పద్ధతులు, శిక్షణా తరగతులు వంటి విస్తరణ భోధనా పద్ధతుల ద్వారా వారిని అభివృద్ధి పథం వైపు నడిపించుటకు ఎక్కువ మంది విస్తరణ కార్యకర్తలు అవసరము.
2. సామూహిక ప్రసార సాధనాలు (Mass Media) వంటి భావ వ్యక్తీకరణ మార్గాలు ఉండవు.
3. వ్యవసాయ దారులకు తగు శిక్షణ నివ్వడానికి అవసరమైన నిధులు మరియు సిబ్బంది తక్కువ.
4. పాత ధోరణులు మరియు పద్ధతులు అవలంబించే సంప్రదాయ గ్రామీణ సమాజము ఫలితాలను చూడనిదే "మార్పు" చెందుటకు ఇష్టపడదు.
5. నిరక్షరాస్యులైన సంప్రదాయ సమాజం నుండి నిజమైన నాయకత్వాన్ని రాబట్టుట కష్టము.
6. గ్రామీణులకు కొత్త విధానాలతో బోధించుటకు ప్రత్యేకమైన నైపుణ్యము కలిగిన విస్తరణ కార్యకర్తలు అవసరము. అటువంటి ప్రత్యేకతలు గల వారిని తయారు చేయుట కష్టము.
7. పరిస్థితులకు అనుగుణంగా వ్యక్తుల మరియు సమాజాల అవసరాలు మారుతూ ఉంటాయి.
8. వ్యవస్థాపరమైన అడ్డంకులు.
9. వ్యవస్థ యొక్క లక్ష్యాలు అస్పష్టంగా ఉండడం.

**for previous Agricet papers and grand tests plz visit our website**
**www.greencrossfoundation.in**
**for video classes of extension plz visit our youtube channel "greencross agri tutorials"**

## అధ్యాయము - 11
## గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం

[Participatory Rural Apprisal (PRA)]
(Meaning, Salient features, Principles and Techniques)

**అర్థము** (Meaning): గ్రామీణ ప్రజలు మరియు విస్తరణ కార్యకర్తల మధ్య పరస్పర అభ్యసనానికి దారితీసే పద్ధతుల సమ్మేళనమే PRA. PRA గ్రామీణ ప్రాంతాలలో, "Project Apprisal" లలోనె కాక, Project Cycle మొత్తంలోను మరియు శాస్త్రీయ పరిశోధనలలోను ఎక్కువగా వాడతారు.

నిర్వచనము (Definition):

ప్రజల యొక్క వాస్తవ జీవన స్థితిగతులను వ్యక్తీకరించుటకు మరియు విశ్లేషించుటకు, ఏమి చేయవలెనో నిర్ణయించుటకు, ఫలితాల పర్యవేక్షణకు మరియు మూల్యాంకనము చేయుటకు ప్రజలకు అవకాశము కల్గించే పద్ధతినే "గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం" (PRA) అంటారు.

గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం - ముఖ్య లక్షణాలు (PRA -Salient features)

1. త్రికోణ విధానం : (Triangulation): [Thels & Grady-1991]

వివిధ సమయాల్లో, వేర్వేరు పద్ధతుల (నాణ్యమైన పద్ధతుల) ద్వారా వచ్చిన దత్తాంశమును (Data) పోల్చుట మరియు సరిచూచుటను " ట్రయాంగులేషన్" అందురు. గణాంక నమూనా (Statistical replicability) కాకుండ, వివిధ రకాల సమాచారము, వివిధ రకాల కేంద్రాల నుంచి సేకరించుట వలన ఖచ్చితత్వమును సాధించవచ్చును. బృందము యొక్క నిర్మాణము, సమాచార కేంద్రాలు, పద్ధతుల సమ్మేళనములపై త్రికోణ విధానం చేస్తారు.

Fig.4




త్రికోణ విధాన - పద్ధతి

2. **బహుళ విభాగ బృందం** (Multidisciplinary-Team): PRA సభ్యులు ఒకరికొకరు సహకరించుకొంటూ లోతైన అంతర్దృష్టి కలిగి, సంపూర్ణ అవగాహనను కలిగి ఉండాలి. అందరు సభ్యులు PRA కు సంబంధించిన అన్ని విషయాల (అమరిక, దత్తాంశ సేకరణ మరియు విశ్లేషణ) లో పాల్గొనాలి. PRA టీమ్ లో మహిళలు మరియు అట్టడుగు వర్గాల ప్రజలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. PRA టీమ్ సభ్యులు ఒకరి నుంచి నేర్చుకొనే అవకాశం ఎల్లప్పుడూ ఉంటుంది.

3. **పద్ధతుల కలయిక** (Mix of Techniques): పరిశీలన, మౌఖిక పరీక్షలు, చర్చలు, చిత్రాలు వంటి వివిధ రకాల పద్ధతులను సందర్భానుగుణంగా PRA టీమ్ ఉపయోగిస్తుంది.

4. **పరిస్థితులకు అనుగుణంగా మరియు స్నేహపూర్వకంగా వుండుట** (Flexibility and Informality):ప్రణాళికలు మరియు పరిశోధనాత్మక పద్ధతులు పాక్షిక నిర్మాణం గలవి మరియు మార్పు చెందినవి. PRA లో క్షేత్ర స్థాయి పనులు ముందుకు వెళ్లే కొద్దీ అవి మార్పు చెందుతూ, పరిస్థితులకు అనుగుణంగా ఉంటూ మరియు క్రొత్తదనంతో ఉంటాయి.

5. **సమాజ భాగస్వామ్యం** (Involvement of the Community): PRA టీమ్ సమాజ సభ్యుల మీద దయతో, సభ్యుల జీవితాలను మరియు సమస్యలను సభ్యుల కళ్లతోనే చూచునట్లుగా ఉండాలి. ప్రణాళిక రచన, మ్యాపింగ్ మరియు విశ్లేషణలు సమాజ సభ్యులతో కలసి చేయాలి. సమాజంతో అంతర్గత సన్నిహితత్వం గల సభ్యులు దత్తాంశమును వివరించుటలో, అర్థము చేసుకొనుటలో మరియు విశ్లేషణలో తోడ్పడుదురు.

6. **కావలసిన సమాచారమును మాత్రమే పరిగణన లోకి తీసుకొనుట** (Optimal ignorance and appropriate imprecision) :అసలు ఉద్దేశ్యానికి సంబంధించని ఏ అనవసర విషయాన్నీ గానీ, అనవసర ఖచ్చితత్వము గానీ మరియు అవసరం లేకుండా ఎక్కువ సమాచారాన్ని సేకరించడం గానీ PRA టీమ్ చేయదు. ఏ PRA పద్ధతైనా అక్కడికక్కడే జరిగే విశ్లేషణ మీద ఆధారపడి నిర్ణయించబడుతుంది.

7. **తక్షణ విశ్లేషణ** (On the spot Analysis):

Fig:5




PRA పద్ధతి లోనే తుది విశ్లేషణ
(Final Analysis in PRA Method)

తక్షణ విశ్లేషణా పద్ధతి (On the spot analysis) (Thels and Grady, 1991) : క్షేత్రం (పొలం) లోనే అభ్యసనం జరుగుతుంది. సమాచార విశ్లేషణ కూడా క్షేత్రస్థాయి కార్యాచరణలో భాగమే. PRA టీమ్ పునఃపరిశీలనలు మరియు విశ్లేషణల మీద ఆధారపడి ఏ వైపునకు పురోగమించాలో నిర్ణయించుకొంటుంది.

గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం - మూల సూత్రాలు (PRA – Principles):

1. పాలు పంచుకోవడం (Participation): సమాజ భాగస్వామ్యం మీద PRA ఎక్కువగా ఆధారపడుతుంది. ఈ పద్ధతి స్థానిక ప్రజల భాగస్వామ్యంను పెంపొందిస్తుంది. స్థానిక ప్రజలు సమాచార ఆధారాలుగానే కాక సమాచార సమీకరణ మరియు విశ్లేషణలో భాగస్వామ్యులనుగా చేసే విధంగా PRA రూపొందించ బడుతుంది.

2. అనుకూలత (Flexibility): మనం ఎన్నుకొనే పద్ధతి లేదా పద్ధతులు PRA బృంద పరిమాణము మరియు నైపుణ్యము, అందుబాటులో వున్న వనరులు, పని యొక్క స్థానము మరియు రకము మీద ఆధారపడి ఉంటాయి.

3. టీమ్ వర్క్ (Team Work): విస్తరణ కార్యకర్త పాత్ర ప్రారంభకుడు మరియు సహాయకుడుగా మాత్రమే ఉన్నట్లయితే, ఆ గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం (PRA) స్థానిక ప్రజలచే బాగా నిర్వహించబడుతుంది. విస్తరణ కార్యకర్త PRA లో మహిళలు మరియు అణగారిన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉండేటట్లు చూడాలి.

4. కావలసిన సమాచారమును మాత్రమే పరిగణించుట(Optical Ignorance): అవసరమైన సూచనలు మరియు నిర్ణయాలు తీసుకునేందుకు అవసరమైన సమాచారాన్ని PRA కాలం మరియు ద్రవ్యము విషయంలో సమర్ధవంతంగా ఉండేలా సేకరిస్తుంది.

5. విశ్వసనీయత (Reliability) : నాణ్యతా స్వభావము మరియు నమూనా పరిమాణము వలన PRA ద్వారా వచ్చిన దత్తాంశము, గణాంకశాస్త్రి అధ్యయనమునకు ప్రతిసారీ ఉపయోగపడకపోవచ్చు. కానీ ప్రజల నుంచి సేకరించిన దత్తాంశం ద్వారా వచ్చిన సమాచారము నుంచి తీసుకొన్న తుది నిర్ణయాలు ఎక్కువ చలామణి మరియు నమ్మకం కలిగి ఉంటాయి.

6. ట్రయాంగులేషన్ (Triangulation): ఒక విధమైన సరిచూచు పద్ధతి. వివిధ పద్ధతులు, ఆధారాలు, విభాగాలు మరియు వివిధ రకాల సమాచారం అందించే వ్యక్తులు మరియు సరిచూచుకొనుటల (Cross-checking) వరుస అంచనాల ద్వారా సత్యమును పొందవచ్చు.

7. పక్షపాతం లేకుండుట (Offset biases): PRA బృందము పేద వారు, మహిళలు మరియు ఇతర ప్రతికూల పరిస్థితులలో ఉన్న వారికి ఎక్కువ ప్రాధాన్యాన్నిస్తుంది. ధనవంతులు మరియు బాగా చదువుకొన్న వ్యక్తులతో మాత్రమే మాట్లాడుటను ఎక్కువగా జరుగకుండా జాగ్రత్త వహిస్తుంది.

8. పరస్పర జ్ఞాన సముపార్జన (Reversal of Learning): సంఘటనా స్థలము లోనే ముఖాముఖిగా గ్రామీణ ప్రజలతో/ నుండి పరస్పరం నేర్చుకోవడం (మార్పిడి). ఈ అభ్యసనము (Learning) స్థానిక, భౌతిక, సాంకేతిక మరియు సామాజిక జ్ఞానము ద్వారా సంపాదించ బడినది.

గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం - పద్ధతులు (PRA – Techniques):

1. మ్యాపింగ్ టెక్నిక్ (Mapping Technique): మ్యాపులను, గ్రామీణుల సముదాయము భూమి మీద కర్రతో గానీ లేదా చాక్‌పీస్‌తో గాని లేదా పెద్ద పేపరు మీద గానీ వేస్తారు. ఈ పద్ధతి సమూహ పరిసర ప్రాంతాలలోని భౌతిక లక్షణాలనే కాకుండా సాంఘిక, ఆర్థిక పరిస్థితులను కూడా తెలియ చేస్తుంది. ఇందులో పాల్గొనే వ్యక్తులు ఆ సముదాయము గురించి ఏమనుకుంటున్నారో కూడా తెలియచేస్తుంది. ఈ మ్యాపు ను PRA బృందము తదుపరి చర్చలకొరకు ఉపయోగించుకుంటుంది. మన కార్యక్రమాలకు అనుగుణంగా వివిధ రకాల మ్యాపులను తయారు చేయవచ్చు.

(అ) సోషల్ మ్యాపింగ్ (Social Mapping): సోషల్ మ్యాపింగ్ అనేది సాంఘిక సమాచారం కలిగిన నివాస ప్రాంతానికి సంబంధించిన దృశ్యరూప ప్రతినిధి. ఈ మ్యాపు ఒక ప్రాంతం యొక్క హద్దులు, నివాస పద్ధతి, మౌలిక వసతులు, సాంఘిక, సాంస్కృతిక మరియు మత సంస్థల గురించిన సమాచారాన్నిస్తుంది. ఇలాంటి మ్యాపులను స్థానిక ప్రజల భాగస్వామ్యంతో మొదట నేలమీద గీసి, తరువాత తగిన గుర్తులు మరియు రంగులతో పేపరు మీద గీస్తారు. ఈ మ్యాపులను మొట్ట మొదటసారి సమాజంతో కలసి చర్చించేటపుడు వాడతారు. మ్యాపింగ్ అనునది స్థానికులలో ఉత్సాహాన్ని రేకెత్తించడమే కాకుండా వారిలో వుండే అనవసర భయాన్ని తొలగిస్తుంది.

ఆ) ట్రాన్సాక్ట్ వాక్ (Transact Walk): ఇది PRA టీమ్ గుర్తించిన ప్రాంతంలో నిర్మాణాత్మకమైన నడక. ఈ నడక ఆ ప్రాంతం బాగా తెలిసిన బృందంతో చేస్తారు. ఈ గ్రూపు నడకలో ఆ ప్రాంతం లోని అన్ని అంశాలను చూపుతూ, చర్చిస్తూ సహాయపడుతుంది. ఆ ప్రాంతం సోషల్ మ్యాప్ ముందే తయారు చేయబడి ఉంటే ఈ నడక ప్రభావవంతంగా ఉంటుంది. ఈ ట్రాన్సాక్ట్ వాక్ సోషల్ మ్యాప్ నిర్ధారణకు ఉపయోగపడుతుంది. అంతే కాక ఈ నడకలు కొన్ని ప్రధాన సమస్యలపై దృష్టి కేంద్రీకరించుటకు విస్తరణ అధికారికి సహాయపడుతాయి.

ఇ) వెన్ డయాగ్రం (Ven Diagram): ప్రజల జీవితాలలో వివిధ సంస్థలు పోషించే పాత్ర, వాటి పరస్పర సంబంధాలు, వాటి సాపేక్ష ప్రాధాన్యతలు అర్థం చేసుకోవడంలో వెన్‌డయాగ్రమ్స్ ఉపయోగపడతాయి. గుండ్రంగా కత్తిరించబడిన పేపర్లు విశ్లేషణ లో వాడుట వలన వీటిని 'చపాతి' డయాగ్రమ్స్ అని కూడా పిలుస్తారు. ప్రజలు తమ నిజ జీవితాలలో ఈ సంస్థలను ఎలా అర్థం చేసుకుంటున్నారో తెలుసుకోవడానికి ఈ మొత్తం ప్రక్రియ ఉపయోగపడుతుంది. ఈ పద్ధతి ఒకే గ్రూపులోని వ్యక్తులు చర్చలో ఉన్నప్పుడు ఎక్కువ ప్రభావవంతంగా

వుంటుంది. ఈ పద్ధతిలో ఒక విషయం పై ఎక్కువ చర్చ జరిగే అవకాశం వుంది. చర్చల్లో పాల్గొన్న వ్యక్తులే ఒక నిర్ణయానికి వచ్చేలా విస్తరణాధికారి సహాయపడాలి.

2. ర్యాంకింగ్ టెక్నిక్ (Ranking Technique):

గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనంలో సాధారణంగా 4 రకాల ర్యాంకింగ్ టెక్నిక్ లను ఉపయోగిస్తారు.

అ) ప్రాబ్లమ్ మరియు ప్రిఫరెన్స్ ర్యాంకింగ్ (Problem and Preference Ranking): ఈ పద్ధతిలో పాల్గొన్న వ్యక్తులను వారు ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పమంటారు. తరువాత ఈ సమస్యలను ప్రాధాన్యతా క్రమములో సూచించమంటారు.

ఆ) మ్యాట్రిక్స్ ర్యాంకింగ్ అండ్ స్కోరింగ్ (Matrix Ranking and Scoring): ఈ పద్ధతిలో మనము చేసుకున్న ఎంపికలను బహుళ ప్రమాణ పద్ధతి ద్వారా విశ్లేషణ చేయాలి.

ఇ) పెయిర్ వైజ్ ర్యాంకింగ్ (Pair-Wise Ranking): ఒక అంశంలో వుండే వివిధ ఎంపికలను, రెండింటిని కలిపి ఒక్కసారిగా మూల్యాంకనము చేయుడాన్ని పెయిర్ వైజ్ ర్యాంకింగ్ అంటారు.

ఈ) వెల్త్ ర్యాంకింగ్ (Wealth Ranking): సమాజంలో ఉండే వివిధ ఆర్థిక గ్రూపులను గుర్తించుట మరియు విశ్లేషించుటను 'వెల్త్ ర్యాంకింగ్' అంటారు. ప్రణాళికా సహాయము పొందే వ్యక్తుల యొక్క సామాజిక మరియు ఆర్థిక తరగతులు మరియు స్థానిక ప్రజల దృష్టిలో సంపద యొక్క చిహ్నాలు మరియు నిర్వచనాలను విస్తరణాధికారి అవగాహన చేసుకోవడంలో ఉపయోగపడుతుంది.

3. ట్రెండ్ అనాలిసిస్ (Trend Analaysis): ఇవి సాధారణంగా దృశ్య ఆధారిత పద్ధతులు. ఇవి మూడు రకాలు.

అ) సీజనల్ క్యాలెండర్స్ (Seasonal Calenders): కొన్ని సమస్యలు తిరిగి మరల మరలా వస్తూఉంటాయి. అటువంటి ఋతు ఆధారిత సమస్యలను విశ్లేషించడంలో ఈ పద్ధతి ఉపయోగపడుతుంది.

ఆ) టైం లైన్ (Time Line): ఎన్నుకోబడిన అంశాలు మరియు సూచికలు కాలానుగుణంగా ఎలా మార్పు చెందాయని ప్రజలు అనుకుంటున్నారో అర్థం చేసుకోవడానికి ఉపయోగ పడేప్రత్యేక పద్ధతిని 'టైం లైన్' అంటారు.

ఇ) డైయిలీ ఏక్టివిటీ చార్ట్ (Daily Activity Chart): సమాజంలో వుండే ప్రజల యొక్క దినచర్యలను రేఖా చిత్రం ద్వారా చూపించడాన్ని 'డైలీ య్యాక్టివిటీ చార్ట్' అంటారు. ఈ పద్ధతి సమాజంలో ఉండే వివిధ రకాల ప్రజల దిన చర్యలను పోల్చడానికి బాగా ఉపయోగపడుతుంది.

# అధ్యాయము - 12

## నాయకత్వము (Leadership)

(Meaning, Classification of Leaders, Characteristics of Leaders, Selection and Training of Leaders)

నాయకత్వము - అర్థము (Leadership - Meaning): Hepple అను శాస్త్రవేత్త ప్రకారము నాయకత్వము అనగా ఒకరు (లేదా) అంతకంటే ఎక్కువ మంది సమూహంగా పని చేయుట వలన వారి పాత్ర మరియు స్థోమత ఆ సమూహము యొక్క అవసరాలు తీర్చుటకు, ఒకరి ద్వారా ఒకరికి సహాయ సహకారాలు అందించుకొని ఉపయోగపడుటను నాయకత్వము అంటారు.

Hoffer and Gibson ప్రకారము ప్రత్యేకమైన లక్షణాలు కలిగిన సమూహాల మధ్య ఒకరికొకరు తోడ్పాటునందించి ఒక విషయము పై అవగాహన పెంపొందించుటకు ఉపయోగపడుటయే నాయకత్వము.

Rogers & Olemsted ప్రకారము నాయకత్వము అనగా ఒక పని (లేదా) కార్యాచరణ కొరకు సమూహంలో జీవించు ప్రజల మధ్య మంచి సంబంధ బాంధవ్యాలు ఏర్పరచి సహాయ సహకారాలతో వారు అనుకున్నది సాధించుటకు ఉపయోగపడేది.

నాయకుల విభజన (Classification of Leaders):

Whyte అను శాస్త్రవేత్త నాయకులను 4 రకాలుగా విభజించెను.

1. పని నిర్వహణకు సంబంధించిన నాయకులు (Operational Leaders).
2. చాలా మంది అభిమానం పొందిన నాయకత్వము (Popularity leadership).
3. రుజువులేకున్న నిజమని భావించి ప్రాతినిధ్యం వహించుట (Assumed Representative Type).
4. ప్రముఖమైన / ప్రజాదరణ గలిగిన సహజ సామర్థ్యం గల నాయకులు (Prominent /Talent).

1) పని నిర్వహణకు సంబంధించిన నాయకులు (Operational Leaders): సమూహంలో సభ్యత్వం ఉన్నా లేక పోయినా ఎవరైతే పని చేయడానికి ముందుకు వచ్చి ఉపక్రమిస్తారో వారిని పని నిర్వహణకు సంబంధించిన నాయకులు అందరు.

2. చాలా మంది అభిమానం పొందిన నాయకత్వము (Popularity leadership): ప్రజాదరణ పొందిన నాయకుడుగా ఎన్నుకోబడి ఆ సమూహంలో సభ్యత్వం ఉన్నా లేక పోయినా, అటువంటి నాయకుడు ఎన్నుకోబడిన స్థానంలో వుండి ఆ సమూహం కోసం ఏదైనా కొంచెం పని ప్రారంభించిన ఎడల వారు నాయకులు అనిపించుకొంటారు. వీరినే మెరిసే నాయకులు (లేదా) సాదారణ నాయకులు అంటారు.

3. రుజువు లేకున్న నిజమని భావించి ప్రాతినిధ్యం వహించుట (Assumed Representative Type):ఈ వ్యక్తి తనకు తాను ఒక సమూహ (గ్రూపు) ప్రతినిధి గా భావించి ఇతరనాయకులతో లేదా ఇంకొక ఉపసంఘంతో కలిసి పని చేయుటకు ముందుకు వస్తాడు. ఈ వ్యక్తి తన గ్రూపునకు నాయకుడు అయ్యి ఉండవచ్చు లేదా కాకపోవచ్చు.

4. ప్రముఖమైన / ప్రజాదరణ కలిగిన సహజ సామర్థ్యం కలనాయకులు (Prominent Talent): నిపుణత కలిగిన మరియు మేధోసంబంధిత నాయకులు ఉంటారు.

ఉదా:- చిత్రకారుడు, గాయకులు; వారు పని చేయు రంగంలో నైపుణ్యత కలిగి ఉండుట.

మరొక విభజన(Another Classification):

వృత్తి పరమైన మరియు ఏమీ తెలియని నాయకులు (Professional and Lay Leaders):

వృత్తిపరమైన నాయకులు (Professional Leaders): తాను పని చేయురంగములో ప్రత్యేకమైన శిక్షణను పొంది మరియు వారు చేయుపనికి ఫలితం పొందు వారినే వృత్తిపరమైన నాయకులు అంటారు.

ఉదా:- విస్తరణాధికారి, గ్రామ సేవిక.

ఏమి తెలియని నాయకులు (Lay Leaders): వృత్తిపరమైన ప్రత్యేక శిక్షణను పొంది ఉండవచ్చు (లేక) పొందకపోవచ్చు. కానీ వీరు చేయు పనికి ఫలితం ఉండదు. వీరు స్థానిక సముదాయాలలో తాత్కాలికముగా పనిచేయుదురు. వీరిని వాలంటీరు నాయకులు / స్థానిక నాయకులు / సహజనాయకులు అంటారు.

ఉదా:- గ్రామ సహాయకుడు, యూత్ క్లబ్ ప్రెసిడెంట్.

నాయకుల యొక్క అధునాతన విభజన (Modern Classification) M

ఆధునాతన పరిశోధనా ఫలితాలను మరియు ఉపయోగించే విధానాన్ని బట్టి నాయకులను మూడు విధాలుగా విభజించవచ్చు.

1 పూర్తిగా అదుపులో ఉంచుకొని నియమాలను ఖచ్చితముగా అమలు చేయునట్టి (లేదా) అపరిమిత అధికారాలు గల నాయకులు. (Autocratic Leaders),

2. ప్రజాస్వామ్య నాయకులు (Democratic Leaders)

3. అపరిమిత స్వాతంత్ర్యము కల నాయకులు (Laissez-faire Leaders).

1) అపరిమిత అధికారాలు గల నాయకులు (Autocratic Leaders):

ఇతను ఎవ్వరినీ నమ్మడు. ఇతని ఆలోచనా విధానం ఏ విధంగా ఉంటుందంటే ఇతని దగ్గర (లేదా) క్రింద పనిచేయువారు వారు చేయవలసిన పనిని చేయరని భావిస్తాడు. అదియును గాక ఉద్యోగి పనిచేసి నందులకు ఫలితం ఉంటుంది కాబట్టి వారు తప్పక పనిచేయవలెనని భావిస్తాడు. ఈ నాయకుడు ఉదారంగా ఉంటే, సహాయపడటానికి సిద్ధపడిన ఉద్యోగులను అతని పిల్లలుగా భావించి ఎంత చిన్న సమస్యలలోనైనా తమ వద్దకు రావలెనని ప్రోత్సహిస్తాడు.

2) ప్రజాస్వామ్య నాయకులు (Democratic leaders): ఈ నాయకుడు తను తీసుకొనుబోయే నిర్ణయాల గురించి, కార్యక్రమాలను గురించి సమూహ నాయకులతో చర్చిస్తాడు. ప్రతి సభ్యుడు కూడ పాలు పంచుకొనే విధంగా ప్రోత్సహిస్తాడు. ప్రతి సభ్యుడు కూడా తాను బాధ్యత తీసుకొంటే బాగుంటుంది అనే విధంగా ఇతడు పనిచేస్తాడు. ఇతను ఉద్యోగస్థుల స్థాయి, వారి మనోభావాలను తెలుసుకునుటకు ప్రయత్నిస్తాడు. ఇతను ఎవరినైనా విమర్శించాడు అంటే వారిని అలా అనాలనే ఉద్దేశ్యంతో గాక ఫలితాలను రాబట్టుకోవటానికి మాత్రమే విమర్శిస్తాడు.

3. అపరిమిత స్వాతంత్ర్యము కల నాయకులు (Laissez-faire Leaders): ఇతను పని చేయు వారిని ఒంటరిగా వదిలేస్తే పని త్వరగా పూర్తవుతుందని నమ్ముతాడు. ఇతని మీద ఇతనికి నమ్మకం వుండదు. వీలైతే నిర్ణయాలు తీసుకోవటం మానివేస్తాడు. అలాగే సమూహం నుండి వైదొలగటానికి ప్రయత్నిస్తాడు. ఇతను తరచుగా హేతువాది. ఈ నాయకత్వము వలన ఈ క్రింది దుష్ఫలితాలను చవి చూడవచ్చు.

1. సమూహంలో తక్కువ నైతిక స్థైర్యము మరియు ఉత్పత్తి సామర్థ్యము.
2. ఉద్యోగస్థులకు విశ్రాంతి ఉండదు మరియు వారికిచ్చే ప్రోత్సాహకాలు ఉండవు.
3. ఉద్యోగస్థులు ఉద్యోగ భద్రతే గొప్ప ప్రోత్సాహమని భావిస్తారు.
4. తరచుగా స్నేహ పూర్వకమైన (లేక) ధృఢమైన నిర్ణయాలతో సంబంధం లేనటువంటి వ్యక్తి పుట్టుకొస్తాడు.
5. పాలన, పర్యవేక్షణ మరియు సమన్వయ సమస్యలు రెట్టింపు అవుతాయి.

నాయకుల ఎన్నిక మరియు శిక్షణ (Selection and Training of Leaders):

నాయకుల ఎన్నిక (Selection of Leaders):

I. వృత్తి పరమైన నాయకుల ఎన్నిక (Selection of Professional Leaders): నాయకులను ఎన్నుకొనుట కొరకు పురాతన కాలం నుండి మరియు ఎక్కువ ప్రాచుర్యం లో వున్న పద్ధతి. ప్రాథమికంగా మౌఖిక పరీక్ష మరియు నేర్చిన విద్య యొక్కమరియు వృత్తి సంబంధమైన వాస్తవానుభవములను మూల్యాంకనము చేయడం ద్వారా నాయకులను ఎన్నుకొంటారు. మౌఖిక పరీక్షల ద్వారా ఆ వ్యక్తికి సంబంధించిన ఎక్కువ

సమాచారము పొందవచ్చును. ఈ పద్ధతి యొక్క ముఖ్య లోపము ఏమనగా తక్కువ సమయములో ఆ వ్యక్తి ఇచ్చే సమాధానముల మీద ఆ వ్యక్తి ఎన్నిక ఆధారపడి వుంటుంది. పరిశ్రమలలో మరియు యాజమాన్యములలో మౌఖిక పరీక్షలతో పాటుగా అభ్యర్థిని వివిధ రకాల పరీక్షల ద్వారా ఎన్నుకొంటారు. కొన్ని పరీక్షలు అతను చేయబోవు సంస్థలో సమస్యలు వచ్చినప్పుడు వాటిని అధిగమించటానికి గల శక్తిని అంచనావేసి ఎన్నుకోవడానికి ఉపయోగ పడును. ఈ రకమైన పరీక్షలు అతని యొక్క విద్యాసంబంధమైన శిక్షణ మరియు వాస్తవానుభవములను తెలియ పరుస్తాయి. మౌఖిక పరీక్ష ఒక్కటే గాకుండా మౌఖిక పరీక్షలతో బాటు వివిధ రకాల పరీక్షలు పెట్టి ఎన్నుకోవడం మంచి పద్ధతి. కొన్ని పరిస్థితులలో "సాధన" (Performance Tests) పరీక్షలను వృత్తిపరమైన నాయకులను ఎన్నుకొనుటకు ఉపయోగిస్తారు. 7 లేక 8 మందికి కలిపి ఒక అంశాన్ని ఇచ్చి దానిని చేయమనటము ఇందులో ఒక పద్ధతి. ఆ పరీక్షా సమయంలో నాయకులుగా ఎన్నుకోబడటానికి ఎవరి దగ్గర నాయకత్వ లక్షణాలు ఉన్నవో పరిశీలిస్తారు. నాయకుడిని ఆ గ్రూపు లోని వారే ఎన్నుకొంటారు. ఆ గ్రూపులోని వ్యక్తిని నాయకుడిగా నియమించి అతను ఆ గ్రూపులోని మిగిలిన వారిని ఎలా నడిపిస్తాడో పరిశీలించుట మరొక పద్ధతి. ఈ పద్ధతిలో వున్న అతి పెద్ద ప్రయోజనము నిత్య జీవన పరిస్థితులలో నాయకుడయ్యేందుకు అవసరమైన లక్షణాలు ఉన్నవా లేదా అని పరిశీలించడం.

II. ఏమీతెలియని నాయకుల ఎన్నిక (Selection of Lay Leaders):

1. సోషియోమెట్రి (Sociometry): విస్తరణాధికారి గ్రామమును సందర్శించి ఆ గ్రామములోని ప్రజలు వ్యవసాయము గురించిన సమాచారము మరియు ఇతర సమాచారముల కొరకు తరచుగా సంప్రదించు వ్యక్తిని గుర్తించి నాయకుడిగా ఎన్నుకొనుటయే ఈ పద్ధతి.

Fig6:




**సోషియో గ్రామ్**

2. <u>ఎలక్షన్ పద్ధతి</u> (Eelection Method: ఈ పద్ధతిలో గ్రూపు లోని సభ్యులు నాయకుడిని ఎన్నుకొంటారు. విస్తరణ కార్యకర్త గ్రూపులోని సభ్యులకు తగిన వ్యక్తిని ఎన్నుకొనుటలో సహాయపడతారు. తగిన వ్యక్తిని తగిన పనికి ఎన్నుకొనటంలో, సమస్య వచ్చినప్పుడు నాయకుడు చూపించవలసిన చొరవ మొదలగు లక్షణాలు వివరించడం ద్వారా విస్తరణ కార్యకర్త గ్రూపు సభ్యులకు సహాయపడతాడు. ఈ పద్ధతిని నాయకత్వపు శిక్షణ ఇచ్చునప్పుడు కూడా వాడుకుంటారు.

3. <u>చర్చా పద్ధతి</u> (Discussion Method): ఈ పద్ధతిలో వ్యక్తి యొక్క పరిపూర్ణ జ్ఞానము మరియు సామర్థ్యాన్ని గుర్తించి నాయకుడుగా ఎన్నుకుంటారు. చర్చా పద్ధతి నాయకుడికి ఉత్తేజాన్ని మరియు నమ్మకాన్నిచ్చి అతను నాయకుడుగా ఉద్భవించేందుకు దోహదపడుతుంది.

4. <u>వర్క్ షాపు పద్ధతి</u> (Work Shop Method): ఈ పద్ధతిలో పెద్ద గ్రూపును చిన్న గ్రూపులుగా విభజిస్తారు. కార్యక్రమ భాధ్యత మరియు నిర్ణయము చిన్న గ్రూపులపై ఆధారపడుతుంది. ప్రతి గ్రూపు నుండి ఒక నాయకుడు ఉద్భవిస్తాడు. కాలానుగుణంగా విస్తరణ కార్యకర్త బాధ్యతలను స్వీకరించుటలో ముందుండే వారిని గుర్తించి నాయకుడుగా ఎన్నుకొంటారు.

5. <u>గ్రూపు పరిశీలకుడు</u> (Group observer): ఈ పద్ధతిలో విస్తరణ కార్యకర్త గ్రూపు పనిచేస్తున్నపుడు ఏ సమయంలోనైనా పరిశీలించి నాయకుడ్ని గుర్తిస్తారు. ఈ పద్ధతి సమర్ధవంతంగా ఉండాలంటే గ్రూపునకు విస్తరణ కార్యకర్త పరిశీలిస్తున్నాడనే విషయము తెలియకూడదు.

6. <u>కీ - ఇన్‌ఫార్మెంట్స్</u> (KeyInformants): ఈ పద్ధతిలో ప్రజలను ఆ ప్రాంత నాయకుల పేర్లను సూచించ వలసినదిగా కోరుతారు. ఈ పద్ధతి వలన కాలము మరియు ధనమును వృధా కాకుండా చూడవచ్చు.

7. <u>సెల్ఫ్ డిసిగ్నేటింగ్ టెక్నిక్</u> (Self Designating Technique): ఈ పద్ధతిలో నాయకుడిగా ఎన్నుకోబోయే వ్యక్తిని వరుస ప్రశ్నలు అడిగి అతను నాయకుడిగా ఎన్నుకోబడేందుకు ఏ స్థాయిలో వున్నాడో అతని ద్వారానే తెలుసుకుంటారు.

నాయకుల శిక్షణ (Training of Leaders) : నాయకత్వము అనునది బోధించ గల మరియు నేర్చుకొనగలిగిన అంశము అనే భావనే నాయకుల శిక్షణకు దారి తీస్తుంది.

(A) వృత్తి పరమైన నాయకుల శిక్షణ (Training of Professional Leaders):

**1)** కళాశాల (లేదా) ఇతర సంస్థలలో బ్యాక్‌గ్రౌండ్ కోర్సులు (Background Courses in College or Other Institutions): వృత్తిపరమైన నాయకత్వము ఆశించు విద్యార్థికి విశాలమైన సాంఘిక పరిస్థితుల అవగాహన అవసరం కనుక అతను సాధారణ కళాశాల విద్యతో పాటు మనోవిజ్ఞాన శాస్త్రము మరియు సమాజ అధ్యయన శాస్త్రములలో ప్రవేశము తప్పని సరిగా కలిగి ఉండాలి.

**2)** ఇండక్షన్ ట్రైనింగు (Induction Training): శిక్షణ పొందిన మరియు అనుభవజ్ఞుడైన నాయకుని దగ్గర శిక్షణ పొందిన, క్రొత్త వృత్తిపరమైన నాయకుడు విజయవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగి ఉండే అవకాశం ఎక్కువ.

**3)** ఇన్ – సర్వీస్ ట్రైనింగు (In – Service Training): బ్యాక్ గ్రౌండ్ మరియు శిక్షణ సమయంలోని అనుభవాల అనంతరం, కొంతకాలం పనిచేసిన తర్వాత నాయకులలో కొంతమందిని ఒక్కసారిగా నిర్ణీత కాలావధులలో ఒక చోటకు చేర్చి, వారు ఎదుర్కొన్న సమస్యల మీద పరిశీలన మరియు వాటి పరిష్కార మార్గాలు అధ్యయనం చేయడం ద్వారా నాయకత్వ సామర్థ్యమును పెంపొందిస్తారు. ఈ విధమైన పరిస్థితులలోనే పని చేస్తున్న నాయకుల మధ్య సమాచార మార్పిడి అవకాశాన్ని ఈ శిక్షణా కార్యక్రమములు కల్గిస్తాయి. నిరంతరం మార్పుచెందే వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం ఉండే ఈ రోజులలో ఇన్ సర్వీస్ ట్రైనింగ్ ఎంతో ముఖ్యమైనది.

**(బి)** స్థానిక నాయకుల శిక్షణ (Training of Local (Lay) Leaders):

**1)** శిక్షణావశ్యకత. (Need for Training): ఒక ప్రాంతంలోని ప్రజలు ఒక వ్యక్తిని అతిగా నమ్మడం (లేదా) అనుసరించడంవల్ల ఆ వ్యక్తిని సహజ లేదా ముఖ్యమైన స్థానిక నాయకుడుగా గుర్తించే అవకాశం ఉంది. ఈ విధమైన నాయకులు ముఖ్యమైన నాయకత్వ లక్షణములు కలిగి ఉండకపోవచ్చు (లేదా) వారి జ్ఞానము మరియు అనుభవము సమకాలిక పరిస్థితులకు అనుగుణంగా ఉండక పోవచ్చు. కాబట్టి వారిని విస్తరణ కార్యాచరణలలో ఉపయోగించుకొనుటకు వారి సామర్థ్యము పెంపొందించేలా మరియు వారి నిగూఢ శక్తులను నాయకత్వ అభివృద్ధికి ఉపయోగపడేలా శిక్షణ ఇవ్వవలసి వుంటుంది.

# అధ్యాయము - 13

## అభివృద్ధి పథకములు (Developmental Programmes)

(Pre-Independence and Post-Independence)

మన దేశంలోని ప్రజల అభివృద్ధి ముఖ్యంగా పేద ప్రజల అభ్యున్నతికి స్వాతంత్ర్యానికి పూర్వము, తర్వాత కూడా చాలా ప్రయోగాలు జరిగినవి. ఈ కార్యక్రమాల వివరణ క్రింద ఇవ్వబడినది.

**స్వాతంత్ర్యము రాకముందు** (Pre-Independence):

1. శ్రీనికేతన్ ప్రాజెక్టు (Srinikethan Project)
2. సేవాగ్రామ్ ప్రయత్నాలు (Sevagram)
3. మార్తాండమ్ ప్రాజెక్టు (Marthandam Project)
4. గుర్గావ్ ప్రయోగం (Guragaon Experiment)

**1. శ్రీనికేతన్ ప్రాజెక్టు** (Srinikethan Project): శ్రీనికేతన్ ప్రాజెక్టు (లేక) శ్రీనికేతన్ ప్రయోగం (1914)ను గ్రామీణాభివృద్ధికి సంబంధించిన మొట్టమొదటి ప్రయత్నంగా పరిగణించవచ్చు. ఈ ప్రాజెక్టు పశ్చిమ బెంగాల్‌లోని శ్రీనికేతన్ లో రవీంద్రనాధ్ ఠాగూర్‌చే ప్రారంభించబడింది. ఆర్థిక మరియు సామాజిక పరిస్థితులను మెరుగుపరచడానికి అది ఉద్దేశించబడినది. అభివృద్ధి సాధించుటలో మొదట ప్రయత్నంగా మలేరియాను, కోతులను నిర్మూలించడం జరిగినది. తర్వాత వ్యవసాయంలో ఉత్తమ పద్ధతులు, మంచి జాతి పాడి ఆవులు మరియు కోళ్లు ప్రవేశ పెట్టబడెను.

చిన్నపిల్లలకు, పెద్దలకు కూడా విద్యా సౌకర్యములు ఏర్పాటు చేయబడెను. గ్రామ వాసులకు ప్రదర్శనల ద్వారా కొత్త వ్యవసాయ పనిముట్ల వాడకము నేర్పబడెను. కొన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాలు మంచి ఫలితాలను సాధించి ప్రజల ఆర్థిక స్థోమతను, జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయి. వివిధ అంశాల గురించి తెలిసిన వృత్తి పనివారు మరియు వాటిలో శిక్షణ పొందిన వారు లేక, ప్రభుత్వ పరంగా ఆశించిన సహకారము కొరవడినందు వలన ఈ ప్రయోగం చాలా కాలం మనలేదు.

**2. సేవాగ్రామ్ ప్రయత్నాలు** (Sevagram):

1921 లో గాంధీజీ గ్రామీణ వికాసం కొరకు మహారాష్ట్రలోని వార్దా జిల్లాలోని సేవాగ్రామ్ అనే చోట ప్రయత్నాలు ప్రారంభించారు. వ్యవసాయ పరంగా సేంద్రీయ ఎరువుల వాడకాన్ని, పశుసంపద విషయంలో సంకర జాతుల ఉత్పత్తి కార్యక్రమాలను చేపట్టారు. పిల్లలకు, పెద్దలకు "నయాతాలిమ్" అనే విద్యా విధానాన్ని కూడ ప్రవేశపెట్టడం జరిగింది. గ్రామ పరిపాలనా యంత్రాంగంలో మార్పులు చేస్తూ గ్రామీణ జన జీవనములోని ప్రతి అంశంలోనూ క్రొత్త మార్పులకు దోహదం చేశారు.

3. మార్తాండమ్ ప్రాజెక్టు (1921) (Marthandam Project): డా. స్పెన్సర్ హచ్ ఈ ప్రాజెక్టును కేరళలోని వ్యాపారానికి ప్రసిద్ధిగాంచిన మార్తాండమ్ అనే ఊర్లో ప్రారంభించెను. దీనికి ముందు అక్కడి 4 గ్రామాల్లోని ప్రజలు పేదవారుగాను, భూమి వ్యవసాయానికి అనువుగా లేకుండా బీటలు వారి, కుటీర పరిశ్రమలు తక్కువగాను, నాణ్యత లేని ఉత్పత్తులు, తక్కువ కూలీలు, నీటి ఎద్దడి, ఋణగ్రస్థత మొదలగు వాటితో బాధపడుతుండిరి.

ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యాలు :

1. ప్రజలచే రూపొందించబడిన కార్యక్రమాలను గ్రామ పునర్నిర్మాణము కొరకు అమలు జరుపుట. ప్రజలు వారి లక్ష్యాలను సాధించుటకు విస్తరణ కార్యకర్తలు కేవలం సలహాదారులుగా వుంటారు.
2. ప్రజలు వారికి వారే సహాయం చేసుకొనుటకు సలహాలు ఇవ్వడం.
3. ఎక్కువ సహాయం కావలసిన వారు బీదవారు కావున వారికే ఎక్కువ లాభాలు చేకూర్చవలెను.
4. గ్రామాల అభివృద్ధికి ఒక సమగ్ర పథకాన్ని ఏర్పాటు చేయుట. ఇందులో కోళ్ల మరియు తేనెటీగల పెంపకం, కుటీర పరిశ్రమలైన చాపలల్లడం, బుట్టలల్లడం వంటి వాటిపై ఎక్కువ శ్రద్ధ చూపవలయును.
5. ప్రతి కార్యక్రమము సరళమైనదిగా ప్రజలు అనుసరించడానికి వీలైనదిగా వుండవలయును.
6. విస్తరణ సేవలో ఉపకార వేతనముతో పని చేసే వారిని గాని లేక ఏమీ తీసుకోకుండా పనిచేసే వారి యొక్క సేవలను గాని ఉపయోగించుకొనవలయును.
7. ప్రజలకు సేవచేసే కార్యకర్తలకు వివిధ అంశాలలో శిక్షణ ఇచ్చుట.

4 గుర్‌గావ్ ప్రయోగం (Guragaon Experiment): ఈ ప్రయోగం గుర్‌గావ్ జిల్లా డిప్యూటి కమీషనర్ అయిన ఎఫ్.ఎల్.బ్రౌన్‌చే పంజాబు రాష్ట్రము లోని గుర్‌గావ్ జిల్లాలో ప్రారంభించబడినది. ఆ జిల్లా లోని ప్రజల జీవనంలో మార్పులు తేవడానికి ఆయన గుర్‌గావ్ పథకాన్ని రూపొందించారు. ఏ కార్యక్రమము చేపట్టక ముందే గ్రామంలోని ప్రతి వ్యక్తి ఒక కీలకమైన వ్యక్తి అని, అతని అభ్యుదయానికి అతనే కారకుడు కావాలనే సూత్రాన్ని వ్యాప్తి చేయడం ఈ పథకపు ముఖ్య ఉద్దేశ్యము. ప్రభుత్వ సంస్థలు తమ కార్యక్రమాలను గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా రూపొందించాలని, వాటి ద్వారా ప్రజలకు సలహాలు మరియు సహాయం అందచేయాలనే ఆదేశాలు ఇవ్వబడెను. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన తీరు ఇలా ఉంది.

1. సంస్థాగతమైన పని: గ్రామాల్లో అభివృద్ధి సాధించే గైడ్ల కు శిక్షణ ఇచ్చేదానికి స్కూల్ ఆఫ్ రూరల్ ఎకానమీని ఏర్పాటు చేశారు. వారికి వ్యవసాయ, సహకార, ప్రజాభ్యుదయము, పారిశుద్ధ్యము మొదలగు రంగాలలో ఆ స్కూలుకు అనుబంధంగా వున్న వ్యవసాయ క్షేత్రములో శిక్షణ ఇచ్చారు. తర్వాత వారిని గ్రామ గైడ్లుగా నియామకం చేశారు.

2. గ్రామీణ పారిశుద్ధ్యము : కలరా, ప్లేగు మొదలగు ఉపద్రవాలు రాకుండా ఎరువు గోతులను త్రవ్వి వాటిలో చెత్త చెదారము వేసి జాగ్రత్త పడుట.

3) వ్యవసాయాభివృద్ధి : అధిక దిగుబడి నిచ్చు రకాల విత్తనాలను వాడుటకు, గుర్‌గావ్ అరక మరియు కొత్త పనిముట్లు వాడటానికి, పంటలు నాశనం చేసే క్రిములను, ఎలుకలను, కోతులను నిర్మూలించడానికి, రాత్రిపూట పొలాల్లో లాంతరును పెట్టి కీటకాలను పారద్రోలుటకు పథకములు ఏర్పాటు చేయబడెను. ప్రజల సహకారంతో చిన్న చిన్న భూకమతాలను ఏకబంధంగా చేయడం జరిగెను. పై కార్యక్రమాలు చేపట్టి హెక్టారుకు ఎక్కువ దిగుబడి సాధించడం ఈ ప్రయోగం యొక్క ముఖ్య ఉద్దేశ్యము.

4. విద్య : బడి పంతులు అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో అంటే వ్యవసాయం, సామాజిక (లేక) నైతిక మరియు ప్రజారోగ్య సంబంధమైన విషయాలలో గ్రామ ప్రజలకు సలహాదారుగా పనిచేయవలెనని ఆదేశాలివ్వబడినవి.

5. సహకారం : సహకారం గ్రామ పునరుద్ధరణకు గీటు రాయిగా భావించి ప్రతి ఒక్కరూ గ్రామ ఆర్థిక పునర్నిర్మాణానికి తమ పూర్తి సహకారాన్ని అందించవలెనని తెల్పబడింది.

6. సమాజ పరివర్తన : సమాజ సేవలో భాగంగా

1. బాల్య వివాహాలను రూపుమాపడం
2. బాలికలకు మిశ్రమ పాఠశాలల్లో విద్య బోధించడం
3. 'పర్దా' అనుకరణను తొలగించడం
4. శుభకార్యాలకు ఎక్కువ వెచ్చించడాన్ని తగ్గించడం
5. ఋణగ్రస్థతను లేకుండా చేయడం మొదలగు కార్యక్రమాలు చేపట్టిరి.

ఈ ప్రయోగం ద్వారా ప్రజలు మరియు ప్రభుత్వము గ్రామ పునర్నిర్మాణము విషయంలో జాగృతింపబడిరి.

స్వాతంత్ర్యము వచ్చిన తరువాత (Post-Independence):

1. ఫిర్కా (Firka)
2. ఏటావా ప్రాజెక్టు (Etawah Project)
3. నీలోఖేరి (Nilokheri)

ఫిర్కా(1946) (Firka);

1. మద్రాసు రాష్ట్రములో (1946) టంగుటూరు ప్రకాశం పంతులు గారి నాయకత్వములో ఈ పథకము మొదటి సారిగా ప్రవేశ పెట్టబడినది. ఈ పథకము గ్రామీణ జీవన సర్వతోముఖాభివృద్ధికి ఉద్దేశింపబడినది.
2. ఈ పథకము ద్వారా గ్రామీణులలో వారి సమస్యల మీద ఉత్తేజకరమైన ఆసక్తిని కల్గించి, వారిని "స్వయం సమృద్ధిగా మరియు స్వయం ఆధారితంగా" (Self sufficient & self reliant) తయారు చేస్తారు.
3. వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ పరిశ్రమలు, పారిశుద్ధ్యము, ఆరోగ్యము, నివాసగృహాలు, గ్రామీణ విద్య మరియు సాంస్కృతికాభివృద్ధి ఈ పథకము క్రింద ఉద్దేశించబడిన కార్యాచరణలు.
4. ఈ పథకము తొలుత 34 ఫిర్కాలలో ప్రారంభించబడి 1953వ సంవత్సరము చివరి నాటికి 108 ఫిర్కాలకు విస్తరించబడినది. ఇది తర్వాత సమాజాభివృద్ధి పథకములో విలీనం చేయబడినది.

ఎటావా ప్రాజెక్టు (Etawah Project):

ఆల్బర్ట్ మేయర్ సహాయ సహకారములతో 1948లో ఉత్తర ప్రదేశ్ లోని ఎటావా జిల్లాలో మొదట ఈ ప్రాజెక్టు 64 గ్రామాలలో ఏర్పాటు చేయబడి తరువాత 300 గ్రామాలకు విస్తరింపబడెను. తర్వాత ఈ కార్యక్రమము ఉత్తర ప్రదేశ్ లోని వేరే నాలుగు సెంటర్లలో చేపట్టబడెను. ఈ ప్రాజెక్టు నమూనాయే తర్వాత వేల గ్రామాల్లో వచ్చిన సమాజాభివృద్ధి మరియు జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలకు ఆదర్శ ప్రాయమయ్యెను.

ప్రత్యేక లక్షణాలు :

1. ప్రజల, ప్రభుత్వ, వివిధ స్వచ్ఛంద సంస్థల అభిప్రాయాలననుసరించి గ్రామీణాభివృద్ధికి ఒక సమగ్ర ప్రణాళికను తయారు చేయుట.
2. ప్రయత్నము మరియు ప్రయోగము ద్వారా ఏ కార్యక్రమము పని చేస్తుంది, ఏ కార్యక్రమము పని చేయదు, అలా జరిగితే ఎందుకు పని చేయులేదు అని గమనించుట.

3. తలపెట్టిన కార్యక్రమాలను ఒక మోస్తరులో చిన్న ప్రాంతాలలో అమలుపరుస్తూ, అమలులో సంస్థాగత మరియు పరిపాలనా రీతులు ఎలా చేపట్టబడినవో అవగాహన చేసుకొని, వాటిలో ఏ కార్యక్రమాలు, ఏయే రీతులు పెద్ద ఎత్తున చేపట్టుటకు వీలవుతుందో నిర్ణయించడం.

**ఉద్దేశ్యాలు** (Objectives):

1. ఉత్పత్తి, సామాజిక అభివృద్ధి మరియు ప్రజలలో ఆత్మవిశ్వాసము, సహకార గుణం జిల్లాలోని గ్రామాల్లో ఎంతవరకూ సాధించగలమోనని పరిశీలించడము.
2. పైన పేర్కొనబడిన అంశాల్లో ఎంత తొందరగా ఫలితాలు పొందగలమో అని నిర్ధారించుట, ఆ అంశాలకు సబంధించిన సామగ్రి మరియు సిబ్బందిని సమకూర్చుటకు రాష్ట్రములోని అభివృద్ధి శాఖల పరిధిలో వున్న ఆర్థిక వనరులు సరిపోగలవా లేదా అని నిర్ణయించుట.

చేపట్టిన కార్యక్రమాలుః

1. మేలైన విత్తనాలు, రసాయనిక ఎరువులు, పచ్చి రొట్ట, కంపోస్టు, ఆధునిక పనిముట్లు, నీటి వసతి, పంటల సంరక్షణ, ఉద్యాన వనాల అభివృద్ధి ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను పెంచుట.
2. మేలి రకపు పశువులను ప్రవేశపెట్టి, వాటి విషయంలో రోగ నివారణ మరియు మిగతా యాజమాన్య పద్ధతులను చేపట్టుట.
3. సహకార సేవల ద్వారా ఋణాలను అందచేసి తద్వారా అవసరమైన వస్తువులను ఏర్పాటు చేసి ఉత్పత్తులను పెంచి వాటి అమ్మకములో సహకరించుట.
4. మానవ సంబంధమైన ఉపద్రవాలను అదుపులో పెట్టుట మరియు నివారించుట.
5. మాతా, శిశు సంరక్షణ కార్యక్రమమాలు అమలు పరచుట.
6. వయోజన విద్య, వివిధ ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పరిశీలనకు ఏర్పాటు, పొలంలో ప్రదర్శన క్షేత్రాల ఏర్పాటుకు గాను నాయకులకు శిక్షణ.

నీలొఖేరి (Nilokheri): 7000 మంది పాకిస్తానీలను ప్రక్కనున్న 100 గ్రామాలలో కలుపుతూ గ్రామ పట్టణీకరణ ద్వారా స్వయం సమృద్ధికి ఉద్దేశించబడిన ఈ పథకము “Maxdoor Manzil” గా పిలువబడింది.

## అధ్యాయము - 14

## సమాజాభివృద్ధి (Community Development)

(Meaning, Principles and Objectives)

సమాజము (Community):

ఒక భౌగోళిక ప్రాంతంలో సాంఘిక సంబంధాలు కలిగి వుండే వ్యక్తులను సమాజము అంటారు. ఒకే సమాజములో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సంఘాలు ఉండవచ్చు.

సమాజాభివృద్ధి(Community Development): సాంకేతికంగా సమాజాభివృద్ధి అనగా సహాయం పొందబడ్డ మరియు స్థానికంగా వ్యవస్థీకృతమైన స్వయం సహాయం. (Community Development is technically – aided and locally organised self-help). సమాజం యొక్క సాంఘిక, సాంస్కృతిక మరియు ఆర్థికోన్నతి కొరకు ప్రజలు వారి కృషిని ప్రభుత్వ సంస్థల కృషితో ఏకీకృతంచేసి జాతీయ జీవన విధానంలో కలుపబడుట ద్వారా వారిని జాతీయాభివృద్ధికి సహాయపడే విధంగా తయారు చేసే పద్ధతిని 'సమాజాభివృద్ధి' అంటారు.

సమాజాభివృద్ధి యొక్క ఉద్దేశ్యాలు (Community Development –Objectives):

మన దేశంలో సమాజాభివృద్ధి యొక్క ప్రాథమిక లక్ష్యం - ప్రజల అభివృద్ధి (లేదా) Destination Man.

ముఖ్య లక్ష్యాలు (Objectives):

1. ఆర్థికాభివృద్ధి
2. సామాజిక న్యాయం
3. ప్రజాస్వామ్య ప్రగతి

ప్రతి గ్రామంలో బాగా పనిచేసే పంచాయితీ, సహకార సంస్థ మరియు పాఠశాలను ఏర్పాటు చేయడము. ఈ సంస్థల ద్వారా కుటుంబ, గ్రామ, మండల (లేక) బ్లాకు మరియు జిల్లా అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలను క్రింది విషయాలలో తయారు చేసి అమలు పరచుట.

- ఉత్పత్తిని పెంచుట
- గ్రామీణ పరిశ్రమలను అభివృద్ధి చేయుట
- కనీస ఆరోగ్య సౌకర్యములను కలుగ చేయుట
- విద్యా సదుపాయాలను కలుగ చేయుట
- మనో వికాస కార్యక్రమాలను నిర్వహించుట
- స్త్రీల మరియు పిల్లల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుట

మన దేశంలో సమాజాభివృద్ధి కార్యక్రమం 02.10.1952 న ప్రారంభించబడినది. ఇందులో భాగంగా మన దేశంలో 55 సమాజ అభివృద్ధి ప్రాజెక్టులను నిర్వహించి అభివృద్ధికి తోడ్పాటునందించారు. ఒక్కొక్క ప్రాజెక్టు 300 గ్రామాలు, 2 లక్షల జనాభా, 1,50,000 ఎకరముల వ్యవసాయం చేయబడు భూమి కలిగి వుంటుంది.

ఒక్కొక్క ప్రాజెక్టు 3 అభివృద్ధి బ్లాకులుగా విభజింపబడినది. ప్రతి బ్లాకు 100 గ్రామాలతో, 60,000 నుండి 70,000 జనాభా కలిగి వుంటుంది. మొట్ట మొదట మంచి వర్షపాతము (లేదా) నీటి పారుదల గల భూములను అభివృద్ధి పనులు చేయుటకు ఎన్నిక చేయడం జరుగుతుంది. ప్రతి ప్రాజెక్టు 3 సంవత్సరముల కాలంలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మూడు సంవత్సరాల కాలాన్ని 5 భాగాలుగా విభజించి కార్యక్రమాలు చేపట్టడము జరుగుతుంది.

1. ఉద్భవ దశ (3 నెలలు): ప్రాంతాల ఎన్నిక, సర్వే మరియు ప్రణాళిక తయారు చేయడం వంటి కార్యక్రమాలు చేపడాతారు.

2. ప్రారంభదశ (6 నెలలు) : సిబ్బందికి తాత్కాలిక వసతి సౌకర్యం ఏర్పాటు, ఆయా ప్రాంతాలలో రవాణా సౌకర్యాలు ఏర్పాటు మరియు కావలసిన సామగ్రిని ప్రోగు చేయుట.

3. పనిదశ (18 నెలలు) : చేపట్ట దలచిన కార్యక్రమాలు అమలు.

4. సంఘటిత దశ (6 నెలలు) : ఈ దశ వరకు పూర్తి కావలసిన పనులు పూర్తి కాకున్నచో పూర్తి చేయుట.

5. ముగింపు దశ (3 నెలలు) : అన్ని పనులకు తుది మెరుగులు దిద్దటం.

ఆ ప్రాజెక్టుల్లో ప్రస్తుతము 3 ఆంధ్రప్రదేశ్‌లో కూడ ఏర్పాటు చేయడం జరిగింది. అవి

1. తూర్పుగోదావరి జిల్లా - కాకినాడ మరియు పెద్దాపురం
2. కర్నూలు మరియు కడప జిల్లా - కె.సి. కెనాల్ ప్రాంతాలు
3. నల్గొండ జిల్లా - మిర్యాలగూడ మరియు హుజూర్ నగర్.

సమాజాభివృద్ధికి మార్గదర్శక సూత్రాలు (Community Development – Principles):

1. ప్రజల అవసరాల కొరకు (Needs of the People): చేపట్ట వలసిన కార్యక్రమాలు సమాజములో గుర్తించిన కనీస అవసరాలను తీర్చేవిగా వుండాలి.

2. బహుళోపయోగ కార్యక్రమాలు (Multipurpose Programmes): మనకు తెలియకుండానే మనము చేసే ప్రయత్నాల వలన కొద్దో, గొప్పో అభివృద్ధి జరుగుతూ ఉంటుంది. కాని అందరి ప్రయత్నాలతో బహుళోపయోగ కార్యక్రమములు చేపట్టుట ద్వారా సంపూర్ణ మరియు సమతుల్యమైన సమాజాభివృద్ధి సాధ్యమవుతుంది.

3. మార్పు చెందిన వైఖరులు (Changed Attitudes): అభివృద్ధి తొలిదశలలో ప్రజల వైఖరులలో మార్పులు సమాజాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమగుటకు అత్యావశ్యకము.

4. ప్రజల భాగస్వామ్యం (Participation of the People): సమాజ వ్యవహారాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, ప్రస్తుత రూపంలో వున్న స్థానిక ప్రభుత్వ పునరుజ్జీవనం మరియు సమర్థమైన స్థానిక పరిపాలన వైపు పరివర్తనలు సమాజాభివృద్ధి యొక్క ముఖ్య లక్ష్యాలు.

5. స్థానిక నాయకత్వము (Local Leadership): స్థానిక నాయకత్వమును గుర్తించుట, ఉత్సాహ పరుచుట మరియు శిక్షణ నిచ్చుట అనునది ఏ సమాజాభివృద్ధి కార్యక్రమానికైనా ముఖ్యోద్దేశ్యంగా ఉండాలి.

6. యువకులు మరియు మహిళల భాగస్వామ్యం (Participation of Women and Youth): సమాజాభివృద్ధిలో యువకులు మరియు మహిళల భాగస్వామ్యం ఎక్కువ మందికి అభివృద్ధి ఫలాలు అందేలా మరియు దీర్ఘకాల మన్నిక గల అభివృద్ధి కార్యక్రమాలను శక్తివంతం చేస్తుంది.

7. ప్రభుత్వసహాయం (Assistance by the Governement): సమాజాభివృద్ధికి ఉద్దేశించబడిన స్వయం సహాయక ప్రాజెక్టులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందినప్పుడు మాత్రమే అవి సమర్థవంతంగా పని చేయుగలవు.

8. స్థిరమైన కార్యాచరణ విధానములు మరియు పరిపాలనా ఏర్పాట్లు (Consistant Policies and Administrative Arrangements):

జాతీయ స్థాయిలో సమాజాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు ఈ క్రింది అంశాలు అవసరం.

1. స్థిరమైన కార్యాచరణ విధానాలు, ప్రత్యేకమైన పరిపాలనా ఏర్పాట్లు ఆచరించడం.
2. ఉద్యోగుల నియామకము మరియు శిక్షణ.
3. స్థానిక మరియు జాతీయ వనరుల సమీకరణ.
4. పరిశోధనా వ్యవస్థ, ప్రయోగాలు చేయుట మరియు మూల్యాంకనము.

9. ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు (Voluntary Non-Governmental Organisations): సమాజాభివృద్ధి కార్యక్రమాలలో ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల వనరులను, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పూర్తిగా వినియోగించుకోవాలి.

10. ఆర్థిక మరియు సాంఘిక ప్రగతి (Economic and Social Progress): స్థానికంగా జరిగే సాంఘిక మరియు ఆర్థిక పరమైన అభివృద్ధి జాతీయ స్థాయిలలో కూడ అదే విధంగా జరుగవలసిన ఆవశ్యకతను తెలియజేస్తుంది.

## అధ్యాయము - 15

## పంచాయితీ రాజ్ వ్యవస్థ (Panchayat Raj System)

(Democratic Decentralization, Powers, Functions and Organizational set-up of existing three tiers of Panchayat Raj System)

ఉపోద్ఘాతము (Introduction): గ్రామాలు, పట్టణాలు, నగరాలు, మండలాలు, జిల్లాలు తమ వ్యవహారాలను తామే చూసుకొనడాన్ని "స్థానిక స్వపరిపాలన" అంటారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పరిపాలనలో భాగస్వాములు కావాలి. అందుకు తగిన శిక్షణ ప్రజలకు అవసరము. దేశములోని అన్ని ప్రాంతాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వానికి కష్టసాధ్యమైన పని. వీటికి పరిష్కారాలు సాధించాలి అనే ధ్యేయంతో స్థానిక స్వపరిపాలనా సంస్థలను ప్రవేశ పెట్టారు. రోడ్లు వేయుటం, విద్య, వైద్య సదుపాయాలు కల్గించడం, వీధి దీపాలను ఏర్పాటు చేయుటం, మంచి నీటి సరఫరా నిర్వహించడం మొదలగు పనులను స్థానిక స్వపరిపాలనా సంస్థలు నిర్వహిస్తాయి. మన దేశంలో మొట్ట మొదటిసారిగా మౌర్యుల కాలంలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏర్పడ్డాయి. బ్రిటిష్ పాలనలో 1882 లోస్థానిక ప్రభుత్వ చట్టాల ద్వారా "లార్డ్ రిప్పన్" భారత దేశంలో స్థానిక ప్రభుత్వాలకు ఒక మౌలిక స్వరూపం అందించారు. అందువలన 'లార్డ్ రిప్పన్'ను స్థానిక ప్రభుత్వాల పితామహుడు అని అంటారు. "స్థానిక ప్రభుత్వాలు" అనే పదాన్ని భారత రాజ్యాంగంలోని 4 వ భాగం 40వ అధికరణంలో పొందుపరిచారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ (Democratic Decentralization): పజల యొక్క, ప్రజల కొరకు, ప్రజలచే చేయు పరిపాలనను ప్రజాస్వామ్యం అంటారు. దీనినే ఆంగ్లమున "Democracy is of the people, for the people and by the people" (Abraham Lincoln) అంటారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వబడినది. ఎక్కడో కేంద్రీకృతమైన పరిపాలనాధికారాన్ని ప్రజలకు దగ్గర గాను, అనువుగాను ఉన్న పరిపాలనా సంస్థలకు అప్పచెప్పడాన్ని "ప్రజాస్వామ్య వికేంద్రీకరణ" అంటారు. అధికార వికేంద్రీకరణ అనగా ప్రజలకు మరింత చేరువలో పరిపాలన.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ - ఆవశ్యకత (Democratic Decentralization -Need):సమాజాభివృద్ధి కార్యక్రమము గ్రామాలలో నివసించు ప్రజల భాగస్వామ్యముతో ప్రజల అభివృద్ధికి తోడ్పడే విధంగా ఏర్పాటు చేయబడింది. కానీ సదరు కార్యక్రమాలలో ప్రజలు సరిగా పాల్గొనక, ఆశించిన ఫలితాలను సాధించకలేక పోయారు. అందువలన కేంద్ర ప్రభుత్వము సమాజాభివద్ధి కార్యక్రమము స్థానే ఏ వ్యవస్థను ప్రవేశపెట్టాలో తెలియుచేయుమని "బల్వంత్ రాయ్

మెహతా" ఆధ్వర్యంలో ఒక అధ్యయన బృందాన్ని 16 జనవరి 1956న ఏర్పాటు చేసినది. ఈ కమిటీ ప్రధానముగా "3 - అంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ " ను ఏర్పాటు చేయమని సిఫారసు చేసినది. భారత రాజ్యాంగము లో నిర్దేశించిన ఆదేశ సూత్రాల మేరకు మొట్టమొదటి సారిగా పంచాయితీ రాజ్ వ్యవస్థ రాజస్థాన్‌లో, తరువాత దేశంలో రెండవసారిగా 1959 నవంబర్ 1న మన రాష్ట్రంలోని హైదరాబాద్ జిల్లాలోని శంషాబాద్ పట్టణం నందు ప్రవేశ పెట్టారు.

మూడు అంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ, Three Tiers of Panchayat Raj System):

బల్వంత్ రాయ్ మెహతా కమిటీ సిఫారసుల ఆధారంగా గ్రామ పంచాయితీలు, పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేయబడెను. అవి క్రమంగా నేటి గ్రామ పంచాయితీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లుగా మార్పు చెందాయి. ఆధునిక భారత దేశంలో గ్రామీణ జనప్రయోజనం కోసం, సాంఘిక - ఆర్థికాభివృద్ధి ప్రణాకలను, కార్యక్రమాలను స్థానిక స్వపరిపాలనా సంస్థల ద్వారా అమలు పరచబడుతున్నాయి. అందువలన పంచాయితీ రాజ్ వ్యవస్థకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.

ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం ద్వారా ఈ క్రింది పదాలను నిర్వచించడం జరిగింది.

1. జిల్లాః- అనగా ఒక రాష్ట్రంలోని నిర్దిష్ఠ ప్రాదేశిక పరిధి గల ప్రాంతము అని అర్థము.
2. గ్రామ సభః- గ్రామ స్థాయిలో పంచాయితీ పరిధిలోని ఒక గ్రామంలో ఓటర్ల జాబితాలో రిజిష్టర్ కాబడిన సభ్యుల సమూహము.
3. మాధ్యమిక స్థాయిః- జిల్లా స్థాయికి, గ్రామ స్థాయికి మధ్యగల స్థాయిని మాధ్యమిక స్థాయి అంటారు. ఏది మాధ్యమిక స్థాయిగా పరిగణించబడునో దానిని జిల్లా కలెక్టర్ సలహా పై పంచాయితీరాజ్ కమిషనర్ గారు ఒక పబ్లిక్ నోటిఫికేషన్ ద్వారా నోటిఫై చేస్తారు.
4. పంచాయతీ ఏరియాః- ఒక పంచాయితీ సరిహద్దు లోపల గల ప్రాంతం.
5. గ్రామముః- జిల్లా కలెక్టర్ చేత "గ్రామము" గా నోటిఫై చేయబడిన ప్రాంతము. అనేక గ్రామాలను కలిపి ఒక గ్రామముగా నోటిఫై చేయువచ్చు.

మూడు - అంచెల పంచాయితీ రాజ్ స్వరూపం

1. క్రింది స్థాయి అనగా గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ.
2. మాధ్యమిక స్థాయి అనగా బ్లాక్ సముదాయాలలో పంచాయితీ సమితి.
3. పై స్థాయి అనగా జిల్లా సముదాయాలలో 'జిల్లా పరిషత్'

1. గ్రామ పంచాయితీ (Gram Panchyat):

కనీస జనాభా 250 ఉంటే పంచాయితీ ఏర్పడుతుంది. కానీ నేడు 500 కంటే జనాభా ఉన్న ప్రతి గ్రామానికి ఒక పంచాయితీ ఉన్నది. మన రాష్ట్రంలో అటువంటి పంచాయితీలు 27,445 ఉన్నాయి. గ్రామ పంచాయితీ అధ్యక్షుడిని "గ్రామ సర్పంచ్" అంటారు. గ్రామ సర్పంచ్‌ని ఆ గ్రామ ఓటర్లందరూ రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకుంటారు. జనాభా ప్రాతిపదికగా ప్రతి గ్రామాన్ని 6 నుండి 16 వార్డులుగా విభజిస్తారు. ప్రతి వార్డు నుండి ఒక సభ్యుడిని గ్రామ పంచాయితీ ఓటర్లు ఎన్నుకొంటారు. పంచాయితీ సభ్యత్వ సంఖ్య 5 కు తగ్గకుండా 21 కి మించకుండా ఉండాలి. స్త్రీలకు, షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు ప్రత్యేకంగా కొన్ని స్థానాలను కేటాయించి ఎన్నుకొంటారు. ఈ వార్డ్ సభ్యులు తమలో ఒకరిని గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నుకొంటారు. గ్రామ పంచాయితీ పదవీ కాలం 5 సంవత్సరములు.

గ్రామ పంచాయితీ విధులు (Gram Panchyat - Functions):

1. ప్రజాఆరోగ్యము మరియు పారిశుద్ధ్యము.
2. నీటి సరఫరా.
3. వీధి దీపాలు.
4. జనన మరణాలు నమోదు చేసుకొనుట.
5. మాతా శిశు సంరక్షణ.
6. గ్రామంలో రోడ్లు, చెరువులు మరియు బావులను ఏర్పాటు చేయుడము మరియు వాటికి మరమ్మత్తులను చేయుట.
7. ప్రాథమిక విద్యా ఏర్పాట్లు.
8. ఆసుపత్రులు, గ్రంథాలయాలు మరియు పఠనా మండలాలను ఏర్పాటు చేయుట.
9. పండుగలను, జాతర్లను మరియు సంతలను జరుపుట.
10. ప్రభుత్వ భూముల్లో చెట్లు నాటించుట.
11. ఇంటి మరియు వృత్తి పన్ను వసూలు చేయుట.

గ్రామ పంచాయితీల ఆదాయము (Gram Panchyat - Revenue):

వృత్తి పన్ను, ఇంటి పన్ను మొదలగునవి పన్నుల రూపంగాను, ప్రభుత్వం నుండి వచ్చే ధనసహాయం, వీటికి తోడు ప్రజల నుండి వచ్చే విరాళాలను కూడా తీసుకొని పంచాయితీలు తమ విధులను తామే నిర్వర్తిస్తాయి. పంచాయితీలకు కార్యనిర్వహణాధికారులను ప్రభుత్వం నియమిస్తుంది.

గ్రామ సభ :గ్రామాలలో పంచాయితీలే కాక గ్రామ సభలు కూడ ఉన్నాయి. గ్రామంలోని ఓటర్లందరూ గ్రామ సభలో సభ్యులుగా ఉంటారు. ఈ సభ సంవత్సరానికి రెండు సార్లు సమావేశమవుతుంది. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ గాని అతడు అందుబాటులో లేనట్లయితే గ్రామ ఉప సర్పంచ్ గానీ అధ్యక్షత వహిస్తారు. గ్రామ పంచాయితీ పరిపాలనా నివేదికను చర్చించడం, కొత్తగా విధించవలసిన పన్నులను, పెంచదలచిన పన్నులను, ఇతర ముఖ్యాంశాలను ఈ సభ చర్చిస్తుంది. గ్రామ సభ సూచనలను పరిగణలోనికి తీసుకొని అమలు చేయుటానికి గ్రామ పంచాయితీ కృషి చేస్తుంది.

**2.** పంచాయితీ సమితి (Panchyat Samithi):

పంచాయితీ సమితిలో మెంబర్లను వివిధ ప్రాతిపదికల ఆధారంగా ఎన్నుకొంటారు.

1. పంచాయితి సమితి బ్లాకులోని అందరు సర్పంచులు.
2. ఆ బ్లాకుకు సంబంధించిన నియోజక వర్గపు ఎం.ఎల్.ఎలు,
3. యం.పి వారి ఇష్ట ప్రకారం ఏదైనా ఒక పంచాయితి సమితిలో మెంబరు కావచ్చు.
4. కో ఆప్షన్ పద్ధతిలో ఇద్దరు మహిళలు (ఒకరు మైనారిటీల నుండి) మరియు ముగ్గురు వెనుకబడిన తరగతుల నుండి ఎన్నుకోబడుతారు.

సమితి ప్రెసిడెంట్ ప్రత్యక్షంగా ఓటర్లచే ఎన్నుకోబడతాడు. ప్రభుత్వ పరంగా బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు సమితికి పెద్ద అధికారి. అతని క్రింద వివిధ శాఖలకు చెందిన విస్తరణ అధికారులుంటారు.

పంచాయితి సమితి విధులు (Panchyat Samithi - Functions):

1. వ్యవసాయాభివృద్ధి
2. పశుగణాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమ
3. గ్రామీణ ఆరోగ్యము మరియు పారిశుద్ధ్యము
4. ప్రాథమిక విద్య
5. సమాజ విద్య (సోషియల్ ఎడ్యుకేషన్)
6. రవాణా సౌకర్యముల ఏర్పాటు
7. సహకారము మరియు కుటీర పరిశ్రమలు
8. స్త్రీ సంక్షేమము మరియు సమాజ సంక్షేమము
9. అడవులను కాపాడుట
10. గ్రామీణ గృహవసతి
11. గ్రామ పంచాయితీలపై తనిఖీ మరియు సలహాలనిచ్చుట

పంచాయితి సమితి స్టాండింగ్ కమిటీలు (Panchyat Samithi Standing Committees):

1. స్టాండింగ్ కమిటి - 1 (అభివృద్ధి) : ప్లానింగు, సేద్యపు నీటి బావులు, పశు సంరక్షణ, మత్స్య పరిశ్రమ, భూ సంరక్షణతో సహా వ్యవసాయము, సహకార రంగము, పాడుపు, కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు, గ్రామీణ గృహవసతి.

2. స్టాండింగ్ కమిటీ - 2 (విద్య) : ప్రాథమిక విద్య, సామాజిక విద్య, ఉపాధి విద్య, సహకారం, ప్రజారోగ్యము, పారిశుద్ధ్యము, మురుగు నీటి పారుదల మొదలగునవి.

3. స్టాండింగ్ కమిటీ - 3 (స్త్రీ సంక్షేమము మరియు ప్రజా సంక్షేమము) :షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమము, స్త్రీ మరియు శిశు సంక్షేమము, సాంస్కృతిక కార్యక్రమాలు.

4. స్టాండింగ్ కమిటీ - 4 (పనులు) : రహదారులు, నీటి సరఫరా, వ్యవసాయ బావులు మినహా నీటి పారుదల.

5. స్టాండింగ్ కమిటీ - 5 (విత్తము) :పన్నులు, మిగతా కమిటీల పనులకు నిధులు కేటాయించుట.

పంచాయితి సమితిలో ఎంతమంది మెంబర్లు వుంటారో వారిని అందులో విభజిస్తే ఎందరు వస్తారో అందరు మెంబర్లు ప్రతి కమిటీలోను వుంటారు. సమితి ప్రెసిడెంట్ విత్తపు (ఫైనాన్స్) కమిటీకి మరియు వైస్ ప్రెసిడెంట్ అభివృద్ధి కమిటీకి ఛైర్మన్లుగా వుంటారు. మిగత మూడు కమిటీల అధిపతులను ఆయా కమిటీలోని మెంబర్లే ఎన్నుకుంటారు.

3. జిల్లా పరిషత్ (Zilla Parishad):

జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఆఖరుది మరియు మూడవది. ఇందులో మెంబర్లు.

1. జిల్లాలోని అన్ని పంచాయితి సమితుల ప్రెసిడెంట్లు,
2. జిల్లాలో వివిధ పంచాయితి సమితి మెంబర్లుగా వున్న ఎం.ఎల్.ఏలు., యం.పి.లు,
3. కో ఆప్షన్ పద్ధతిలో ఎన్నుకోబడిన ఇద్దరు స్త్రీలు (ఒకరు మైనారిటీల నుండి) మరియు వెనుకబడిన తరగతుల నుండి ముగ్గురు.

జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను జిల్లా పరిషత్‌కు ఎన్నికైన సభ్యులు ప్రత్యక్షముగా ఎన్నుకొంటారు. వైస్ ప్రెసిడెంట్ ను మెంబర్లు ఎన్నుకుంటారు. ప్రభుత్వము తరపున ప్రతి జిల్లా పరిషత్ కు ఒక ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వుంటారు.

జిల్లా పరిషత్ - విధులు (Zilla Parishad - Functions):

1. పంచాయితి సమితుల బడ్జెట్‌ను పరిశీలించి ఆమోదించుట.
2. అడ్ హక్ గ్రాంట్లను బ్లాకులకు పంచిపెట్టుట.
3. బ్లాకుల ప్లానులను సమన్వయపరచి ఏకంగా జిల్లా ప్లానులను తయారు చేయుట.
4. ప్లానులను, ప్రాజెక్టులను, స్కీములను అమలు పరచుట.
5. ప్రభుత్వానికి పంచాయితీ సమితుల్లో, గ్రామ పంచాయితుల్లో అమలు పరచవలసిన కార్యక్రమాల గురించి సలహాలిచ్చుట.
6. హైస్కూళ్లను, వృత్తి విద్య మరియు పారిశ్రామిక స్కూళ్లను ఏర్పాటు చేసి నడుపుట.

పంచాయితీ సమితులలో లాగే స్టాండింగ్ కమిటీలు వుంటాయి.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పరిపాలన గుణగణాలు (Democratic Decentralization - Characteristics):

మంచి గుణాలు (Merits):

1. సమాజాభివృద్ధి కార్యక్రమాలు అమలు పరుచుటలో పై స్థాయి లో ప్రజాస్వామ్యం మరియు క్రింది స్థాయిలో నిరంకుశత్వం అను వ్యత్యాసము లేకుండా రెండు స్థాయిల్లోనూ ప్రజాస్వామ్యం నెలకొల్పుట.
2. పై ఆదర్శాన్ని నెలకొల్పుటకు జిల్లాలో మూడు అంచెల పరిపాలన ద్వారా ప్రజల చేతిలో అధికారాన్ని నెలకొల్పుట.
3. ప్రజల శ్రేయస్సుకు వారికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను వారే నిర్ణయించుకొనుట.
4. పై ఆదర్శాన్ని ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులు నెరవేర్చుతారు.

అవగుణాలు (Demerits):

1. ప్రజల నుండి ఆశించినంత సహకారము అందక పోవడం.
2 మూడు స్థాయిల పరిపాలనా వ్యవస్థలలో కూడా ధనికులు లేక అగ్రకులాల వారే పదవులు చేపట్టడం.
3. ఓటింగు పద్ధతి వల్ల వివిధ వర్గాల్లో కక్షలు, వైషమ్యాలు ఎక్కువగుట.
4. అభివృద్ధి కొరకు ఉద్దేశించబడిన వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం.
5. పంచాయితీ రాజ్ పరిపాలన ద్వారా అమలు జరుపవలసిన కార్యక్రమాలల్లో ఎక్కువ భాగం చిన్న కారు రైతుల అభివృద్ధి ఏజెన్సీకి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు మరియు సమగ్ర అటవీ ప్రాంతాల ప్రజల అభివృద్ధి కార్యక్రమమునకు బదిలీ చేయుబడెను.

## అధ్యాయము - 16

### ఆంధ్రప్రదేశ్ లో మండల వ్యవస్థ (Evolution of Mandal System in Andhra Pradesh)

పరిచయం (Introduction):

1977 డిశంబర్ లో జనతా ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రావటంతో ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో భాగంగా అశోక్ మెహతా అధ్యక్షతన 18 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసింది. అశోక్ మెహతా కమిటీ తన నివేదికను 1978 ఆగస్టులో సమర్పించినది. రెండు అంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టమనుట ఈ కమిటీ ప్రధాన సిఫారసు. రెండు అంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థ అనగా క్రింది స్థాయిలో అనగా మండల స్థాయిలో మండల పరిషత్ మరియు పై స్థాయిలో అనగా జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఏర్పాటు చేయాలని పేర్కొనినది. పై రెండు అంచెలలో ముఖ్యమైనది మండల పరిషత్.

తదనుగుణంగా 1985 వ సంవత్సరము మే నెల 25వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రితం ఉన్న తాలూకాలను, ఫిర్కాలను రద్దు చేస్తూ వాటి స్థానే 1986 జనవరి 13న అప్పటి ముఖ్యమంత్రి డా.యన్.టి.రామారావు, మండల పరిషత్తులను దేశంలోనే రెండవ సారిగా ప్రవేశ పెట్టారు. మండల పరిషత్తులను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రము కర్ణాటక.

### వ్యవస్థాపన రీతులు మరియు ప్రత్యేక లక్షణాలు (Organisational Setup and Special Characteristics):

మండల వ్యవస్థలో మొట్ట మొదటి అంశంగా తాలూకాలు మరియు ఫిర్కాలు రద్దు చేయబడెను. లోగడ తహసిల్దారుకు వున్న అధికారాలు మండల రెవిన్యూ అధికారి (తహశీల్దారు)కి ఇవ్వబడెను. అతను ఒక మండలంలో రెవిన్యూ వ్యవహారాలు చూసుకుంటాడు. మండలంలోజరిగే అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణకు మండల అభివృద్ధి అధికారి ఉంటాడు.

ఆంధ్రప్రదేశ్ లో 1128 మండలాలు ఏర్పాటు చేయబడెను. ప్రతి మండలము 12 నుండి 14 గ్రామాలతో 35,000 నుండి 50,000 జనాభా కలిగి వుంటుంది. తాలూకాలకు, పంచాయితీ సమితులకు మరియు మునిసిపాలిటీలకు కేంద్రంగా వున్న ఊర్లన్నీ మండల రెవిన్యూ కేంద్రాలుగా పరిగణింపబడెను. ప్రతి మండల కేంద్రములోను ఈ క్రింది సదుపాయాలను ఏర్పాటు చేయవలెనని నిర్ణయింపబడెను.

బస్టాండు, రైల్వేస్టేషను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లేక చిన్న ఆసుపత్రి, పశువుల ఆసుపత్రి, పోలీస్‌స్టేషన్, తపాలాఆఫీసు, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, ఉన్నత పాఠశాల, వ్యాపార సదుపాయాలు (మార్కెటింగ్) మరియు వ్యవసాయానికి కావలసిన సదుపాయాలు.

మండల వ్యవస్థలో వున్న పరిపాలనా స్థాయిలు ఏమనగా :

1. గ్రామ పంచాయితీ
2. మండల ప్రజా పరిషత్
3. జిల్లా ప్రజాపరిషత్
4. జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి

మండల ప్రజా పరిషత్ పరిధి మరియు రెవిన్యూ మండల పరిధి ఒకటి గానే వుంటాయి. పూర్వం గ్రామ పంచాయితీ సర్పంచ్ లను నేరుగా ఎన్నుకోవడం, వారి ద్వారా పంచాయితీ సమితి ప్రెసిడెంట్లను ఎన్నుకోవడం, పంచాయితీ సమితి ప్రెసిడెంట్లు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు కలసి జిల్లా పరిషత్ ఛైర్మన్లను ఎన్నుకోవడం వుండేది. ఇలాంటి ప్రజా ప్రతినిధుల మీద అవిశ్వాస తీర్మానము పెట్టే పద్ధతి వుండేది.

ఇప్పటి పద్ధతి ప్రకారం మండల ప్రజాపరిషత్ ప్రెసిడెంట్, జిల్లా పరిషత్ ఛైర్మన్ పరోక్ష పద్ధతిలో ఎన్నుకోబడతారు. మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లను ఎన్నుకోబడిన 2 సంవత్సరముల తర్వాత మాత్రమే అవిశ్వాస తీర్మానం ప్రకారము పదవీచ్యుతులను చేయడం వీలుపడుతుంది. మండల ప్రజాపరిషత్ ప్రెసిడెంట్,జిల్లాపరిషత్ ఛైర్మన్‌ల పదవీ కాలంలో ఒక్క సారి మాత్రమేఅవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించుటకు వీలుపడుతుంది. అవిశ్వాస తీర్మానం ఒక్క సారి వీగిపోతే మరల అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించుటకు వీలుపడదు. ప్రజలచే ఎన్నుకోబడిన MPTC,ZPTC లను అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించుటకు వీలుపడదు. మండల ప్రజా పరిషత్ మెంబరుగా గ్రామ పంచాయితీ సర్పంచ్, ఏ మండంలో సభ్యత్వం కావాలో వారి ఇష్టం ప్రకారం శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, మరియు భాషా ప్రాతి పదికపై, మైనారిటీల నుండి ఒక్కొక్కరు ఉంటారు. మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్ల రిజర్వేషను పద్ధతి ఇలా ఉంటుంది.

1. 15 శాతం షెడ్యూల్డు కులముల వారికి
2. 6 శాతం షెడ్యూల్డు తెగల వారికి
3. 20 శాతం వెనుకబడిన తరగతుల వారికి
4. 9 శాతం స్త్రీలకు

జిల్లా ప్రజా పరిషత్ లో ఆ జిల్లాలోని మండల ప్రజాపరిషత్, ప్రెసిడెంట్లు, ఆ జిల్లాలోని శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, భాషా ప్రాతిపదికపై గాని మూల ప్రాతి పదికపై గాని మిగతా మెంబర్లచే ఎన్నుకోబడిన ఒకే ఒక వ్యక్తి (కో-ఆప్టెడ్) మెంబర్లుగా ఉంటారు.

జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి వివిధ వికాస కార్యక్రమాలను సమీక్షిస్తూ ఉంటుంది. ఇందులో సభ్యులుగా వివిధ మండల ప్రజాపరిషత్ ప్రెసిడెంట్లు, జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్, జిల్లాలోని శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టరు మరియు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు, జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛేర్మన్ ఉంటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధి సమీక్షా మండలికి ఒక మినిష్టరును అధ్యక్షులుగా నియమించవచ్చును. జిల్లాకలెక్టరు సమీక్ష మండలికి కార్యదర్శిగా ఉంటారు.

ఇంతకు ముందున్న వ్యవస్థ కంటే మండల వ్యవస్థ :

పంచాయితీ రాజ్ వ్యవస్థ కన్నా మండల వ్యవస్థ ప్రయోజనాలు ఇలా ఉన్నాయి.

1. ప్రజలను వారికి ఉపయోగపడే కార్యక్రమాల నిర్వహణ లో మరియు పరిపాలనలో భాగస్వాములను చేయుటం.
2. షెడ్యూల్డు కులాల వారిని, షెడ్యూల్డు తెగల వారిని, దళిత వర్గాలను మరియు స్త్రీలను ప్రజాస్వామ్య పరిపాలనలో ఎక్కువగా పాల్గొనేటట్లు చేయుట.
3. గ్రామ స్వరాజ్య స్థాపన లాంటి లక్ష్యాలు సాధించేందుకు మండల వ్యవస్థను ఏర్పాటు చేసారు.

## అధ్యాయము - 17

## విస్తరణ సంస్కరణలు (Extension Reforms)

(Extension Reforms – ATMA, SREP, Marketled Extension)

**ఉపోద్ఘాతము (Introduction):**

ఇంతక ముందున్న విస్తరణ కార్యక్రమాలలో ఎక్కువ భాగం పై స్థాయిలో నిర్ణయాలు తీసుకొని క్రింది స్థాయిలో అమలు చేయబడేవి. ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచేదానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి (Supplied driven) విభిన్నమైన కార్యక్రమాలు (Market driven) చేపట్టి రైతు యొక్క స్థూల ఆదాయాన్ని పెంచడంపై దృష్టిని కేంద్రీకరించలేదు. వ్యవసాయ విస్తరణాధికారులు విస్తరణ కార్యక్రమాల కంటే ప్రభుత్వ సబ్సిడీలను పంచే దానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. వివిధ శాఖలలో ఉన్న విస్తరణాధికారుల మధ్య సమన్వయం లోపించడం మొదలగు అవరోధాలు వలన పూర్తి స్థాయిలో ఆశించిన ఫలితాలు సాధించలేక పోయాము.

పై సమస్యలను అధిగమించుటకు 1990వ సంవత్సరములో భారత ప్రభుత్వము మరియు ప్రపంచ బ్యాంకు కలిసి విస్తరణ లో క్రొత్త మార్గాలు అన్వేషించడం మొదలుపెట్టినవి. ఇందులో భాగంగానే వ్యవసాయము మరియు దాని అనుబంధశాఖల కార్యక్రమాలపై దృష్టి పెట్టుటకు, వ్యవసాయాదాయాన్ని పెంచుటకు మరియు గ్రామీణ ఉపాధి కల్పన కొరకు ఉద్దేశించబడిన క్రొత్త మరియు వికేంద్రీకరించబడిన విస్తరణ కార్యక్రమాలను ప్రవేశ పెట్టడం జరిగినది. ప్రస్తుతం అమలులో ఉన్న విస్తరణ సంస్కరణల వలన క్రింది స్థాయిలో రైతులకు ఎలాంటి కార్యక్రమాలు అవసరమో వాటినే అమలు పరచడము వీలగుచున్నది.

**వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) [Agricultural Technology Management Agency (ATMA)]**

ఒక జిల్లాలో నిరంతరాయమైన వ్యవసాయాభివృద్ధి కొరకు పనిచేసే ముఖ్యమైన వ్యవసాయదారుల సమాజమే వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ. పరిశోధన మరియు విస్తరణ కార్యకలాపాల సమగ్రత మరియు ప్రజా బాహుళ్య వ్యవసాయ సాంకేతిక పద్ధతి (ATS) యొక్క రోజు వారి పర్యవేక్షణను వికేంద్రీకరించడం దీని ముఖ్యోద్దేశ్యము.

'ATMA' జిల్లా స్థాయిలో సాంకేతిక వ్యాప్తికి తోడ్పడే అధికారిక సంస్థ. వ్యవసాయము మరియు అనుబంధ శాఖల పనులకు సంబంధించిన నిధులను అందుకొనే మరియు ఖర్చు పెట్టే సంస్థ 'ఆత్మ'. 'ATMA' కాంట్రాక్ట్లు మరియు ఒప్పందములలో పాల్గొంటూ మరియు రుసుముల వసూలుకు సంబంధించి చక్రీయ ఖాతాల పర్యవేక్షణ ద్వారా నిర్వహణా వ్యయాన్ని సమకూర్చుకుంటుంది.

లక్ష్యాలు మరియు ఉద్దేశ్యాలు (Aims and Objectives):

1. వ్యవసాయాధారిత అభివృద్ధి కొరకు వ్యవసాయ సంఘాల ప్రాంతీయ ప్రత్యేక అవసరాలను గుర్తించడం.
2. వ్యవసాయ ప్రాధాన్యాలను ఏర్పాటు చేయడం.
3. వ్యవసాయ ఉత్పత్తి పనుల ప్రణాళికలను తయారు చేసి వ్యవసాయ దారులకు చేరవేయడం.
4. వ్యవసాయానుబంధ శాఖలు, సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు (NGO's), వ్యవసాయదారుల సంఘాలు మరియు సోదర సంస్థల ద్వారా ప్రణాళికలను అమలు చేయడం.
5. అనుబంధ శాఖలు, ప్రభుత్వేతర సంస్థలు, వ్యవసాయదారుల సంఘాలు మరియు సోదర సంస్థల మధ్య సమన్వయం కొరకు, పరిశోధనా విస్తరణ కొరకు, జిల్లాలో రైతులతో సంబంధాలు బలోపేతం చేయుటకు మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే సాంకేతిక శాఖల మధ్య భాగస్వామ్య సహకారము మరియు సమన్వయము పెంపొందించుటకు తోడ్పాటునందించడం.
6. ప్రణాళికా రచన, అమ్మకం, సాంకేతికత వ్యాప్తి మరియు అగ్రో ప్రాసెసింగ్ లలో కొన్ని సంఘాలు మరియు సహకార సంఘాలకు ఎక్కువ భాగస్వామ్యం కల్పించడం ద్వారా వ్యవసాయ దారులను బలోపేతం చేయడానికి తోడ్పడడం.
7. వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెరిగే విధంగా మార్కెట్ అనుబంధాలను ఏర్పరచడం.

'ATMA' ఎందుకు ? (Why 'ATMA'?):

జిల్లా స్థాయిలో సాంకేతికత వ్యాప్తికి దోహదపడే సంస్థ 'ATMA'. అన్ని వ్యవసాయానుబంధ శాఖలు, పరిశోధనా సంస్థలు, NGO లు వ్యవసాయాభివృద్ధికి తోడ్పడే సంస్థలతో 'ATMA' సంబంధాలు కలిగి వుంటుంది. వ్యవసాయ పరిశోధనా స్థానము, కృషి విజ్ఞాన కేంద్రము వంటి పరిశోధనా మరియు విస్తరణ విభాగాలు, ముఖ్య వ్యవసాయానుబంధ శాఖలు, పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ మరియు మత్స్యశాఖ మొదలైనవి 'ఆత్మ' లో అంతర్భాగాలు. ప్రతి పరిశోధనా - విస్తరణ విభాగం దాని స్వంత గుర్తింపు మరియు అధికారాన్ని ఉంచుకొంటుంది. కాని జిల్లా స్థాయిలో పరిశోధనా - విస్తరణకు సంబంధించిన కార్యాచరణలు మరియు పద్ధతులు 'ATMA' చే నిర్ణయింపబడిన యాజమాన్య సంఘముచే అమలు చేయబడుతాయి .

## వ్యూహాత్మక పరిశోధనా మరియు విస్తరణ ప్రణాళికా రచన

(Strategic Research and Extension Planning)

గత దశాబ్ద కాలంలో రైతును వ్యవసాయంలో భాగస్వామిని చేస్తూ యజమాన్య పద్ధతులు అభివృద్ధి పరచబడ్డాయి. ఈ పద్ధతుల మీద ఆధారపడి జిల్లా స్థాయిలో వ్యూహాత్మక పరిశోధనా మరియు విస్తరణ ప్రణాళికా రచన (SREP)ను తయారు చేయుటకు భాగస్వామ్య పద్ధతి రూపొందించబడినది. పరిశోధన మరియు విస్తరణ యొక్క ముఖ్య ఉద్దేశ్యం వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం. ఉత్పత్తిదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పరిశోధన మరియు విస్తరణ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించినచో అవి వ్యవసాయదారులకు ఆమోదయోగ్యంగా వుంటాయి. అదియును గాకుండా పరిశోధన మరియు విస్తరణ కార్యక్రమాల కొరకు జిల్లా స్థాయిలో వనరుల కేటాయింపులకు ఉపయోగపడుతుంది. కాబట్టి ప్రతి జిల్లాకు వ్యూహాత్మక పరిశోధనా మరియు విస్తరణ ప్రణాళికా రచన రైతుల ప్రత్యేక సమస్యలను తీర్చుటకు అవసరం.

**SREP రూపకల్పన** (Development of SREP):

SREP అవసరాలకు అనుగుణంగా తయారు చేయబడినది. ప్రస్తుత వ్యవసాయ, పర్యావరణ, సాంఘిక ఆర్థిక పరిస్థితులకు మరియు వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి ఉద్దేశ్యాలకి అనుగుణంగా SREP రూపొందించబడినది. ఇది ముఖ్యంగా క్రింది స్థాయిలో రైతుల సమస్యలను పరిష్కరించేదానికి (ముఖ్యంగా వ్యవసాయ సమస్యలు) మరియు వ్యవసాయాభివృద్ధిలో మిగిలిన వారి అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకొంటుంది. ఇందులో 8 అంశములు పొందు పరచబడి వున్నవి.

1. జిల్లాలో విషయ సేకరణ.
2. జిల్లా వ్యవసాయ మరియు పర్యావరణ పరిస్థితులు గుర్తించుట.
3. AES లకు శిక్షణను ఇవ్వడం.
4. భాగస్వామ్య పద్ధతిలో విషయ సేకరణ.
5. విషయసేకరణను విశ్లేషించి, పరిశోధనా మరియు విస్తరణ అంశాలను గుర్తించి ప్రాధాన్యత క్రమములో అమర్చుట.
6. జిల్లాలో పరిశోధన మరియు విస్తరణకి వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించుట.
7. కార్యక్రమ ప్రణాళికలు తయారు చేయుట.
8. SREP ని ఆమోదించుట.

## SREP విషయసూచిక ః

Fig:7 విషయ సూచిక (Contents of SREP)




**SREP లో ఆందోళన కలిగించు విషయాలు** (Concerns of SREP):

| | | |
|---|---|---|
| భవిష్యత్తు (Future) | : | దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుంది. కానీ రోజువారీ సమస్యల పరిష్కారం సాధ్యపడదు. |
| పెరుగుదల (Growth) | : | మార్గము, విస్తృతి, చలన వేగం మరియు సమయమునకు సంబంధించిన అభివృద్ధి గురించి చర్చించక పోవడం. |
| వాతావరణం (Environment) | : | సంస్థకి దాని వాతావరణమునకు మధ్య సత్సంబంధం లేకపోవడం. |
| వ్యూహాత్మకత (Strategy) | : | వ్యూహాత్మకత ఇందులో ఆందోళన కలిగించే విషయం. |
| ఏకీకరణ (Integration) | : | ఏకీకరణ ఇందులో ఆందోళన కలిగించే విషయం. |

**SREP యొక్క ప్రాముఖ్యత** (Importance of SREP):

1. జిల్లాలో వున్న వ్యవసాయ పరిస్థితులను గురించి అవగాహన కల్గిస్తుంది.
2. రైతాంగానికి వివిధ వ్యవసాయ వ్యవస్థీకరణలలో వున్న సమస్యలు మరియు అవకాశాలను వెలికి తీసి అర్థం చేసుకొనుటకు ఉపయోగపడుతుంది.
3. జిల్లాలో వ్యూహాత్మకంగా మరియు దూరదృష్టితో వ్యవసాయాభివృద్ధి ప్రణాళికలను రూపొందించడంలో ఉపయోగపడుతుంది.
4. అభివృద్ధి కార్యక్రమములలోని వివిధ దశలలో, అభివృద్ధికి ఉద్దేశించిన అందరూ పాలు పంచుకునేందుకు వీలు కల్పిస్తుంది.
5. రైతుల కొరకు అమలులో వున్న అభివృద్ధి కార్యక్రమాలను రైతుల కోసం ఏకీకృతం చేయుటకు మరియు మార్పులు చేయుటకు దోహద పడుతుంది.

6. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి బ్లాకుకు వార్షికాభివృద్ధి ప్రణాళికను తయారు చేయుటకు దోహద పడుతుంది.

7. రైతుకు ఉపయోగపడే, మార్కెట్‌కు అనువైన విస్తరణ - పరిశోధన మరియు యాజమాన్య పద్ధతిని రూపొందించుటకు సహాయ పడుతుంది.

## మార్కెట్‌కు అనుగుణమైన వ్యవసాయ విస్తరణ (Marketed Extension)

భారతదేశ వ్యవసాయము గత 50 సంవత్సరములలో చాలా అభివృద్ధి సాధించినది. వార్షిక వ్యవసాయ ఉత్పత్తి 1950 లో 51 మిలియన్ టన్నుల నుండి 1999 - 2000 సంవత్సరమునకు 209 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేసి స్వయం సమృద్ధి సాధించి పెరుగుతున్న జనాభాకి సరిపోయే ఆహార అవసరాలను తీర్చింది. గత 50 సంవత్సరములలో ఆహార ధాన్యాల ఉత్పత్తి నాలుగు రెట్లు పెరగగా జనాభా పెరుగుదల మూడింతలు పెరిగి 350 మిలియన్స్ నుండి ఒక బిలియన్ అయినది. ఉత్పత్తికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానము ప్రయోగశాల నుండి పంట పొలాలకు బదిలి చేయుటలో విస్తరణ వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత గాంచినది. ఉత్పత్తి పెరిగినప్పటికీ లాభదాయకమైన ధరల గురించిన అవగాహన లేదు. చిన్న, మధ్య తరగతి రైతులు తమ ఉత్పత్తులను ఎక్కడికక్కడే బలవంతంగా అమ్ముకోవలసి వస్తున్నది. ఎందుకంటే వారు అప్పు తెచ్చుకున్న చేబదుళ్లు మరియు ఇంటి అవసరాలకోసం తెచ్చిన అప్పును తీర్చుటకు, ఉత్పత్తి పెరుగుదల ఒక్కటే రైతులకు ఉపయోగపడదు. కాబట్టి రైతులకు మార్కెట్ అవకాశాలు, ఉత్పత్తుల మీద మంచి రాబడి గురించి అవగాహన కల్పించాలి.

త్వరిత గతిన మార్పు చెందుతున్న భారతదేశ వ్యవసాయ పరిస్థితులకు ధీటుగా విస్తరణ వ్యవస్థ వుండాలంటేః

1. ఉత్పత్తి పెంచే సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, విస్తరణ అధికారికి మార్కెట్‌కు సంబంధించిన సమాచారం కూడా తెలిసి వుండాలి. దీనికోసం అతనికి ప్రత్యేక శిక్షణ అవసరం.
2. విస్తరణాధికారి తన సమర్ధత నిరూపించుకొనేందుకు ఒకే సారి పలురకాల కార్యక్రమాలను నిర్వహించవలసి వుంటుంది.
3. విస్తరణాధికారి మార్కెట్‌ల గురించిన జ్ఞానము సమర్ధవంతముగా కలిగి వున్నప్పటికిని అనుకోని పరిస్థితులలో మార్కెట్ రేట్లు మారినాగానీ అతని విశ్వసనీయతను నిరూపించుకోగలగాలి.
4. పై పరిస్థితులలో వ్యవస్థీకరణలో మార్పు జరిగినప్పుడు వ్యవస్థ తనకై తాను పరిస్థితులకు అలవాటు పడాలి.

<u>సవాళ్లు</u> (Challenges):

1. ప్రస్తుత ం విస్తరణాధికారి పరిశోధనా ఫలితాలను రైతులకు చేరవేసి, వారి సమస్యలను పరిశోధనా స్థానాలకు పరిష్కారాల కొరకు అందిస్తున్నాడు. ఈ క్రొత్త పద్ధతి అతనికి పనిభారం (ఎక్కువ) మరియు అర్థంకాని, శక్తికి మించిన కార్యక్రమము. కాబట్టి ఈ సవాళ్లను ఎదుర్కొనాలంటే విస్తరణాధికారులు మార్కెట్‌కు సంబంధించిన జ్ఞాన సముపార్జన మరియు నైపుణ్యాలు సంపాదించుకోవడానికి లక్ష్యం నిర్దేశించుకోవాలి.
2. సమాచార సాంకేతిక పరిజ్ఞానమును ఉపయోగించుకున్న రైతుల విజయగాథలు అప్పుడప్పుడు ప్రచురింపబడుతూ ఉంటాయి. కాబట్టి వ్యవసాయ దారులను సమాచార సంపన్నం చేయుటకు సమాచార విధానాన్ని ఏర్పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇంటర్ నెట్ ఈ రోజులలో గ్రామ స్థాయికి కూడా విస్తరించి వుంది. Search engine లలో అన్ని రకాల సాదారణ సమాచారము దొరుకుతుంది. కానీ వ్యవసాయ మార్కెట్ సమాచారము మాత్రము దొరకడం లేదు. కాబట్టి సమాచార సేకరణ మరియు వ్యవసాయదారుల అవసరానుగుణంగా Website ల నిర్మాణం నైపుణ్యము గల వ్యక్తులతో చేయవలసిన అవసరం ఉంది. ఈ Website లు వివిధ భాషలలో రైతులకు సమాచారాన్నందించే విధంగా ఉండాలి. ఈ Website లు మార్కెట్ నెట్ వర్క్‌లు, ధరలలో మార్పులు, ప్రస్తుత ధరలు మరియు డిమాండ్ పరిస్థితి మొదలగు వాటికి సంబంధించిన సమాచారమును కలిగి ఉండాలి. వ్యవసాయ దారులకు ఏమి? ఎంత? ఎప్పుడు పండించాలి? మరియు ఏ రూపంలో అమ్మ వలెను? ఎంతకు? ఎపుడు? ఎక్కడ? అనే సమాచారాలు ఒక "బటన్" (Button) నొక్కడం ద్వారా రైతులకు చేరినపుడు మాత్రమే సమాచార విప్లవము వ్యవసాయదారులకు ఉపయోగపడినట్లు అవుతుంది.
3. ప్రస్తుత విస్తరణ పద్ధతికి రికార్డుల చలనము, ప్రయాణ భత్యము (ట్రావెల్ అలవెన్స్), వ్యక్తి వికాసము వంటి అవరోధాలు ఉన్నాయి. వారిని ఈ అనవసరాల అంశాల నుంచి విముక్తులను చేసి సాధన, ఉద్యోగ సంతృప్తి, గుర్తింపుల వంటి లక్ష్యాల వైపు మళ్లేలా ఉత్సాహ పరిచాలి.
4. మార్కెట్ శాఖలు చాలా ఎక్కువ సమాచారాన్ని కల్గి వుండడం వలన మార్కెట్ ఇంటలిజెన్సు కు సంబంధించిన దత్తాంశమును తయారుచేయుట కష్టతరము. కాబట్టి వ్యవసాయానుబంధ శాఖలు మరియు మార్కెట్ శాఖల మధ్య సంబంధాలు మార్కెట్ లెడ్ ఎక్స్‌టెన్షన్‌ను బలోపేతం చేస్తాయి.
5. విస్తరణ మరియు మార్కెట్ పర్యవేక్షణ కొరకు Additional Director Extension ఉద్యోగాన్ని Additional Director Extension and Marketing గా మార్చడం వంటి విస్తరణ పద్ధతులను పునర్ వ్యవస్థీకరణ చేయాలి.

## ఉత్పత్తి విస్తరణ నుండి మార్కెట్ విస్తరణకు మధ్య సంబంధించిన గొప్ప మార్పు

(Paradigm shift from Production-led Extension to Market-led Extension)

| S.No. | అంశము | ఉత్పత్తి విస్తరణ | మార్కెట్ విస్తరణ |
|---|---|---|---|
| 1. | ఉపయోగం | ఉత్పత్తి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞాన బదిలి | రైతులకి వారి ఉత్పత్తులకి తగిన లాభాలు చేకూర్చడం. |
| 2. | ఊహించిన చివరి ఫలితం | సమాచారాన్ని చేరవేయడం & ఎక్కువ మంది రైతులు యజమాన్య పద్ధతులు పాటించడం | ఎక్కువ లాభాలు |
| 3. | రైతును చూసే విధానం | అభ్యుదయ రైతు & ఎక్కువ ఉత్పత్తిదారుడు | పెట్టుబడి పెట్టి వ్యాపారం చేయు వ్యక్తి |
| 4. | ఫోకస్ | ఉత్పత్తి | అధిక లాభాలు |
| 5. | సాంకేతిక పరిజ్ఞానం | వ్యవసాయ వాతావరణ మండ లానికి నిర్దేశించబడిన స్థూల యాజమాన్య పద్ధతి. | స్థానిక పరిస్థితులకు అనువైన యాజమాన్య పద్ధతులు. |
| 6. | విస్తరణాధికారి ప్రతిస్పందన | సమాచారము, శిక్షణ, లక్ష్యం సిఫారసులు. | అంశమును సంయుక్తంగా విశ్లేషించుట. |
| 7. | సంబంధాలు | పరిశోధన - విస్తరణ - వ్యవసాయ దారుడు. | పరిశోధన - విస్తరణ - వ్యవ సాయదారుడు. మార్కెట్ సంబంధాల ద్వారా విస్తృతము చేయబడినవి. |
| 8. | విస్తరణాధికారి పాత్ర | సమాచారాన్ని చేర వేయుట మరియు పరిశోధనాలయాలకు స్పందనలు తెలియచేయుటం. | మెరుగు పరచబడినది - సాంకేతిక పరిజ్ఞానం బదిలి (TOT) తో పాటు మార్కెట్ జ్ఞానం. |
| 9. | రైతులతో పరిచయము | వైయుక్తికం. | ఫార్మర్స్ ఇంట్రస్ట్ గ్రూప్‌లు, స్వయం సహాయక సంఘాలు, ఫోకస్డ్ గ్రూపులు. |
| 10. | రికార్డుల నిర్వహణ | ఉత్పత్తి మీద దృష్టి పెట్టుట వలన అంత ప్రాముఖ్యత లేదు. | వ్యవసాయాన్ని వ్యాపార సంస్థలాగా చూచుట వలన ఎక్కువగా ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. |
| 11. | ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ మద్దతు | ఉత్పత్తి సాంకేతికతల మీద మాత్రమే ప్రాధాన్యత. | ఉత్పత్తి సాంకేతికతలతో పాటు మార్కెట్ ధరలు, ప్రస్తుత ధరలు, డిమాండ్ పరిస్థితి వంటి మార్కెట్ జ్ఞానం పై కూడా ప్రాధాన్యత. |

## వ్యవసాయాన్ని వ్యాపార సంస్థగా చూపే "ఫ్లోఛార్ట్"

**(Flow Chart of Agriculture as an Enterprise)**

**Fig:8**

రూపాయి (పెట్టుబడి)

↓

ఏమి పండించాలి?

↓

పంటలకు భూమి అనుకూలత విశ్లేషణ

↓

ఎంత పండించాలనే దానిపై నిర్ణయం

↓

ఉత్పత్తి చేయడం ఎలా?

↓

పంట కోతల అనంతర సాంకేతిక పరిజ్ఞానం

↓

విలువను పెంపొందించడం

↓

నిల్వ / రవాణా

↓

ఎప్పుడు అమ్మాలి ?

↓

ఎక్కడ అమ్మాలి ?

↓

ఎంత ధరకు అమ్మాలి ?

↓

అమ్మడం

↓

రూపాయి

↓

పెట్టుబడి